ఆంధ్రపత్రిక

సచిత్ర వార పత్రిక



4 అణాలు

25-3-'53

ANDHRA PATRIKA ILLUSTRATED WEEKLY


పంచతంత్రం
మిత్రలాభం
కర్త... విశ్వాత్ముల నరసింహమూర్తి
హరిణ మూషిక వాయసమ్ములు సరస సల్లాపముల మునిగి నడుస్తుండగ దోవలో కాళ్ళీడ్చుకొంటూ మిత్రమంథరుడు ఎదురు పడినాడు.
"ఏమిటయ్యా! మంథరయ్యా!-ఎందుకొచ్చావింత దూరం?-కొంప ముంచావయ్యా బాబూ!-ఇప్పుడాపద సంభవిస్తే-మాకుమల్లే పారిపోగలవా?"
"కోపగించకు ఎలిక బావా!-లేడితమ్ముని కేమయిందో-అతని విడిపించుటకు వెళ్ళిన-మీకు యిద్దరికేమయిందో-ఇంతవరకూ నాకు తెలియక-ఎంత తత్తరపడితినో మీ-కేమి తెలుసయ్యా!"
వలను పన్నిన మృగయుడక్కడ-కొచ్చి చూస్తే, లేడిపోతే-పోయెగానీ, వలనుగూడా-తెంపిపోయింది.
తెల్లబోయిన వేటగాడూ కుపితుడై విల్లెక్కుపెట్టి లేడి యడుగుల జాడవెంబడి పరుగులిడినాడు
"మిత్రులారా! మీరు మాటల-సందడిని బడి పెండ్లి నడకలు-నడుస్తున్నారు.-వేటకాడదె యముని మల్లే-వెంబడిస్తున్నాడు కావున-ఎవరిదారిన వారు పరుగిడి-పొండి శీఘ్రముగా!"
హిరణ్యకుడొక చెట్టు తొర్రలో,-హరిణమొక గుబురైన పొదలో-దూరి దాక్కొనెను
నేలమీదను కాలు సాగని-మంథరుడు భయవిహ్వలుండై-కొయ్యబారి నిల్చిపోయెను।
"ఎంత చిత్రం! లేడి మళ్ళీ కన్నుగప్పి పారిపోయిందే?"
"ఇక్కడేదో మెదులుతున్నది!-ఓహోహో తాబేలుగారా?-బలే చక్కని తియ్య మాంసం-ఇంచక్క తింటానురేత్రికి-ఉత్తచేత్తో యింటికెడితే-మొత్తిపారేస్తుంది పెళ్లాం!"
ఆ కిరాతుడు మంథరుణ్ణి-గడ్డిపరకల తాటితోటి-గట్టిగా బిగియించికట్టి-వింటి కొన తగిలించుకొన్నాడు
మంథరుని దుర్గతిని మిత్రులు-చూచి ఏడ్చారు-దూరదూరము నుండి మృగయుని-వెంబడించారు
"ముందు నిమిషము ఏమి జరుగునో-ఎరుగలేము కదా!-లేడితమ్ముని చెర వదల్చే-ఇదు నిమిషములైన కాకనే-మిత్రమంథరుడపాయములో-చిక్కుకున్నాడు"
"ఆలసించిన లాభముండదు-దుఃఖపడినా లాభముండదు.-ఉపాయముతో యీ అపాయము-దాటిపోవలెను.-కనుకనే ఓ హిరణ్యకా!-బుద్ధిశాలివి, నీవె ఏదో-ఎత్తు వేయాలి"
ఎలుకరాజుకు రకరకమ్ముల ఉపాయమ్ములు తోచెగానీ ఒక్కటైనా పనికివచ్చే టట్లు కనబడలేదు. చివరికి మంచియోచన తట్టెచటుకున

సంవత్సర చందా
రు. 12-0-0
విడిప్రతిక 4 అ.


ఆంధ్రపత్రిక

సచిత్రవారపత్రిక

Founder. K. NAGESWARA RAO

సంపుటము 45
సంచిక 30
25.3-53

విజయ చైత్ర శుద్ధ ఏకాదశి; బుధవారం



వీధి దృశ్యం

చిత్రకారుడు : ఎల్. మునుస్వామి.

విషయానుక్రమణిక

ముఖచిత్రం : "వదిన"లో సావిత్రి.

రచయితలకు మనవి

మాకు కథలు, గేయాలు, చిత్రాలు, ఫొటోలు పంపేవారు వానిని త్రిప్పి పంపగోరినట్లయితే, రచనలూ చిత్రాలతోపాటు అవసరమైన స్టాంపులను గాని, స్టాంపులు అంటించి చిరునామా వ్రాసిన పెద్దకవర్లనుగాని చేర్చి పంపవలసిందని మనవి. అలా పంపేవారికి మాత్రమే వారి రచనలను గాని, చిత్రాలనుగాని ప్రచురించే ముందు ప్రచురణ విషయమై తెలియపరచగలము. మొదట స్టాంపులను చేర్చి పంపక, తరువాత ఉత్తరాలు వ్రాసి స్టాంపులు పంపినట్లయితే, వెతికి పంపడం కష్టమని రచయితలూ, చిత్రకారులూ గుర్తించ ప్రార్థన. ఈ సందర్భములో రచయితలు, చిత్రకారులు మాకు సహకార మివ్వగలరని ఆశిస్తున్నాము.

కాలక్షేపం

ధర ఖల్వాటు డొకండు సూర్యకర
సంతప్త ప్రధానాంగుడై
త్వరతోడన్ బరువెత్తిచేరి నిలిచెన్
దాళద్రుమచ్ఛాయ; ద
చ్ఛిరమున్ తత్ఫల పాతవేగమున
విచ్ఛిన్ శబ్దయోగంబుగా;—
బోరి దైవోపహతుండు పోవుకడకుం
బోవుంగదా యాపదల్.

తా. బట్టతలవాడొకడు ఎండవేడిమిచేత తల పగిలిపోతున్నట్లుగా తపించినవాడై ఒక తాడిచెట్టునీడక్రిందకు వచ్చి తలదాచుకున్నాడు. వానితలమీద తాటి పండొకటి పడి, "ఢాం" అన్నది. ఆదెబ్బతో వాని తల పగిలిపోయింది. దైవముచేత కొట్టబడినవాడు ఎక్కడికి పోవునో అక్కడికే వాని ఆపదలు వానివెంటబడి వస్తాయి.


బహుశః అది నడివేసంగిఅయిఉంటుంది. వైశాఖ, జ్యేష్ఠ, ఆషాఢమాసములలోనే ఎండ నిప్పులు చెరుగుతూఉంటుంది. ఉదయము 10 గంటలయ్యేసరికి మార్తాండుడు యీ మహీమండలమంతా చండశాసనుడై పరిపాలిస్తూ ఉంటాడు. ఈ చెవిలోని గాడ్పు ఆ చెవిలోనికి కొట్టుతూ ఉంటుంది. ఆ మధ్యం దిన కాలమందు నడినెత్తికివచ్చిన సూర్యుని రథము గగనపథంలో నడుస్తూ ఉంటే, ఎవరి యిండ్లలోవారు ఉండవలసిందేగాని, వీధులలోకి బయటికివచ్చి తిరుగకూడదు. సైనిక చండశాసనం అమలు పరచబడినప్పుడు "రస్తాబంద్" హుకుం అనగా వీధి సంచార నిషేధ ఉత్తరువు జారీచేస్తారు. అదేవిధంగా యీ నడివేసంగిలో కూడా ఉదయము 10 గంటలు లేదా 11 గంటలు దాటినతర్వాత అపరాహ్ణము మూడు 3 గం॥ వరకు 5 లేక 6 గంటల గడువు వరకు ఎవ్వరూ సాహసించి ఎండలో బయటకు పోవుటకు వీలులేదు. అటువంటి పరిస్థితిలో బట్టతలవాడొకడు భయం లేకుండా బయలుదేరి యిల్లువిడిచి వేసంగి ఎండలో విహారంచేయడానికి ఏ విధంగా సాహసించినాడో చెప్పలేము. ఏదో అనివార్యమైన అర్జంటు పనిమీద అతడు బయలుదేరిఉంటాడు. బట్టతలవాడై యుండుటవల్ల వయస్సు ముదిరిన వాడై మధిమి వచ్చినవాడై ఉండాలి. అంత ఎండలో తిరుగుటకు అలవాటుపడిన కష్టజీవియైఉండాలి. —లేనియెడల, జట్కా బండీ చేసికొని పోవచ్చు. ఒకవేళ అది పల్లెటూరు అయినయెడల ఆ ఊళ్ళో బళ్ళుగాని యితర శకట వాహనములుగాని సులభంగా సమకూరక పోవచ్చు. అయినా, యీ వైశాఖమాసంలోను జ్యేష్ఠమాసంలోను వ్యవసాయపు పనులు అంతగా ఉండకపోయినప్పటికీ, వివాహము మొదలైన శుభకార్యాలు కొన్ని తప్పక తగులుతూ ఉంటాయి. పెళ్ళికి వెళ్ళక తప్పదని బట్టతలవాడైనా, బండీ లేకపోయినా, ఎండలో బయలుదేరడం సంభవించిఉంటుంది. గొడుగు లేకుండా ఎండలో బయలుదేరడం గొప్ప తప్పు. ఒకవేళ గుడ్డ గొడుగు ఒకటి చేతబట్టుకొని కొంతదూరం నడచినపిమ్మట ఆ వడమటిగాలి ధాటికి ఎటువంటి గుడ్డగొడుగులైనా ధనుర్వాతం వచ్చినట్లుగా గొడుగు పెత్తములు వెనక్కి వంగి, రసం పిండిన నిమ్మకాయ డిప్పను వెలుపలికివంచి తలక్రిందులు డిప్పచేసినట్లుగా, ఉల్టాచీదా అవుతుంది. అటువంటి సమయంలో అక్కరకురాని, ఆ గుడ్డగొడుగును గిరవాటు విడువంగవలయు. లేదా ముడువంగవలయు. దానిని చంకను పెట్టి నడువంగవలయు. అంతేకాని మరొక గత్యంతరం లేదు. అటువంటి పరిస్థితిలో బట్టతలకూ, నట్టనడినెత్తికి వచ్చిన సూర్యునకూ మధ్య అడ్డం ఏమీఉండదు. ఆ ముసలివానికి తలపాగా ఎందుకులేదో చెప్పలేము. కొందరికి తలపాగా చుట్టుకొని తిరగడం అలవాటులేదు. బాగా పెద్ద ఆసామి అయితేనేగాని తలపాగా చుట్టకూడదని యు

కిఱ్ఱుచెప్పులు తొడుగకూడదనియు, అటువంటివి. స్వాతిశయ సూచకములనియు లోకానుభవంగాని లోకమర్యాదల అవగాహన గాని గలవారు భావించడం కలదు. తలపాగాకు కల్కితురాయి పెట్టినట్లుగా కుచ్చుపెట్టడం పడుచువాళ్ళకు కొందరికి ఫ్యాషనుగా ఉంటుందిగాని వయస్సు మళ్ళినవాళ్లకు నచ్చదు. ఇటువంటి అలవాట్లు అభ్యాసముల మూలంగా తలపాగా లేకుండానే బయటికి బయలుదేరే బట్టతలవాళ్ళు పల్లెటూళ్లలో చాలామంది ఉన్నారు.

అయితే, ఒక్క సందేహం - తాటిపండంత సందేహం - ఇంకా మిగిలిఉంది. ఈ నడివేసంగిలో తాడిచెట్లకు ముంజలుగల లేతకాయల గెలలు సమృద్ధిగా ఉంటాయి. ఈ ముంజకాయలు ముచికలనుండి సులభంగా ఊడి క్రింద పడేవి కావు—ఈ కాయలు ముదిరి, భాద్రపద ఆశ్వయుజమాసములనాటికి పండిపక్వమై జనరాపం డుగ పళ్ళినతర్వాత ఆతాటిపండ్లు ముచిక అనగా తొడిమ ఊడి క్రిందకుపడుతూ ఉంటాయి. ఈ తాటిపండ్లను పోగుచేసి తాటిటెంకలను అప్పుడు తేగల కొరకై పాతరవేస్తారు. ఆ తాటిటెంకలలోనుంచి తేగలు మొలకెత్తి మార్గశిరమాసము లేదా, పుష్యమాసము నాటికి తేగల పాతరతీస్తే సమృద్ధిగా తేగలు లభిస్తాయి.

ఇదంతా గ్రామవాసులకు పరిచితమైన తాళఫల పరిణామ చరిత్ర—ఇదంతా ఎందుకు చెప్పవలసి వచ్చినదంటే, ఈ తాటిచెట్లనుంచి తాడిపండ్లు వాటియంతట అవి క్రిందకు రాలిపడుట అనేది, వేసంగిలో సంభవించదు. తాడిచెట్ల మీద ఉన్న లేత ముంజకాయ గెలలలోని తాటికాయలు వానియంతట అవి గెలలనుండి ఊడి క్రిందకు రాలిపడవు. తాటిపండు అనేది నడివేసంగిలో మచ్చుకైనా లభింపదు. కాని వైపద్యంలో చెప్పబడిన ఎండ ఎటువంటిదయ్యా అంటే, తల పగిలిపోయేటటువంటి ఎండ. దానినిబట్టి అది ఎండాకాలమని గ్రహించాలి. కాని, ఆ ఋతువులోనే తాటిపండు దాని అంతట అది చెట్టుమీదనున్న గెలనుండి ఊడి క్రిందకు పడినదని కవి వర్ణించియున్నాడు. ఇది సహజంగా అసంభవం. ఏదైనా అసాధారణ సందర్భమును వివరించి సమర్థిస్తే సమర్థించవచ్చు. అయినా కవులు నిరంకుశులు. కాలముకాని కాలములో తాటిపండు పడి తలపగిలిపోయిన వానిని తలుచుకున్న కవికి కూడా ఊహ తలక్రిందులై ఉంటుంది.

ఏమైనప్పటికీ, అది తాడిచెట్టు కాకపోతే, కొబ్బరిచెట్టు కాగూడదా? అని కవి హృదయమే ప్రధానంగా ఎంచినవాడు ప్రశ్నించగలడు. మాలుగుచున్న నక్క మీద తాటిపండుపడినదనే ప్రాత సామెత ఉం.నే



కలువ

ఫొటో : శ్రీ ఆర్. పి. రంగారావు—సికింద్రాబాదు.

★ కాలక్షేపం ★

ఉన్నది. దీనినిబట్టి చూస్తే అదివరకే ఒక దీర్ఘ దుర్భరబాధతో మూలుగుచున్న నక్క మీద తాటిపండు పడడంవల్ల దాని బాధ అంతటితో నివర్తి అయి, సమాప్తమై ఉంటుంది. తద్వారా దానికి బాధావిమోచన అయిఉంటుంది. గాంధి మహాత్ముని ఆశ్రమంలో ఒక లేగదూడ చాలా బాధ పడుతూ ఉంది. ఈ ఆవుదూడకు ఎన్ని చికిత్సలు చేసినప్పటికీ, దాని బాధ తగ్గలేదు సరిగదా, దాని బాధను చూచుచుండిన మహాత్ముడు భరించలేకపోయినాడు. దానికి వ్యాధి నివారణ అయ్యే మార్గం కన్పించలేదు. వ్యాధినివర్తి కాకపోతే, బాధ అయినా నివర్తి అయ్యే మార్గం చూడవలెనని మహాత్ముడన్నాడు.

దానికి, ప్రాణంపోయేటందుకు ఏదైనా యింజక్షను యివ్వవలసినదని మహాత్ముడు వైద్యులకు సలహా యిచ్చాడు. ఆ ప్రకారంగానే వైద్యులు దానికి యింజెక్షనుయిచ్చి ఆ జీవునకు బాధా విమోచన కలుగజేశారు. అహింసాధర్మ సిద్ధాంతానికి యీ గోవత్స ప్రాణాపహరణం ఎంతమాత్రమూ విరుద్ధంగాని ప్రతికూలంగాని కాదు అని వాదించాడు. భగవంతుడు కూడా దయామయుడు. అపార దయాసముద్రుడు. ఈ ప్రపంచంలోని ప్రాణులు కర్మఫలం అనుభవించక తప్పదు. అనేక పాపకర్మాల ఫలితంగా అనేక దుర్భర మనోవ్యథలున్నూ మనోవ్యాకులములున్నూ పొందుతూ ఉంటారు. మనఃక్లేశములనేగాక, శరీర క్లేశములను కూడా అనుభవిస్తూ, అనుభవించలేక భరించలేక ఆక్రోశిస్తూఉంటారు. అటువంటివారికి యీ తనువు చాలించేటందుకు పరమదయామయుడైన భగవంతుడే ఒక యింజక్షను యిచ్చి, బాధ నివృత్తి చేసినట్లయితే, మహాత్ముడు చేసినపనినే పరమాత్ముడుకూడా చేసినాడని చెప్పవలసి ఉంటుంది. వయస్సు ముదిరిపోయి, ముదిమి ప్రవేశించి యింకా సంసారతాపత్రయములలో పడి తపించడమే కాకుండా నడినెత్తికి వచ్చిన ఎండలో నడిచిపోవలసి వచ్చిన వృద్ధుని అవస్థలన్నీ ఒక్క తాటిపండు ప్రయోగంతో భగవంతుడు తుదముట్టించినాడు గదా అని లోకము ఎందుచేత అన్వయించదు ? భగవంతుడు క్రూరుడనిన్నీ ఆ భగవంతునిచేత కొట్టబడినవాడు (దైవోపహతుడు) యీ ముసలి వాడనిన్నీ, ఎందుకు భావించాలి ? భగవంతుడు దయాసముద్రుడనే నమ్మకము కొంతసేపువరకు మాత్రమే మనకు ఉంటుంది. మరికొంత సేపయినతర్వాత భగవంతుడు అంటే "కఠినుడు దుర్మార్గుడు" అని నిందిస్తాము. కాబట్టి "దైవోపహతుడు" (భగవంతునిచేత కొట్టబడినవాడు) అనే మాటకు ఏవిధమైన భావంతో మనము అన్వయించవలెనో నిర్ధారణ చెయ్యాలి. అదే అసలైన సత్యాన్వేషణ. మనకు ఆపదలు కలిగినప్పుడు భగవంతుడు ప్రతికూలుడైనాడని చెప్పకుంటాము. కాని, ఆ కష్టములను గట్టెక్కించవలసినదని ఆ భగవంతునకే మొఱపెట్టుకుంటాము. మ్రొక్కుకుంటాము. మన బాధలను తుదముట్టించడమే ప్రధానముని మొక్కుకొనం. నీ దర్శనం నాకు కావాలి. నీ సాన్నిధ్యం నాకు కావాలి అని ప్రార్థిస్తాం. అటువంటి సందర్భంలో ఒక్క దెబ్బతో మనకు ముక్తినిచ్చి యీ శరీరబాధలన్నీ తొలగించి మనోవ్యాకులముల నన్నింటినీ, కారాకులు సుడిగాలికి ఎగురకొట్టుకుపోయినట్లుగా పారద్రోలి తన సన్నిధికి తీసికొని పోతానంటే సంతోషంగా సమ్మతించేవాడు మాటికి కోటికి ఒక్కడైనా ఉంటాడా అనేది సందేహాస్పదం—

పూర్వమొక హరిభక్తుడు ఒక గ్రామంలో ఉండేవాడు. భుక్తికి సరియైన జరుగుబాటు లేక కష్టంతో కాలం గడుపుతూ ఉండేవాడు—నిత్యము భజనతత్పరుడై చెరువు గట్టుమీద పాకలో కాపురమేర్పరచుకొని, భగవత్కాలక్షేపం కావలసిన పెద్దలను చాలామందిని ఆకర్షిస్తూ ఉండేవాడు. ఆయన చిరుతల చేతబట్టి ఒంటితీగతాంబూరా మీటుతూ, "యీ జన్మమిక దురాభమురా! రామయ్య తండ్రి! యీ జన్మమిక దురాభమురా!" అని పండు వెన్నెలలో కూర్చుండి పాడుతూ ఉంటే కాపులు కరణాలుకూడా ఆ చెరువుగట్టుమీద చేరి, మానసానందంగా వినితన్మయులవుతూ ఉండేవారు. తెల్లవారేసరికి ఆయనకు కావలసిన కూరగాయలు తెచ్చియిచ్చేవారు. పెరుగు పాలు ఆయనకు కావలసినంతమట్టుకు తెచ్చియిస్తూ ఉండేవారు. ఆయన ఉపాధికి సరిపడిన ధాన్యం ఊళ్ళో ఒకరిద్దరు పెద్ద ఆసాములు కలిసి యిచ్చేవారు. ఊళ్లో ఎవరింట్లో శుభకార్యమైనప్పటికీ, భజనదాసుగారికీ, ఆయన భార్యకూ చంద్రునకొక నూలుపోగు అన్నట్లుగా నూత్న

వస్త్రాలు చదివించి ఆయన ఆశీర్వచనం పొందేవారు. ఈవిధంగా భజనదాసుగారికీ, ఆయన భార్యకూ నిశ్చింతంగా కాలంగడిచి పోతూ ఉండేది. వారికొక కుమార్తె కలిగి ఆ పిల్లకు పెండ్లియీడువచ్చింది. కుమారుడు పెద్దవాడై కాలేజీలో చదువుకుంటున్నాడు. దాసుగారికి అరవైసంవత్సరాలు దాటి, ఆముష్మిక చింత ఎక్కువైంది. ఆయన శిష్యవర్గంతో ఒకనాడు ప్రసంగిస్తూ యిలా అన్నాడు. నిన్న ఏకాదశినాడు రాత్రి భజనచేసి రవ్వంత కన్నుమూసి నిద్రపోయే సరికి వేణుగోపాలస్వామి ఎదురుగుండా వచ్చి నిల్చుండి, "వచ్చే వైకుంఠ ఏకాదశినాడు, ఇదిగో యీగరుడ విమానంమీద నిన్ను ఎక్కించుకొని తీసికొని పోతాను - వస్తావా? నీకేమీ భయం లేదు. నాదగ్గరనే ఉంచుకుంటాను. ప్రయాణానికి సిద్ధంగా ఉండు" అన్నాడు.

నా తండ్రి వేణుగోపాలస్వామి ఆజ్ఞ అయింది గనుక నేను యీ బొందలోనే ఆయన గరుడవిమానంమీద వైకుంఠానికి వైకుంఠ ఏకాదశినాడు వెళ్ళిపోక తప్పదు" అన్నాడు. ఆమాటకు గ్రామస్థులందరూ కంగారైపోయినారు. కాని, ఆ గరుడ విమానం చూడాలనే ఆశ అందరికీ కలిగింది. 'దాస్ గారికీ జై' అన్నారు. ఆయన బొందతో విమానం ఎక్కి వెళ్ళిపోతూఉంటే చూడవలెననే కుతూహలం ఆ బాలగోపాలంకూ కలిగింది. రేపు వైకుంఠ ఏకాదశి అన్నారు. దాస్ గారు పాకలో భజనకీర్తనలు మద్దెల తాళాలతో సహా కొట్టి కోలాహలం చేస్తున్నారు. వైకుంఠ ఏకాదశినాడు మట్ట మధ్యాహ్నం 12 గంటలకు విమానం వస్తుందన్నారు. ఇక దాసుగారిని తిరిగి యీ చర్మచక్షువులతో చూచేభాగ్యం మనకు ఉండదని. స్త్రీలుపురుషులుకూడా విరుగబడి ఆయనయందు మరింత భక్తి ఆవేశాలతో ఉన్నారు. ఆనాటి ఉదయమే జనులు చెరువు గట్టుమీదకు తండోపతండాలుగా చేరారు. దాసుగారి భార్యకు యిక పసుపు కుంకుమ రవికెలగుడ్డలు రంగుచీరలు చదివించే అవకాశం ఉండదనే కారణంచేత ఆ ముత్తయిదువకు కొబ్బరిబొండములతో సహా అరటిపండ్లు అత్తములతో సహా పూలు, పసుపు కుంకుమ మంచి పట్టురవికెలు, జరీచీరెలు, దక్షిణ తాంబూలములు పళ్ళెములతో తెచ్చి చదివించారు. ఆమె కూడా ఒక చెంగుతో కన్నీళ్లు తుడుచుకుంటూ, ఆ వాయనములన్నీ అందిపుచ్చుకొని యింట్లోకి చేర్చి తీర్పుగా పెద్ద గంపలలో పెట్టింది. దాసుగారికి ఇదే ఆఖరు చదివింపు అనే అభిప్రాయంతోనూ ఆయన వైకుంఠానికి వెళ్ళిన తర్వాత తమకుకూడా వైకుంఠ ప్రవేశానికి ఆయన సిఫార్సుచేయగలడనే ఆశతోనూ, ఆయనకు పట్టు పీతాంబరాలు ఉత్తరీయాలూ ధోవతులు సువర్ణ దానాలు చాలామంది సమర్పించారు. దాసుగారి భజన పంజాబుమెయిలులాగున నడుస్తూ ఉంది. దక్షిణలన్నీ ఇచ్చినవారు ఆయన చుట్టూ ప్రదక్షిణచేసి ఆయనభార్యచేతికి అందిచ్చారు.

ఆమెకు ఆనాడు ఉదయం అంతా ఇదే పనితో తీరికలేకపోయింది. కాని ఆ యిలాలును చూస్తే అందరికీ జాలివేసింది. భార్యను విడిచి భర్త బొందతో వైకుంఠానికి పోతున్నాడంటే ఎంతవాడికైనా కొంత దిగులుగానే ఉంటుంది. ఉదయం 10 గంటలైంది. 11 గంటలైంది. సూర్యుడు నడినెత్తిమీదకు వచ్చాడు చెరువు గట్టుమీద చేరిన జనం అంతా ఆకాశం వంకచూస్తున్నారు. ఎక్కడావిమానం కన్పించడం లేదు. గరుత్మంతుడు కూడా కనుచూపుమేరలో

[86 వ పేజీ చూడండి]

★ గజదుంప ★

కందమూలములు తిని కడుపునింపుకొని కాలక్షేపం చేయవచ్చునని ఆంధ్ర భాగవతం వ్రాసిన శ్రీ బమ్మెర పోతన్నగారు అన్నారు.

"గహనాంతర సీమల
కందమూల గోద్దా
లికులైననేమి?" అన్నారు.

పర్వతప్రాంతములందు లభించే టటువంటి దుంపలను త్రవ్వుకొని తిని సుఖంగా జీవించవచ్చుననే మాట మనదేశంలో చిరకాలం నుంచీ వ్యాప్తిలో ఉంది.

ఈమాట బూటకంకాదు. "ఈచర్లగడ్డ" అనే దుంప ఒకటి పర్వతప్రాంతాలలో దొరుకుతుంది. దీని ఆకు కాకర ఆకువలె ఉంటుంది. ఇది చాలాపెద్ద దుంప. గజము పొడవుగల గజ దుంప ఇది. దీని తీగ విస్తరించి పాకుతుంది. ఇది రోహిణీ కార్తిలో మొలకెత్తును.

ఈ దుంపతినుటకు తియ్యగాఉంటుంది. ఒక్క దుంపను నలుగురు తినగలరు. దీనిని చెంచువాళ్లు మామూలు ఆహారంగా తింటారు. దీనిని ఒక కుండలో పెట్టి దాని చుట్టూ గడ్డిమంట వేసి కాల్చి తింటారు. చిలగడదుంపను కాల్చి తింటే ఎట్లా ఉంటుందో అదేవిధంగా ఉంటుంది.

దీనిని యేయే వ్యాధుల చికిత్సకై ఏవిధముగా ఉపయోగించవచ్చునో ఆ విషయమై శ్రీ బాలరాజు మహర్షిగారు పరిశోధనలు చేసినారు. మూత్రకృచ్ఛ్రమునకు ఇది బాగా పనిచేయుననియు, నెత్తురు బంక విరేచనములకు కూడా అమోఘముగా పనిచేయుననియు గ్రహింపబడినది. బాలరాజు మహర్షిగారు, ఆయా పర్వత ప్రాంతములలో సంచారంచేసి యీదుంపలను సంపాదించి ఇంకను దీనికిగల మరికొన్ని ప్రయోజనములనుగూర్చి పరిశోధిస్తున్నారు.

బ్రతుకుల పతనం

గతుకుల కంకరరోడ్డుమీద బస్సు కుదుపులతో నడుస్తూంది. శైనులు ఆలోచనల తలదిమ్మనుంచి తప్పించుకుని, బస్సు వేగంలో వెనుకకు పరుగెత్తే ప్రకృతి పరిసరాలవైపు చూశాడు. చుట్టూ పెరిగిన చెట్లు, లేచిన గుడిసెలు, మేడలుగామారిన పూరిండ్లు ఆ రోడ్డు ఆకారం పూర్తిగా మార్చేశాయి.

శైనులు ఆ గ్రామం విడిచి అప్పటికే పదిహేను సంవత్సరాలు గడిచాయి. ఆ గ్రామం విడిచివెళ్లాక, చదువులు పూర్తి చేసుకోవడం, ఉద్యోగంలో చేరడం, పెండ్లిచేసుకొని సంసారభారం బుజాన్ని వేసుకోవడం అతని జీవితంలో జరిగిన ఘట్టాలు. ఈ ఘట్టాలు అతన్ని అతని జీవితాన్నీ పూర్తిగా మార్చేశాయి. "తన జీవితంలోలాగే యీ గ్రామంలోకూడ ఎన్ని అనూహ్యమైన మార్పులో" అనుకున్నాడు శైనులు.

బస్సు ఆగింది ఆ గ్రామం బజారుదగ్గర. మునుపటి బజారుకు ఇప్పటిదానికి చాలా తేడా కనిపించింది. ఎన్నో కొత్త కొట్లు బయులుదేరాయి. ఒక టూరింగు సినీమా లేచింది. రోడ్డు దుమ్ముతో ఎర్రబారిన తడికెలతో రెండు హోటళ్ళు కనిపించాయి. పూర్వం ఆ గ్రామంలో సత్తెమ్మ పెసరట్లు దుకాణం తప్ప మరో తినుబండారపు కొట్టు కనిపించేది కాదు. శైనులు ఆ వూరు వేసంగిసెలవలలో వచ్చినప్పుడల్లా, సత్తెమ్మ దగ్గర పెసరట్లు కొనుక్కునేవాడు. ఆ సత్తెమ్మ ఏం చేస్తోందో అనుకున్నాడు శైనులు, చిన్నప్పుడుతిన్న పెసరట్లు నెమరువేస్తూ.

శైనులు పెద్ద అమ్మమ్మ పల్లమ్మగారు ఆ వూళ్ళో ఉండేది. అమ్మమ్మలంటే అభిమానంవల్ల, చిన్నప్పుడు, తల్లి చనిపోవడం వల్ల, శైనులు వేసంగిసెలవలకు యీ గ్రామం వచ్చి అమ్మమ్మదగ్గర ఉంటూండేవాడు. పెద్ద అమ్మమ్మగారి యిల్లు జ్ఞాపకం వచ్చింది. సెలకు నాల్గు అడుగులు ఎత్తుగా దించుకుపోయిన చూరుతో ఉన్న ఆ పెంకుటిల్లు, శైనులు పుట్టిన రెండేండ్లకు దొడ్లో నిలిపించిన నీళ్ళ హైతు, దాని చుట్టూ నిత్యమూ గాలితో కలకలలాడే అరటిచెట్లూ, చిలకలు, కోతులూ ఎప్పుడూ ఎక్కి అల్లరిచేసే ఆ పెద్ద జామిచెట్టు ఒక్కసారి తలలో గిర్రుమన్నాయి. పెద్ద అమ్మమ్మ చనిపోడం, తరువాత మామయ్య యిల్లు అమ్మివేయడం శైనులుకు తెలిసిందే. కాని చిన్ననాటి మరో తీవ్రమైన మమత ఒకటి ప్రేరేపించింది, అతను ఈవూరు తిరిగి రావడానికి.

పెద్ద అమ్మమ్మగారింటిలో సెలవలకు చేరుమటుకున్నా, కాలమంతా చిన్న అమ్మమ్మ గవరమ్మగారింట్లో గడిపేవాడు శైనులు. గౌరి పిన్ని, కృష్ణుడు మామయ్య, అంటే శైనులుకు విపరీతమైన అభిమానం. వాళ్ళతో ఆడుకున్న దూడుంపుల్ల, కోతికొమ్మచ్చి, పరుగుపందాలు, కలిసి చేసిన అల్లరి, ప్రక్కనున్న చెరువుల్లోదిగి ఈతలాడిన కాలింతాలు, తలుచుకుంటూంటే, శైనులుకు ఒళ్ళు పులకరించింది. చిన్నమ్మమ్మ కథలు చెప్తూ రాత్రిళ్ళు ప్రక్కన కూర్చో పెట్టుకుని తినడానికి పెట్టిన పటిక బెల్లం, లవంగాలులో అభిమానంలో కూరిన ఏదో క్రొత్తరుచి కనిపించేది. సంవత్సరానికి కొత్తకాటాకులతో కలకలలాడుతూ మండువేసంగిలో ఎంతో చల్లదనమిచ్చే ఆయిల్లు, దాని దొడ్లో నిత్యమూ విరగకాసే నారింజ చెట్టు, ముత్యాలు వెదజల్లినట్టు విరగపూసే మల్లె పందిర, నిత్యమూ కాసే కూరపాదులు, ఒక్కసారి స్మృతిపథంలో పరుగెత్తాయి, శైనులుకు. ఆ గ్రామీణవాతావరణంలో చిన్నతనంలో తాను అనుభవించిన ఆనందానికి, నేడు తాను మహానగరంలో యిరుకుయిండ్లలో నివసిస్తూ యంత్రంలా పరుగెత్తుతూ నిశ్వాసం విడవడానికి కూడ తీరుబడిలేక పెద్దపెద్ద [illegible] ఆనందానికి చాలా వ్యత్యాసం కనిపించింది శైనులుకు. ప్రస్తుత జీవితంతో విసిగి, చిన్ననాటి అమ్మమ్మగారి గ్రామంలో ఒక్కరోజుగడిపినా ఆ ఆనందం పొందవచ్చునసే ఆశతో శైనులు రైలుదిగి యీదారిపట్టాడు.


పదిహేనుసంవత్సరాల క్రితం, తాను ఆవూరు విడిచి వెళ్లినప్పుడు, గౌరిపిన్నికి పెళ్లి ప్రయత్నాలు, కృష్ణుడు మామయ్యకు కాలేజీ చదువుల ప్రవేశము జరుగుతున్నాయి. యిప్పుడు చిన్న అమ్మమ్మ ఎంతో హాయిగా ఉండి ఉంటుంది అనుకుంటూ శైనులు గబగబా అడుగులు వేశాడు.

దారిలో నడుస్తూంటే, మునుపు పెద్ద పెద్దగా కనిపించిన యిండ్లన్నీ, బుజాల క్రిందకు వాలి, ముసలి మాతృహృదయంలా స్వాగతమిచ్చాయి. చుట్టూ వస్తూ పోతూన్న జనం అతని సూటువైపు, సూటుకేసువైపు ఎగాదిగా చూశారు. కొందరిని గుర్తుపట్టాడు శైనులు. గవరయ్యగారి అబ్బాయి, దుర్గయ్యగారి కూతురు, వయసువచ్చి మిసమిసలాడుతున్నారు. పిచ్చయ్యగార్కి తల్లి, నాగేశం తండ్రీ, తెల్లవెంట్రుకలు, చప్పిదవడలు వచ్చి, పూర్తిగా మారిపోయారు.

పెద్ద అమ్మమ్మగారి యింటిదగ్గరకు వచ్చాడు శైనులు. అక్కడ పెంకుటిల్లు స్థానంలో ఒక పెద్ద గచ్చు మేడ కనిపించింది. దొడ్డిలో మొక్కల జాడ ఎక్కడా కనిపించలేదు. శైనులు ఒక్కసారినిశ్వాసం విడిచాడు; తరతరాల తన స్థానం పరాక్రాంతం అయిపోయిందని.

అక్కడనుంచి గవరమ్మగారి యింటికి రెండు ఫర్లాంగులు నడవాలి, చెరువుగట్టువైపు. చెరువుగట్టుమీద, మహోన్నతాల్లా పెరిగిన రావిచెట్లనుంచి రివ్వున వీచేగాలి సుఖానకొట్టింది. ఆ చెరువుగట్టు వెనకాలనే గవరమ్మగారి యిల్లు ఉండాలి.

గవరమ్మ అమ్మమ్మను కలుసుకుందామనే ఆత్రంతో రోడ్డుమలుపు గబగబా తిరిగాడు శైనులు. మొండిగోడలు, ముళ్ళచెట్లు, ఆకులులేని కొమ్మలతో నిటారుగా పెరిగి ఒంటరిగా నిలుచున్న నారింజచెట్టు



చర్మం ముడతలుపడి వేళ్లాడే బుగ్గలతో, కాంతిహీనమైన లోతుకుపోయిన కళ్లతో నల్లగా మాడిపోయి ఘోరమైన ముఖంతో చాదస్తంగా ఎత్తి ఎత్తి అడుగులు వేసుకుంటూ వచ్చింది అవిడ.

కనిపించాయి ఆ స్థానంలో. శైనులు నిలువునా నివ్వెరపోయాడు. గవరమ్మ అమ్మమ్మ పిల్లలు ఏమయ్యారు! ఆ శిథిల భూభాగం వెనకాల ఎంతో విపులమైన విషాద చరిత్ర కాలప్రవాహంలో పూడ్చుకుపోయినట్లు కనిపించింది శైనులుకు.

బొమ్మలా నిలబడిపోయిన శైనులు విచిత్రంగా తోచాడు, ప్రక్కన పోతూన్న ఒక ముసలాయనకు.

"ఎవరు నాయనా నువ్వు?"

శైనులు శరీరంలో కదలిక కలిగింది. తెల్లబడిన కనుబొమలు, మాసిపోయిన గెడ్డం, చిన్న పిలక, ఒంగిన నడుముతో ఒక ముసలాయన ఎదురుగా కనిపించాడు.

"నేను బొంబాయినుంచి వచ్చానండి" అన్నాడు శైనులు.

"ఎవరికోసం?"

"నేను వల్లమ్మగారి మనుమణ్ణి" అన్నాడు శైనులు తానెవరో తెలియజేసుకుందామని.

"అయితే కూతురు కొడుకువా, కొడుకు కొడుకువా" అన్నారు చాదస్తంగా ఆ ముసలాయన.

"కూతురు కొడుకునండి. నా పేరు శైనులు."

"అల్లాగటోయి!... ఊహు! అయితే నువ్వు యిప్పుడు ఎక్కడ ఉంటున్నట్టు" అన్నాడు ఆయన ఒక్కపట్టు ముక్కుపొడుం పట్టి వేళ్ళు ఝూడిస్తూ.

"నేను ప్రస్తుతం బొంబాయిలో ఉంటున్నానండి. అక్కడ నాకు ఉద్యోగం. మావాళ్ళని చూదామని యీ ప్రాంతాలకు వస్తూ, మా చిన్న అమ్మమ్మనుకూడా చూద్దామని యీవూరు వచ్చాను."

"పాపం!" అన్నాడు ఆ ముసలాయన. తన్ను చూచి ఒక్క సానుభూతి పదంవడిలేటప్పటికి శైనులు అనుకున్నాడు గవరమ్మగారు గతించిందేమో అని. తాను ఆ గ్రామంనుంచి వెళ్ళేటప్పటికి అవిడకు 60 సంవత్సరాలు ఉండేవి. చావులనేవి చెప్పి వస్తుందా! అనుకున్నాడు శైనులు.

అయినా చావు సంగతి తలుచుకోడమెందుకని "యిప్పుడు గవరమ్మ గారు యీ వూళ్లో లేరా" అన్నాడు శైనులు.

"యీ వూళ్ళోనే వుంది నాయినా!"

శైనులు మనస్సు కుదుటపడింది, అమ్మమ్మ ఏ పరిస్థితిలో ఉన్నా చూడడానికి అవకాశం ఉందికదా అని. ఇంతకీ తన విషయాలన్నీ సేకరిస్తున్న ఆ ముసలాయనే ఎవరో శైనులు యింకా గుర్తుపట్టలేకపోయాడు. ఆయన సంగతులు తెలుసుకుందామని "తమరి పేరు చెప్పారు కాదు" అన్నాడు వినయంగా.

"నా పేరు భీమన్న, యింకా గుర్తుపట్టలేదటోయి" అన్నాడాయన. గవరమ్మగారి

★ బ్రతుకుల పతనం ★

యింటి ప్రక్క పెంకుటింట్లో అరుగుమీద కూర్చుని నిత్యమూ రామనామ-చింతనము చేసుకుంటూ, వచ్చే వెళ్ళే పిల్లకాయలకు అప్పుడప్పుడు ముక్కు పొడుం యిస్తూ, తెల్లవారగట్ల ప్రశాంత వాతావరణం గింగురును నేటట్లు పాటలుపద్యాలుపాడే భీమన్న గారు జ్ఞాపకం వచ్చాడు. భీమన్న గారి దగ్గర చైనులు హాస్యానికిచాలాసార్లుపొడుం తీసుకుని, ఆయన ముఖం మీద గట్టిగా తుమ్మి, ఆయన వేసిన చీవాట్లు బుజాన్న వేసుకుని "భీమన్న తాత ముక్కుపొడుం ఘాటు ఎక్కువ" అంటూ అల్లరిచేస్తుంటే, "నిసింద్రి వెధవలు! యీసారి ముక్కుపొడికి రండి చెవడాలు ఎక్కతీస్తాను" అని అరిచే కేకలు చైనులుకు జ్ఞాపకం వచ్చాయి.

"భీమన్న తాతా బాగున్నారా!" అంటూ చేతులు జోడించి నమస్కరించాడు చైనులు. చిన్నతనంనాటి మమత తనలో ఉప్పొంగింది. భీమన్న తాత రామస్మరణ చైనులు ఒళ్ళు పులకరింపచేసేది. ఎంత అల్లరి చేసినా ఆయనముందు, ఆయనంటే హృదయంలో ఎప్పుడూ గౌరవముండేది చైనులుకు.

"అయితే భీమన్న తాతా, చిన్న అమ్మమ్మ యిల్లు ఇలా అయిపోయిందేం" అన్నాడు చైనులు. తన వంశంలోని ఒక ముసలి మాతృదేవత చివరి దినాలలో ఏ కష్టాలు పడిందో అనే ఆవేదనతో.

"అదంతా పెద్దచరిత్ర బాబూ! ఎవరి యోగం ఎలా ఉందో ఏం చెప్పగలం! అగ్రహారాలకు అవిరళంగా అన్నదానం చేసిన గవరమ్మగారికి యిటువంటి గతి పడుతుందని ఎప్పుడూ అనుకోలేదు. పెట్టి పెంచిన ఊరనే ముష్టిఅడుక్కునే గతి పట్టింది ఆవిడకు!"

చైనులుకు ఎంతో దుఃఖం, ఆగ్రహం వచ్చాయి, తన బంధువులకు యీవిషయం తెలిసే ఊరుకున్నారా ఏమి చేయకుండా, అని. అయినా యీసంగతి తన కెందుకు యింతకాలం ఎవరూ చెప్పలేదా అని బాధ కలిగింది. అదేకాక తానా విషయం తలపెట్టనికే. ఊపిరాడని నగర జీవితంలో, ముందుకు వచ్చిపడే సంసారబాధ్యతలలో నిజంగా చైనులు గవరమ్మ అమ్మమ్మ ని గూర్చి ఎక్కువ ఆలోచించలేదు. యీనాడు ఆవిడను చూద్దామని అభిమానంతో యిక్కడకు రావడం, ఆమెసంగతి తెలుసుకోవడం జరిగింది.

చైనులు మనోవ్యథను ఉపశమనంగా "యీ ప్రక్కనున్న గుడివీధిలో పేకేటి వారింట్లో ఒక చిన్న పాకలో ఉంటూంది ఆవిడ" అన్నాడు భీమన్న తాత.

చైనులుకు యింక అక్కడ నుంచో బుద్ధి పుట్టలేదు. ఆమె జీవితచరిత్ర వినడంకన్న ఆవిడను చూడాలనే ఆత్రం ఎక్కువైంది. పేకేటి వారి యింటివైపు నడిచాడు, తాతకు దణ్ణం పెట్టి మళ్లీ కలుసుకుంటానంటూ.

వీధిలో నుంచున్న ఒక కుర్రవాణ్ణి ప్రశ్నించాడు చైనులు "గవరమ్మ గారు యిక్కడ ఉంటూందా" అని.

కుర్రవాడు చైనులును లోపలకు తీసుకు వెళ్ళాడు. మండువాలోగిలి దాటి దొడ్లో పాకలో ప్రవేశించాడు. ఒక ముప్ఫైఏండ్ల ముత్తైదువును పిలిచి ఆకుర్రవాడు అరిచాడు.

"పిన్నీ మీయింటికి ఎవరో వచ్చారు."

ఆ ముత్తైదువ చైనులు వైపు నిర్ఘాంతపోయి చూసింది. అతని సూటు, హేటూ చూసి ఆమె చైనులును గుర్తుపట్టలేకపోయింది. మరుపుతెరలోంచి చిన్నతనం నాటిముఖం ఒకటి జ్ఞాపకం వచ్చింది చైనులుకు.

"గౌరి పిన్నీ!" అన్నాడు చైనులు ఆనందంలో.

"నువ్వా! చైనులూ!" ఆమె కంఠం తియ్యతనంలోంచి అభిమానం తొణికిసలాడింది.

"రా! రా! లోపలికి రా! చైనులూ!" అంటూ ఆమె గబగబా ఇంట్లోకి అడుగులు వేసింది. ఆమె చూపించిన యీతాకుల చాపమీద కూర్చున్నాడు చైనులు, సూటుకేసు ప్రక్కన పెట్టుకుని, కోటు విప్పుకుంటూ.

ఆ తాటాకుల పాకలో రెండే గదులున్నాయి. మొదటిగదిలో ఒక యీతాకుల చాప, ఒక ముక్కాలిపీట, ఒక పాత ట్రంకుపెట్టి తప్ప, గది అంతా శూన్యంగా ఉంది. పాకమీద తాటాకులు ఎగిరిపోయి చిందరవందరగా ఉన్నాయి. పాక కప్పులోని కన్నాల్లోంచి దూసుకువచ్చే సూర్యకిరణాల ఎండసున్నలు నేలమీద వాలి, చిల్లులు పడిన ఆ వంశజీవితం స్ఫురణకు తెస్తున్నాయి.

"ఎక్కడనుంచి చైనులూ వస్తూంటా!" అంది గౌరి చుట్టూఉన్న నిశ్శబ్దాన్ని బలవంతంగా ఛేదిస్తూ.

"బొంబాయినుంచి" అన్నాడు చైనులు.

"అవును, విన్నాను, నువ్వు బొంబాయిలో వుంటున్నావనీ, వందలరూపాయల వుద్యోగం అయిందని" చిన్ననాటి మమతల ఉద్రేకంలో వేగంగా ఆమెగుండె కొట్టుకుంది. యింక ఆమెకు ఏమనాలో తోచలేదు.

"అంతా క్షేమమా...అభిమానం ఉంది కనుక చూడడానికి వచ్చావు" అంటూ ఆమె కృతజ్ఞత వెళ్ళబుచ్చుకుంది.

చైనులు తిరుగు సమాచార ప్రశ్నలువేసే మర్యాద తనపై పడినట్లు గ్రహించాడు.

"అమ్మమ్మ ఏదీ!" అన్నాడు చైనులు. గౌరి ముఖం వివర్ణమయింది. కొంగు ముఖాన్ని కప్పుకుని వెక్కివెక్కి ఏడ్వసాగింది. చైనులుకు ఆమె హృదయంలో బాధ అర్థమయింది. తల్లి దురవస్థకు విచారిస్తూందనుకున్నాడు.

"జరిగినదానికి విచారిస్తే ప్రయోజనం ఏముంది." అన్నాడు చైనులు తెచ్చుకున్న వేదాంతం బోధిస్తూ.

"మా బ్రతుకులు ఇలా మారిపోతాయని కలలో కూడ అనుకోలేదు." అంటూ గౌరి ఆపుకోలేని బాధతో గట్టిగా ఏడ్వసాగింది.

"మా బ్రతుకులు" అన్న మాటలో గౌరి జీవితంకూడ కలిసిఉన్నట్లు చైనులు గ్రహించాడు. దురవస్థలోఉన్న తల్లిదగ్గరే జీవితం వెళ్ళబుచ్చుకుంటున్న గౌరి ఎట్టి ఆపత్తులో ఉందో అంతవరకూ చైనులు గ్రహించుకోలేకపోయాడు. మునుపు గౌరితో ఆడుకుందుకు కలుసుకున్న రోజులకు ఈనాటి రోజులకు ఎంతో వ్యత్యాసం కనిపించింది.

"అమ్మ ఆస్థిఅంతా పోయింది. యిల్లు కూడా వేలం వేసేశారు. కట్టుగుడ్డలతో బయటికి వచ్చి యీ గ్రామంలో వాళ్ళ కరుణతో జీవితాలు వెళ్లబోసుకుంటున్నాము" అంది గౌరి.

జరిగిన సంగతి ఏమీ అర్థంకాలేదు చైనులుకు. ఆమె నోటినుంచే సంగతులు అడుగుతే, వారి బాధలగాయాలు, బలవంతాన రేపినట్లవుతుందని, చైనులు ప్రసంగం మార్చబోయాడు.

"ముందు కాళ్ళు కడుక్కో...మా బాధలు ఎప్పుడూ ఉన్నవే!" అంటూ గౌరే మొదట ప్రసంగం మార్చి నీళ్లు తెచ్చి యిచ్చింది. కాళ్ళుచేతులు కడుక్కుని, సూటుకేసులోని తువ్వాలు తీసుకుని తుడుచుకున్నాడు చైనులు.

అప్పటికే పన్నెండుగంటలయింది. ఎండ మిటమిటలాడుతూ ఉంది. గౌరి పేకేటి వారి మండువాలోగిలిలోకి గబగబ పరుగెత్తింది.

చైనులుకు కొంచెం అనుమానం కలిగింది. ఆ పాకలోని వంటిల్లు చూశాడు. రెండు కట్టెలు, కాళీకుండలు కనిపించాయి. చైనులుకు అర్థమయింది, గౌరి పేకేటివారింట్లోకి ఎందుకు వెళ్ళిందో. పాపం! రోజూ వీరి స్థితి

యింతే కామోలు! అనుకుంటూ మమతలు కదిలించిన రెండు కన్నీటిచుక్కలు విడిచాడు.

పల్లమ్మగారి మనుమడు చైనులు వచ్చాడని తెలిసింది, ఆ యింటి కాంతమ్మగారికి. చైనులుకు వంట చేదామని గౌరి, బియ్యం అప్పుకు వెడితే తెలిసింది అతను వచ్చినటు. మర్యాదల కోసం కాకపోయినా, చైనులు పెద్దఉద్యోగస్తుడని తెలిసి, ఒక పూట భోజనం పెడితే ముందు ఎందుకైనా ఉపయోగం ఉంటుం దనుకుంది ఆవిడ.

“అయితే చైనులూ! ఎప్పుడు వచ్చావోయి!...చిన్నప్పుడు మానానిగాడిలా ఉన్నప్పుడు చూశాను. ఎంత మారిపోయావో. రావోయి! మాయింట్లో భోజనం చేద్దువుగాని యీరోజుకు.. పాపం! మీ చిన్న అమ్మమ్మ గతి యిలా అవుతుందనుకోలేదు కలలోకూడా.” అంటూ వలవలవాపోస్తూ, కన్నీళ్లు కారుస్తున్నట్లు చీరతో తుడుచుకుంది.

గౌరి పాలిపోయినముఖంతో చైనులు వైపు చూసి, తలదించుకుంది. చైనులుకు ఏమనాలో అర్థం కాక భోజనంచేస్తానని ఒప్పుకున్నాడు. కాంతమ్మగారు తొందర పెట్టింది భోజనానికి లెమ్మని. చైనులు వెళ్ళి భోజనం ముగించుకు వచ్చాడు.

“ఇంకా అమ్మమ్మ రాలేదా!”అంటూ చైనులు ఈ తాకుల చాపమీద వేసిన పాత తరగడా సర్దుకుంటూ అడిగాడు.

ఇంతలోకే “ఒసే గౌరీ! గౌరీ! ఈ మూటలు అందుకో! ఈ గుమ్మడికాయ ఎంతబరువో......

ఇదిగో గౌరీ!” అంటూ పాకగుమ్మం లోంచి గట్టిగా కేకవినిపించింది. చైనులు లేచి కూర్చున్నాడు. చర్మం ముడతలుపడి వేళ్ళాడే జబ్బలతో, కావిరంగు సైనుపంచె కత్తిన కప్పుకుని, నల్లగా మాడిపోయి భారమైన ముఖంతో, చాదస్తంగా ఎత్తి ఎత్తి అడుగులువేసుకుంటూ వచ్చింది ఆవిడ. చైనులుకు అర్థమయింది, ఎంతో ఆత్రంతో చూడాలని కుతూహల పడుతూన్న చిన్న అమ్మమ్మ ఎదురుగా ఉన్నట్లు.

గౌరి వెళ్ళి తల్లి తెచ్చిన మూటలు లోపల పెట్టింది. “అమ్మా! చైనులు వచ్చాడే!” అంటూ గట్టిగా అరిచింది. ఆ అరుపు పద్ధతి నుంచి, గవరమ్మగారికి విపరీతమైన చెముడు వచ్చి ఉంటుందని గ్రహించాడు చైనులు.

“ఎవరే! శేషా...”

“కాదు, చైనులు...పల్లమ్మ దొడ్డ మనుమడు!” అంటూ రెట్టించి అరిచింది గౌరి.

“వాడా...వాడా..యిక్కడికి ఎప్పుడు వచ్చాడు ..బొంబాయిలో కదూ ఉంటూంట...ఏడీ ఏడీ” అంటూ కళ్ళు అప్పగించుకుంటూ వెఱ్ఱి ఆనందంతో నవ్వుతూ చైనులు దగ్గరగా చేరి, కూర్చుని ఒళ్ళు నిమిరింది. “నాయనా అభిమానం ఉంది కనుక చూడ్డానికి వచ్చావు...ఎంతమందినాయనా పిల్లలు? ... అంతా కులాసాగా ఉన్నారా!...” అంటూ తన సంగతులు విస్మరించి కుశలప్రశ్నలు వేసింది.

“అంతా క్షేమమే అమ్మమ్మా” అన్నాడు చైనులు.

“ఎప్పుడొచ్చావు యిక్కడికి.”

“బొంబాయినుంచి నిన్నగా యిదే రావడం. వెంకన్న మామయ్యగారింటికి వెడుతూ మిమ్మల్ని చూదామని యిలా వచ్చాను.”

“నిన్ను ఎంతో కాలంనించి చూడాలనుకుంటున్నాను. యిన్నాళ్ళకు కనిపించావు...మునుపటిలా నిన్ను ఆదరిద్దామన్నా నా బ్రతుకు ఇలా అధ్వాన్నమయిపోయింది. కొడుకు పూర్తిగా మమ్మల్ని మరచిపోయాడు...అల్లుడు ఎక్కడికో వెళ్ళిపోయాడు...పెద్దకోడలు ఆస్తి దోచుకుపోయింది...నా బ్రతుకు కుక్కలపాలైపోయింది...ఆడదాన్ని నాయనా అందరూ మోసంచేసేవాళ్లే లోకువచేసి..ఏం చేస్తాం కర్మం!” అంటూ దుమ్ముదూళితో మాసిపోయిన కొంగుతో కన్నీటి బాధల మలినం తుడుచుకుంది.

అలవాటైన మర్యాదలు మరిచిపోలేక “భోంచేద్దువుకాని, ఒక్కక్షణం ఉండు. బియ్యంకూరలు తెచ్చాను యిప్పుడే”అంది గవరమ్మగారు. గౌరి చెప్పింది చైనులు ఈపూటకు కాంతమ్మగారి యింట్లో భోంచేశాడని.

“సరే ఏంచేస్తాం! మన కర్మ యిలా కాలిపోయాక...పట్టెడన్నం వండి పెట్టలేకపోయాం, యింటికిరాగానే.”

“ఫరవాలేదు అమ్మమ్మా! అలా బాధపడకు, ముందు నువ్వు స్నానంచేసి భోజనంచెయ్యి” అన్నాడు చైనులు, పన్నెండు గంటలు దాటినా వారిద్దరూ యింకా భోజనాలైనా చేయలేదని.

గవరమ్మగారి గతి యిలా మారడానికి మూలసూత్రాలు రెండు మాటల్లో చెప్పుకుంది ఆవిడ! కృష్ణుడు కన్నతల్లిని అంత దారుణంగా చూస్తున్నాడా! తల్లిమాటే అక్కరలేదా! బహుశా పెళ్ళాం గయ్యాళేమో! అత్తగారి పాడుకిటుక, యీవిడకు చాకిరీ చేయడం తప్పించుకుపోవచ్చని యిలా బాధలు పెడుతున్నారేమో,” అని పరిపరి విధాల బాధపడ్డాడు చైనులు.

* * *

చైనులు ఆలోచనల తలదిమ్ములో, భోజనం బరువులో ఒకకునుకుతీసి లేచాడు. గవరమ్మగారు, గౌరికూడ భోజనం ముగించుకు వచ్చారు.

చైనులుకు సంగతులు తెలుసుకోవాలనే కుతూహలం ఎక్కువైంది.

“అయితే గౌరి పిన్నీ! కృష్ణుడు ఎక్కడున్నట్లు?”

“నువ్వు యీ వూరువిడిచివెళ్ళిపోయాక కృష్ణుడు మద్రాసు వెళ్ళాడు పైచదువుల కోసం. కృష్ణుడు గొప్పవాడవ్వాలనీ, పట్నం పంపిస్తే తెలివి తేటలు, ప్రపంచ జ్ఞానం కలుగుతుందని అమ్మ బలవంతపెట్టి మద్రాసు పంపింది. మద్రాసులో యింజనీరింగు పరీక్ష ఫస్టుక్లాసులో ప్యాసయ్యాడు...అమ్మ మురిసిపోయింది...కాని అప్పటికే వాడి నడతలో చాలామార్పు కనిపించింది. మాతో మునుపటిచనువు, అభిమానం వదలుకున్నాడు. ఒంటిరిగాకూర్చుని ఏవోపుస్తకాలు చదువుకుంటూండే వాడు. ఇంటి విషయాలు అసలు పట్టించుకునే వాడు కాదు. ఇంజనీరింగు పరీక్ష ప్యాసయ్యాక యింగ్లండు వెళ్ళి యింకా పెద్దచదువులు చదువుతానన్నాడు. ఏదో ఉద్యోగం చూసుకోమంది అమ్మ, కాని వాడు వినలేదు. తప్పని సరిగా పంపించింది అమ్మ అన్నయ్యను ఇంగ్లండుకు. నాలుగేళ్లదాకా అక్కడ చదువుంటున్నాడు. రెండేళ్లు అప్పుడప్పుడు డబ్బు అందినట్లు ఉత్తరాలు వ్రాస్తూవుండేవాడు. తరువాత ఒకరోజు ఉత్తరం వ్రాశాడు. తాను అక్కడ పెళ్ళిచేసుకున్నానని, అక్కడి నుంచి అమెరికా వెళ్ళిపోతున్నానని...యింక తన గురించి ఏవిధమైన ప్రసక్తిపెట్టుకోవద్దనీ, తిరిగి ఇంటికి వచ్చే వుద్దేశ్యం యింక లేదనీ వ్రాశాడు...అది చూసి అమ్మ నిర్ఘాంతపోయి సందేహం బాధపడింది. అంతే, ఆమెకు మనస్సు స్థిరంలేదు అప్పటి నుంచి...” అని చెప్పింది కృష్ణుడిచరిత్ర.

“వాడుకు తిరిగివస్తాడనుకున్నాను... రాలేదు. ఎప్పటికైనా వస్తాడు. ఈ ఆస్తి తిరిగి సంపాదించుకుంటాడు. అందుకే ఇంకా ఇలా బ్రతికిఉన్నాను” అంటూ మెల్లిగా ఒకవారు కూర్చుని గవరమ్మగారు దుఃఖపడుతూ అంది, గౌరి, చైనులు మాట్లాడుతున్న విషయాలు వినబడకపోయినా.

చైనులు, వింటున్నట్టు గవరమ్మగారి మాటలకు “అలాగా” అన్నాడు.

“కృష్ణుడు ఇంకా తిరిగిరాలేదన్నమాట!” అన్నాడు చైనులు గౌరితో.

“లేదు. ఇప్పటికి అప్పుడే పదకొండు సంవత్సరాలు గడిచిపోయాయి. ఎక్క

★ బ్రతుకుల పతనం ★

డున్నాడో కూడ తెలియదు. ఉత్తరా లైనా లేవు."

చైనులు విషాదంతో ఒక్క నిట్టూర్పు విడిచాడు.

"మరి..." చైనులు అనకుండానే గౌరి అందుకుంది.

"తరువాత నా బ్రతుకు నాశనమైంది" గద్గదికతో కంఠం వణికి బాధపడింది.

చైనులు చలనం లేకుండా ఆమెను చూస్తూ కూర్చున్నాడు.

"యీ ఇంటి కాంతమ్మగారి భర్త నాకొక సంబంధం తీసుకువచ్చారు. అమ్మ ఆ సంబంధం చూసి ఒప్పుకుంది. నాకు పెళ్ళయింది. ఆ సమయంలోనే అన్నయ్యకి జాబు వచ్చింది, యింగ్లండునుంచి. దానితో అమ్మ బేజారుఎత్తి అల్లుడిని యింట్లో ఉంచమంది, ఒక మొగ ఆసరా ఉంటుందనే వుద్దేశ్యంతో. ఆయన ఇంట్లో డబ్బంతా పేకాటకు ముండలకు ఖర్చు పెట్టవాడు. అల్లుడిని కాదనలేక, పెత్తనం యిచ్చేసి, అమ్మ ఊరుకుంది కృష్ణుడిమీద బెంగపెట్టుకుని.

ఒకరోజు అమ్మకు కోపంవచ్చి, 'నీ ప్రవర్తన బాగులేదు." అని కేకలేసింది....., మర్నాడు మధ్యాహ్నం భోంచేసి ఊళ్లోకి వెడుతున్నానన్నారు...అంతే - ఆయన తిరిగి రాలేదు. ఇప్పటికి ఏడేళ్ళు గడిచాయి." అంటూ గౌరి ముఖం ప్రక్కకు తిప్పుకుని వలవల ఏడ్చింది.

"ఊరుకో గౌరి!" అన్నాడు చైనులు ఆమెబాధ చూడలేక.

"అల్లుడు వస్తాడు...కొడుకు వస్తాడు.. కొన్నాళ్ళు ఓపిక పట్టాలి, ఏంచేస్తాను... నేనా ముసలిదాన్నయి పోయాను...దాని కర్మం అలా కాలింది. ఆ పుట్టిన గుడ్డుకోసం......దాని కోసం యిలా బ్రతుకుతున్నాను." అనిగవరమ్మగారు అంటూంటే ముసకబారిన కళ్ళల్లో ఆ ముసలిహృదయం క్షోభ కనిపించింది చైనులుకు.

"ఆపుట్టిన గ్రుడ్డుకోసం" అంటుందేమిటి అమ్మమ్మ అన్నాడు చైనులు.

"అవును. నా కొక కొడుకు. వాడు బళ్ళోకివెళ్ళాడు. వచ్చేవేళయింది" కొడుకు సంగతి మాట్లాడుతుంటే కొంచెం దుఃఖం ఆమెకు ఉపశమిల్లినది.

"కొడుకు రానందుకు, అల్లుడు లేచి పోయినందుకు, మనోవ్యథతో అమ్మ కృంగి కృశించిపోయింది. అందులో ముసలితనం ఆమె జవసత్వాలు పీల్చేసింది...అమ్మకు చాదస్తం ఎక్కువై పోయింది. తనగోడన తనదే కాని ఒకరి విషయాలు వినిపించుకునేదికాదు. తన మనోవ్యథలగురించి అందరితో ఏకరువు పెట్టేది."

"నాకర్మ యిలా కాలిపోయిందిరా చైనులు...అల్లుడు, కొడుకు యింకావస్తారనే ఆశతో బ్రతుకుతున్నాను." అంది గవరమ్మగారు వాళ్ళమాటల మధ్యలో.

"మా పెద్దన్నయ్య నువ్వుండగానే చనిపోయాడుగా. మా వదినె తనకు మనువర్తి యిమ్మని అడిగింది. మా అమ్మ తన మనోవ్యథలతో వదినె సంగతి లెక్కచేయలేదు. అందులో కృష్ణుడి చదువువల్ల, ఆయన పేకాటవల్ల ఎంతో ఆస్తి తగులడిపోయింది. మిగిలినది పంచిపెట్టేస్తే నాకు ఏమీ ఉండదని అమ్మ వదినెకు మనువర్తి యివ్వనంది... మా వదినెకు కోపంవచ్చి దావా వేసింది... మిగతా ఆస్తి కోర్టు ఖర్చులకు సరిపోయింది. అవకాశం దొరికినవారల్లా, యీవిడ దావా విషయాలు చూసిపెడతామని అంకిందల్లా తినేశారు... చివరకు మా వదినె గెలిచింది కోర్టులో. ఆవిడ మనువర్తికి ఆస్తిపోగా మిగిలిన మా యిల్లు ఒక్కటి వేలం వేశారు. ఈ కాంతమ్మగారి భర్త కొనుక్కున్నాడు ఆ యిల్లు. అమ్మ వూళ్ళో నలుగురి దగ్గరకు వెళ్లి బియ్యం కూరలు అడిగి తెస్తూంటుంది. మన బంధువు లెవరైనా యీ వూరువస్తే వాళ్ళకు తోచిన డబ్బుయిచ్చి వెడుతున్నారు. దానితోటే కాలక్షేపం...మాకు యిల్లుకూడ లేకపోవడంవల్ల ఈ కాంతమ్మగారు దయతలిచి తమ దొడ్లో యీ దూళ్ళపాకలో ఉండమని ఆదరించింది." అంటూ బరువైన నిట్టూర్పులతో నీరసిల్లిన గొంతుతో ముగించింది గౌరి.

చైనులు అనుకున్నాడు, ప్రత్యేకం వీళ్ల కష్టాలు వినడానికే తనీవూరు వచ్చినట్లుందని.

"అమ్మా! అమ్మా...ఈవేళ మేష్టారు బహుమతి యిచ్చారే! ఇంగ్లీషులో ఫస్టుమార్కు వచ్చింది నాకు" అంటూ పుస్తకాల సంచీ బుజాన్ని వేసుకున్న కుర్రాడొకడు గబగబా వచ్చి గౌరి ఒళ్ళో దూరాడు. కుర్రవాణ్ణి చేరదీసి తొడమీద కూర్చోపెట్టుకుని ముద్దుపెట్టుకుంది గౌరి.

తన కంగారు పరుగుచూసి చైనులు నవ్వుతూంటే ఆ కుర్రాడికి సిగ్గువేసింది.

"ఎవరే అమ్మా!" అన్నాడు నసుగుతూ కుర్రాడు.

"చైనులు అన్నయ్య" అంది నవ్వుతూ గౌరి.

"అంటె..." అన్నాడు ఆ కుర్రాడు తల్లికేసి నవ్వుతూ చూస్తూ.

"మీ అమ్మమ్మకు ఒక అక్క ఉండేది. ఆ అక్కకు మనుమడు. నీకు అన్నయ్య అవుతాడు" అంది గౌరి.

"ఆఁ..." అంటూ పకపకా నవ్వాడు కుర్రాడు ఏదో అర్థమయినట్లు, వరుస అర్థం కాకపోయినా.

"పేరు?" చైనులు అడిగాడు గౌరిని.

"వేణు"

వేణువచ్చి చైనులు సూటుకేసు ప్రక్క కూర్చున్నాడు. ఎనిమిదేండ్ల కుర్రాడు. సన్నగా పీలగా ఉన్నాడు, పోషణలేక. ముఖంలో కళ్ళలో ఏదో విచిత్రమైన కాంతి, అందం కనిపించేయి చైనులుకు. వేణునవ్వులో ఏవో మధురస్వరాలు పలికాయి. చైనులు కుర్రవాణ్ణిచూసి మురిసిపోయాడు.

"నీకేం కావాలి. వేణూ—"చైనులు అడిగాడు.

"ఏమక్కర్లేదు" అన్నాడు వేణు.

"మనిద్దరం అలా బజారులోకి వెడదాంలే" అన్నాడు చైనులు. బజారంటే వేణుకు సంతోషం వచ్చి లేచినుంచున్నాడు.

చైనులు వేణును తీసుకుని బజారువెళ్ళి, కాస్త కాఫీ త్రాగి, నలుగురు పాత స్నేహితులతో పరిచయంచేసుకుని, చెరువుగట్టుకు వెళ్ళివద్దామని వెళ్లాడు.

ప్రొద్దున్న బస్సు దిగుతూంటే బజారులో కనిపించిన తడికెల హొటలు దగ్గరికి వెళ్లాడు. లోపల రెండు బెంచీలు, ఈగలు ముసురుతూ నల్లగా మాగిపోయిన మేజా బల్లలు కనిపించాయి. అక్కడున్న కాఫీ హొటళ్లు రెండూ అలాగే ఉండడంవల్ల తప్పనిసరిగా అందులోకి వెళ్ళాడు చైనులు.

"కాఫీ త్రాగుతావా! వేణూ" అన్నాడు చైనులు.

"చిన్నప్పుడు త్రాగేవాణ్ణి...యిప్పుడు లేదు" అన్నాడు వేణు అదో విధంగా నొచ్చుకుంటూ లోలోపల. వేణు మాటలు జాలికలిగించాయి చైనులుకు.

ఆ హొటల్లో ఒకడే ఫలహారాలు, కాఫీ యిస్తున్నాడు వచ్చిన జనానికి. యజమాని, నౌకరు అతనేలా కనిపించేడు. మిఠాయి, కారం, కాఫీ తెమ్మనిచెప్పాడు చైనులు అతనికి.

ఫలహారాలు టేబిలుమీదకు వచ్చాయి. చైనులు కాఫీహోటలు యజమానిని బాగా చూసినట్లుంది. కాని పేరు జ్ఞాపకం రాలేదు.

"తమ పేరు" అన్నాడు చైనులు.

"వెంకటరావు."

"జిడ్డువారి..." అని చైనులు అనకుండా నే 'అవును' అన్నాడు అతను.

చైనులుకు ఆశ్చర్యం వేసింది. జిడ్డువారి వంశం, ఆ వూళ్ళో జమీందారు కుటుంబం. అతని తల్లికి ఏడువారాల నగలుండేవని చైనులు విన్నాడు. వాళ్ళ యింట్లో జరిగిన అన్నసంతర్పణలకు వెళ్ళి ఎన్నోసారులు భోంచేశాడు. చైనులు.

"మరి యీపరిస్థితి..." అన్నాడు చైనులు వ్యగ్యంగా.

"కర్మ!" అని నిట్టూర్చాడు వెంకటరావు. "మాతల్లి తండ్రులు దానధర్మాలు బాగాచేసి పుణ్యం ఆర్జించుకుని, మాకు చిప్పాకర్రా చేతికిచ్చారు. మా అన్నయ్య నీళ్లుమోసీ నేను హోటలుపెట్టుకునీ బ్రతుకుతున్నాం. పుణ్యంకోసమే అంతా దానధర్మాలు చేయవలసివస్తే, పిల్లల్ని పుట్టించి యిలా దరిద్రదేవతకు అప్ప చెబితేపాపం కాదు కాబోలు!" అంటూ గుండెల్లోని బాధ ఒక్కసారి వెళ్ళగక్కాడు, చైనులు ఎవరో తెలియకుండానే. తరువాత చెప్పుకున్నాడు చైనులు తాను పల్లమ్మగారి మనుమడనని, గవరమ్మ గారిని చూడడానికి వచ్చానని.

"మేం చితికినకుటుంబాలం..."అంటూ నీరసంలో మూల్గాడు వెంకటరావు.

ఫలహారాలు ముగించుకుని చెరువుగట్టున గచ్చు అరుగులపై చల్లగాలికివచ్చి కూర్చున్నాడు చైనులు. చెరువు గట్టుకువచ్చే వెళ్ళేజనం చైనులు భోగట్టా కనుక్కున్నారు. గిరజాలజుట్టు పెంచి పోతకలా ఊరిన రంగడు, మీసాలు మెలివేసి దృఢకాయుడై కొడిల్లా మారిన సుబ్బారాయుడు, పాతికేళ్ళువచ్చినా ఆడ లక్షణాల చేష్టలు విడువని నారాయణ, చిన్ననాటిస్నేహం పురస్కరించుకొని పలకరించారు. కబుర్లు ముగిసేసరికి చీకటిపడింది. చైనులు వేణుతో యింటికి వచ్చేశాడు.

రాత్రిభోంచేస్తూంటే గౌరి పలకరించింది.

"నీ భార్యను యిప్పటివరకు మాకు చూపించేలేదు. నీతో తీసుకురాకుండా బొంబాయిలో ఎందుకు వదిలేశావు?" అని.

చైనులు ఒక నవ్వు నవ్వి ఊరుకున్నాడు సమాధానంగా.

గౌరికి ఆ నవ్వు సంతృప్తి కలిగించలేదు. చైనులు భార్య ఎలాఉంటుందో, వారి సంసార జీవితం ఎంత ఆనందంగా ఉంటుందో తెలుసుకోవాలని ఆత్రుత పడింది.

"చెప్పడం యిష్టంలేదా" అని తిరిగి రెట్టించింది సమాధానంకోసం.

చైనులుకు సమాధాన మివ్వడం తప్పనిసరి అయింది.

"భార్యకోసం వెదకుకుంటూ ఈ ప్రాంతాలకు వచ్చాను."

"అదేమిటి" అంది గౌరి ఆ జవాబుకు అర్థం తెలియక.

"నాభార్య యీమధ్యనే పోయింది. రెండోపెళ్ళి చేసుకుందుకు ఏదైనా సంబంధం స్థిరపరుచుకుందామని యిలా బయలుదేరాను, వెంకన్న మామయ్య ఏవో సంబంధాలు వున్నాయి రమ్మంటే."

"అరరే. పాపం!...ఏమిటి జబ్బూ" అని నొచ్చుకుంటూ గౌరి పరామర్శ మొదలెట్టింది.

"ఏ జబ్బూలేదు. ఒకరోజు కారు నడుపుకుంటూ మహిళా సంఘసభలకు కంగారుగా వెడుతోంది. ఆ కంగారులో ఎదురుగావచ్చే ఒక లారీ ఢీకొంది. నా కారు బ్రద్దలైంది. ఆమెకు గాయాలు బాగా తగిలాయి. ఆస్పత్రిలో చేర్చాను. తర్వాత చనిపోయింది." అన్నాడు మామూలు ధోరణిలో చైనులు.

చైనులు, భార్యమరణం గూర్చి చెపుతూంటే,దుఃఖమొచ్చినట్లు కూడ కనుపించలేదు. ఎవరో ఒక ఆడమనిషి చచ్చిపోయిన కథ చెప్పినట్లుంది ఆమెకు. అతనిలోవిషాదమైనా లేనందుకు గౌరికి ఆశ్చర్యంకలిగింది.

"పాపం! చాలా తెలివైనపిల్ల అని విన్నాను" అందిగౌరి.

"ఆ తెలివితేటలే ఈ కొంప ముంచాయి. చదువుకున్నదికదా అని పెండ్లిచేసుకున్నా. ఎప్పుడూ సంసారం, పిల్లలగొడవ పట్టించుకునేది కాదు. అది ఉన్నా లేకపోయినా నాకు ఒక లాగే ఉండేది." అన్నాడు చైనులు.

గౌరి గ్రహించింది చైనులు జీవితంలో కూడా ఏదో తీరని అశాంతి ఉన్నదని.

"అందుకే యీసారి పల్లెటూరిపిల్లనెవరినైనా పెళ్ళిచేసుకుందామని యిలా బయలుదేరివచ్చాను" అన్నాడు చైనులు.

"నీకు యింత కష్టంవచ్చినట్లు మాకు తెలియనేలేదు" అంది గౌరి సానుభూతి చూపిస్తూ.

"నాకు కష్టాలు గట్టెక్కాయి దీనిమరణంతో" అన్నాడు నిట్టూరుస్తూ కటువుగా చైనులు. గౌరికి యింక ఏమనాలో తోచలేదు.

"పిల్లలా?" అంది గౌరి ప్రసంగం మారుస్తూ.

"ఒక ఆడపిల్ల, ఒక మగకుర్రాడు."

భోజనం ముగించి నిద్రకు ఉపక్రమించాడు చైనులు.

కాని నిద్రపట్టడం లేదు చైనులుకు. తాను ఏపని మీద యీ ప్రాంతాలకు వచ్చాడో ఆపనిమీద ఆసక్తితగ్గిపోయింది. తనకంటె ముందు తన ఆప్తులు, ఆత్మీయులు ముష్టిఎత్తుకు బ్రతుకుతూంటే, తను రెండోపెళ్లికి ప్రయత్నాలుచేస్తూ సుఖపడడానికి యత్నించడం అదో విచిత్రమైన విషయంలా తోచింది. తాను రెండో పెళ్ళికి పూనుకోవడానికి కారణం స్త్రీ సౌఖ్యంకంటె యింట్లో పిల్లలకు ఒక అడ ఆసరా ఉంటుందని. స్త్రీ సౌఖ్యమే తన జీవితానందమైతే, బొంబాయిలో తన చుట్టూ కనిపించే పాశ్చాత్య నాగరిక సంఘంలో ఎన్నో విధాల స్త్రీ సౌఖ్యము పొందే అవకాశాలు తనకి ఉన్నాయి. కాని వాటిని తను ఎప్పుడు వినియోగించుకోలేదు. ఆనందమన్నది విలాసాలలో కాదు, సేవా త్యాగంలో ఉందని అతని విశ్వాసం. తన అమ్మమ్మ కుటుంబం దారిద్ర్యంతో బాధపడుతూంటే, తను మరొక స్త్రీని తన ఇంట్లోకి తెచ్చుకుని జీవితాంతం ఆర్థిక పోషణ యిస్తానని కంకణం కట్టుకోవడం ఆలోచించగా చాలా అనౌచిత్యమైన పనిగా కనిపించింది. అమ్మమ్మని, గౌరిని, ఆమె పిల్లవాణ్ణి బొంబాయి తీసుకుపోతే, తన ఇంట్లో పిల్లలకి గౌరి తల్లిలా అన్నీ చూస్తుంది; వారి దరిద్రబాధ తీరుతుంది. దీనికి గౌరి, అమ్మమ్మ ఏమంటారో! అంటూ ఏవేవో ఆలోచనలు చేసుకుంటూ నిద్రపోయాడు చైనులు.

ప్రొద్దున్న కాంతమ్మగారింట్లో బదులు తెచ్చిన సామగ్రితో కాఫీ తయారుచేసి యిచ్చింది గౌరి. చైనులు కాఫీ త్రాగుతున్నాడు. రాత్రి ఆలోచనలలో చాలా పరమార్థముందని తట్టింది చైనులుకు.

(54-వ పేజీ చూడండి)

శరద్రాత్రుల యథార్థ దృశ్యాలు

"లైఫ్ యమబోరింగ్ గా ఉందండీ! జీవితంమీద విరక్తికలుగుతోంది. ఏంచేయమంటారు?" అని అడిగాను స్కూల్లోనే పనిచేస్తున్న విద్వాన్ గార్ని.

"అదేమిటోయ్ - సరిగ్గా మీసకట్టైనా రాలేదు. నువ్వే అల్లాగంటే మా బోటివాళ్ళ మాటేమిటి?" అన్నారాయన.

"అదికాదండీ; స్కూలునుంచి ఇంటికి వస్తే ఏమీతోచదు. మన ఊరికున్నదల్లా ఒక్కటే రోడ్డు... షికారుకివెళ్ళ బుద్ధివేయదు. మళ్ళీ రాత్రి భోంచేసిరాగానే ఏమీతోచదు. ఎల్లాచచ్చేదండీ?"

"బి. యాస్. సి. పాసయ్యావ్! వేరే ఏమీ వ్యాపకం అలవాటు కాలేదూ?"

"చదివి నన్నాళ్ళూ, ఆ పుస్తకాల్లోది ముక్కున పట్టించుకొని, ఆ పరీక్షల్లో విడలించేయడానికి చేసేయత్నంలో ఇరవైనాలుగు గంటలూ చాలేవికావు! ఇక వేరే వ్యాపకానికి టైం ఎక్కడేడిసింది?"

"అక్కడేవస్తుంది చిక్కు. పాశ్చాత్యులు చూడు. చిన్నప్పటినుంచీ ఏదో హాబీ డెవలప్ చేస్తారు......పోనీ ఇప్పుడైనా ప్రారంభించకూడదూ?"

"ఏం ప్రారంభించమంటారు? సంగీతము మొదలుపెడ్తే మా ఇంటాయన లేచి వెళ్ళగొట్టాడు. చిత్రలేఖనం మాఇంటా, వంటా లేదు. కవిత్వం అసలు నా తత్వానికే పడదు."

"అదేమిటోయ్!...... పోనీ జనరల్ పుస్తకాలు చదవకూడదూ? అంతకన్న హాబీ ఏంకావాలి?"

"నా కింగ్లీషంటే తలనొప్పండీ"... అన్నా.

"తెలుగువే చదువు ఎంతసేపూ ఇంగ్లీషులోనిదే సారస్వతమనుకోవడం చాలా పొరపాటు. తెలుగు సారస్వతాన్ని కాలం కషంగా చదివావంటే - అంతకంటే వేరే వ్యాపకమెందుకోయ్? ...... సరేకాని కాపరం పెట్టేయకూడదూ? ఆ తోచకపోవడమేమిటో, తెలుస్తుంది."

"నాకు పెళ్ళికాలేదండీ" అన్నా నవ్వుతూ. "అది సంగతి, మరి ఆ మాట చెప్పవేం! ఇంకా పెళ్ళికాకపోవడమేమిటోయ్? నీ వయస్సులో నాకిద్దరు పిల్లలాయె!" అన్నారాయన ఓ పెద్ద 'ఫీట్' చేసినట్లు మొఖం పెట్టి!

"నాకు దాంపత్య జీవితమంటే తగని భయమండి. పెళ్ళిచేసుకోనని మావాళ్ళతో పోట్లాడి...నాపొట్ట నేను పోషించుకోగలనని...ఈ స్కూల్లో చేరానండీ ....."

"ఆరి తెలివి తక్కువవాడా! నీ జబ్బు కుదిరే మాత్రలిస్తానుండు" అని - ఓ ఐదారు పుస్తకాలు తీసుకొచ్చి ఇచ్చారు.

అవన్నీ 'మునిమాణిక్యం నరసింహారావు' గారివి. ఆ పుస్తకాలతో రూమ్ ముఖం పట్టా.

* * *

రెండు రోజుల్లో ఆ పుస్తకాలన్నీ చదివేశాను. రాత్రీ, పగలూ అనే వివక్షత లేకుండా అదేపనిగా చదవడం చూస్తే నాకే ఆశ్చర్యమేసింది.

"పావనరాం"

నరసింహారావుగారు 'కాంతా'న్ని ఎంత మనోహరంగా చిత్రించారు! ఆ శరద్రాత్రులూ, ఆ మల్లెపూలూ...అన్నీ నన్ను కలవరపెట్టసాగాయ్! అనుభవించి నాయన మాట్లాడక ఊరుకోక నాలాటివాళ్ళ నిలా చంపడ మెందుకనిపించింది.

ఏమయితే నేం 'సంసారసాగరంలో భార్య అనే పదార్థం ఒక పెద్ద తిమింగలం' అనే నాకంటి మసకన్ని తుడిచి పారేశారు రావుగారు. ఆ, విసుర్లో, మరికొన్ని ప్రణయగాథలూ చిన్నచిన్న భావగేయాలుకూడా తిరగేశాను.

* * *

దసరాలకి మా ఊరు వెళ్ళాను...... యథాప్రకారంగా మా అమ్మ ప్రారంభించింది——

"ఏరా! మరీమాట వినకుండా తయారవుతున్నావ్? - ఎప్పటికో అప్పటికి బుద్ధి మారకపోతుందా అని ఊరుకుంటున్నాం - 'బ్రహ్మచారి ముదిరినా బెండకాయ ముదిరినా' పనికిరాదని ఊరికే అన్నారా మనవాళ్ళు? కొత్త 'కన్విన్సింగ్ మూడ్'లో, మాట్లాడింది.

"నరసింహారావు గారమ్మాయీ" (మునిమాణిక్యంగారు కాదు) "చక్కనిచుక్క. 'ఇస్కూల్ ఫైన్' పాసయింది. సంస్కారంకల కుటుంబం" అంది.

మునిమాణిక్యంగారి ధర్మమా అని మాపులకి బయలుదేరాను.

ఆ పిల్ల అచ్చు నాకు కాంతంలాగే కనబడిందంటే నమ్మండి.

తాంబూలాలు పుచ్చుకోవడమయింది.గి త్వరలోనే నా వివాహంకూడా ముగిసింది.

* * *

ఇంకా నేను కాపరం పెట్టలేదు.

'సంక్రాంతి'కి మా అత్త వారింటినుండి ఆహ్వానంవచ్చింది. సరే - నని బయల్దేరాను.

రైల్లో - రావుగారు వర్ణించిన ఓ ఘట్టం జ్ఞాపకంవచ్చింది. ఆయన ఓసారి కాంతం వాళ్ళ ఊరెళ్ళారు. కాంతానికి వయస్సొచ్చాక, రావుగా రావూరువెళ్ళడం అదే ప్రథమ పర్యాయంట. ఆయన తన గదిలో మంచంమీద పడుకునివున్నాడు. - నిద్ర నటిస్తూ. ఇంతలో కాంతం వస్తుందా గదిలోకి. నెమ్మదిగా ఆయన మంచాన్ని సమీపించి, మంచంపక్కనున్న కిటికీలోని బరిణకోసం, ఆయనమీదకి వంగుతుంది...... "ఎంత అదృష్టవంతుడో" - అనిపించింది.

నాకు ఏర్పరుపబడ్డ గదిలో విశ్రమించాను. యథాలాపంగా ప్రక్కకిటికీలోకి చూద్దును కదా! 'పౌడరుడబ్బా, స్నో,'... ఇత్యాదులన్నీ ఉన్నాయ్! వీటికోసం మా ఆవిడరావాలి కదా...... మునిమాణిక్యంగారి 'థీరీ' ప్రకారం! - అని సాయంత్రందాకా మంచాన్ని వదల్లేదు. ఐదయింది. ఇంతలో గుమ్మందగ్గర గాజుల చప్పుడయింది! ఓరకంట చూశాను. ఇంకెవరు? ...వెంటనే రెండు కళ్ళూమూసి బిగించేశాను. ఓరెండు నిముషాలే మీ చప్పుడు కాలేదు. తర్వాత నెమ్మదిగా నామంచాన్ని సమీపిస్తున్న పదపంకజ ధ్వనులు సన్నగా వినిపించసాగాయ్!

'నిజంగా ఏం బ్రోయ్ రావుగార్కి?' అనుకున్నాను ఎదలో, నెమ్మదిగా. పదిధ్వను లాగాయ్! ఒకనిముషం ఆగి (ఈలోపుగా ఆమె నామీదకి వంగుతుందని ఆశిస్తూ) కళ్ళు తెఱచి చూద్దును కదా!

(58-వ పేజీ చూడండి)

గోడమీది బొమ్మ

(గతసంచిక తరువాయి)

18

మార్గశిర శుద్ధపంచమీ సోమవారం వుదయం రంగయ్యగారు కోడలితో, "రామం బాబు రేపటిసరికి వస్తాననికదూ చెప్పాడు?" అని ప్రశ్నించారు. కోడలు 'ఔ'నంది. తనకి యీ జబ్బువచ్చి యీవేళకు పదమూడో రోజు. ఈ పదమూడు రోజుల్లో నిన్నటినుంచే మంచంమీదనుంచి లేవటం కష్టమౌతోంది. రెండురోజులై పూర్తిగా కన్ను మూతపడలేదు. ఈరోజు వుదయం వళ్ళంకూడా పొంగింది. ఎవ్వరూ చూడకండా వుండాలని దుప్పటి కప్పుకున్నారు.

ఎనిమిదిగంటలైంది. పళ్లు తోముకోవాలన్న విషయం జ్ఞాపకంలోవున్నా చలి బాగా వేస్తున్నందువల్ల కదలలేదు. గొంతుక చాల హీనంగావుంది. దీనికితోడు యెన్నడూలేని చిరాకు, కోపం కూడ ఆవరించాయి. మూలుగుతూనే మధ్యమధ్యను "రామ, రామ" అంటున్నారు.

ఒక్కసారి గభాల్న లేచి కూర్చోబోయారు. కాని ప్రయత్నంలోనే విఫలులయ్యారు. భార్య సహాయంతో గోడవైపు వెక్కింవేసి చారబడి మంచంమీద కూర్చున్నారు. లావుగా పొంగిన ఆకాళ్ళు సరిగా చేసుకోవటం బ్రహ్మాండమైంది. కోడలు పల్చని నూకలజావ తెచ్చింది.

"ఆ వెంకట్రావుని పిలమ్మా!" అన్నారు. వెంకట్రావు వచ్చాక, అతి కష్టంమీద ఆగి ఆగి అన్నారు. "మా-రా-మం బా-బుకు-టెలి-గ్రాం వే-గంగా - రమ్మ-ని యియ్యి! కోడలు-దగ్గర - పై వి-లాసం-వుంది."

వెంకట్రావు "సరే" అంటూ వెళ్ళిపోయాడు. తొమ్మిది గంటలప్పుడు కిష్టయ్య తిరిగి వచ్చాడు. గడచిన మూడు రోజుల నుంచీ శెలవుపెట్టి రాత్రీ పగలూ, రంగయ్యగారు వద్దంటున్నా యిక్కడే వుంటున్నాడు. రవణమ్మ, భర్తని ఆ రోజుకు శెలవుపెట్టమని బలవంతం చేసింది. వెంకట్రావు మొదట కాదన్నా తరవాత ముసలాయన పరిస్థితి ఆఫీసుకు వెళ్ళేముందు చూశాక ఆగిపోయాడు.

గోడకు చారబడే శక్తికూడ లేక మంచం మీద మళ్ళీ చారబడ్డారు. బలవంతంచేసి జావ పోసినా గొంతుక దిగలేదు. మూలుగుతూ మధ్యమధ్య, "రామ రామ" అంటున్నారు. చేస్తున్న వంటను ఆపి పార్వతి మేడమీదకు వచ్చింది. నరసమ్మ ముఖం అప్పుడే దుఃఖంచేత నల్లబడిపోతోంది. ఇప్పుడిప్పుడే యిన్నేళ్ళకు ఏదో మాట్లాడాలని వ్యర్థ ప్రయత్నాన్ని చేస్తోంది. వచ్చిపోయేవున్న అందరితోనూ 'బతికించే వైద్యుని తీసుకరండి బాబూ! మీకు పుణ్యంవుంటుంది' యని మొరపెట్టుకుంది మనసులోనే! – తన ఆలోచనలు తన గుండెను మరింత బరువెక్కించాయి.

కిష్టయ్య, పార్వతి ఒక్క ఆలోచనలోనే వున్నారు. ఆలోచనంతా భద్రం గురించే. నరసమ్మ యింకా విషయం అచంచలమైన ఆశతోవుండటంతో ఆమెకు జ్ఞప్తికి రాలేదు. ఆ శనిదీ చిన కిష్టయ్య, పార్వతి భద్రం రాకకోసం వెయ్యిదేవుళ్ళకు మొక్కుకున్నారు. ఎక్కడి కని తెలి గ్రాం యిస్తారు? అన్నా వేగంగా వచ్చుంటే ఆలోచన తప్పేదని పార్వతి అనుకుంది.

పన్నెండుగంటలయింది. వచ్చేవారు వస్తున్నారు. నాలుగు ధైర్యమైన మాటలు చెప్పేవాళ్ళు చెప్తున్నారు. ఎవరూ డాక్టరు విషయమే మాట్లాడలేదు. ఈ చివర ఘడియల్లో డాక్టరు వచ్చినా లాభం లేదని వూరుకున్న వాళ్ళు కొందరూ, రంగయ్యగారి తత్వం తెలిసినవారు మరి కొందరు. మూలుగు కొద్ది క్షణాల నుంచి మరీ పేలవంగావుంది. ఆయన ఏదో చెప్ప దలచుకున్నారని, యెందుకో తల కొద్దిగా ఆడిస్తూ, నోరు తెరుస్తున్నారని వెంకట్రావు పోల్చుకుని నోటిదగ్గర చెవిపెట్టాడు. అతి కష్టంమీద ఆయన కోర్కె తెలిసి కొని, "తెలియక రాలేదనుకుంటాను. నే వెళ్ళి పిలుస్తాను." అని వెంకట్రావు సుందరమ్మ యింటికి బయలుదేరాడు.

సుందరమ్మ, యీపరిస్థితి యింతవరకు తెలియకపోవటంవల్ల తొందరగానే వచ్చింది. వెంకట్రావు ముసలాయన చెవిలో నోరుపెట్టి సుందరమ్మ వచ్చిందని చెప్పారు. కొంతసేపటికి కళ్ళుతెరచి తేరి చూచారు. "ఆఁ-ఆఁ" అన్నారు. యినుప పెట్టె వైపు చూశారు. వెంకట్రావు సులభంగా గ్రహించి తలగడ క్రింద వున్న తాళాలగుత్తి తీసికుని పెట్టె తీశాడు.

కిష్టయ్య [illegible]ర చూస్తున్నాడు. నెల రోజుల క్రితం రిజిష్టరు చేయించిన సీలుకవరుతోవున్న వీలునామా వెంకట్రావు బయటకు తీసి రంగయ్యగారి ముందు పెట్టాడు. రంగయ్యగారు లేవాలన్న ప్రయత్నం, మాట్లాడాలనే కాంక్షకూడ వ్యర్థమైంది. అయినా బహుకష్టంమీద ఆ వీలును చేత పట్టుకుని మూలుగుతున్నారు. కిష్టయ్య నరసమ్మను దగ్గరగా వెళ్ళమని సైగ చేస్తున్నాడు. ఆమెకదంతా వెర్రిమాలోకం! కళ్ళంట నీటితో తలదించుకునే కూర్చుంది. ఈ ఆస్తిపాస్తుల గొడవ, అవసరం యేనాడూ ఆమెకు లేదు. పార్వతి యించుమించు అలానే వుంది.

వెంకట్రావు కూర్చుని, ముసలాయన నోటిదగ్గర చెవిపెట్టాడు. "సుందరమ్మా! ఆఁ వుండండి - ఏవమ్మా నిన్ను పిలుస్తున్నారు" అన్నాడు. మెల్లగా ఆ వీలును ఆ చేతితో కొద్దిగా పరుపుమీదనుంచే ముందుకు నడిపారు. వీలుని సుందరమ్మ అందుకుంది. ముసలాయన యేంతో చెప్దామని ప్రయత్నించినా విఫలులై కళ్ళలో నీరు అలముకున్నా చేయి కొద్దిగా ఆడించారు.

కాళ్ళవైపు నరసమ్మ కూర్చుంది. తల దగ్గర కోడలు, ప్రక్కను సుందరమ్మ, వెంకట్రావు - కిష్టయ్య, ఆ వెనుకను వున్నారు. వరండాలో నలుగురు రంగయ్యగారిని చూడటానికి వచ్చినవాళ్ళు చాపమీద

గోడమీద బొమ్మ ★

కూర్చున్నారు. సుందరమ్మ ఆ వీలుని భద్రంగా పట్టుకుంది.

కొద్ది క్షణాలవరకు రంగయ్యగారి మూలుగు గట్టిగా వినిపిస్తోంది. చివరకు కిష్టయ్య మనసులో ఆలోచనలు మూలగ నివ్వలేక అన్నాడు. "వీ-వీలు ఎలాగ రాశారు ?"

"నీకెందుకోయ్! మధ్యను లక్ష్మీపతిలా !" వెంకట్రావు వెంటనే అందుకున్నాడు. కిష్టయ్య కోపంతో మ్రింగివేసినట్లు చూశాడు.

"చిల్లంగి పెట్టినట్లు చూస్తావేమిటి? వ్రాశారు - ఆయనకు న్యాయమని తోచినట్లు వ్రాశారు !"

కిష్టయ్య తల ఆడిస్తూ, "ఉఁచి-చిల్లంగి!" మూలిగాడు.

"కాదటోయ్! అలా చూస్తే యేమనుకోమంటావ్? రాశారు. కోడలికి సగం, మేనల్లుడికి సగం, నరసమ్మగారికి కొద్దిగా చరాస్తి - చేతులు నులిపినందుకు నీకేం లేదులే !"

రంగయ్యగారు బాధతో మూలుగుతున్నారు. కిష్టయ్య అక్కడనుండి పట్టలేని కోపంతో బయటకు వచ్చేశాడు. పిడికిలి పట్టాడు. పళ్ళు బిగించాడు. ఇంకో సమయంలో ఆ మాటలే వచ్చుంటే వెంకట్రావు ముక్కుమీద పిడికిలితో రక్తం కారేటట్లు గ్రుద్దేవాడే!

ఇప్పుడు సుందరమ్మ డాక్టరుగురించి మేల్కొంది. వెంకట్రావు ఆయనకు పనేమిరా డాక్టరు ప్రమేయంలేదని చెప్పాడు. బయటకువచ్చి మెల్లగా అంది. "ఇన్నాళ్లూ ఆయన కాదంటే యీ పరిస్థితిలో కాదనలేరుగా. లోకం యెదురుగా నిష్ఠూరం పడతాం! కొడుకువుంటే మానేవాడా డాక్టరుని తెచ్చేవాడే అని! వెళ్లం"డంది. వెంకట్రావు సాలోచనగా ఆగి, "అది వాస్తవమే" అని ఒప్పుకుని వెళ్ళబోతుంటే స్తంభంచాటుకు పిలచి చేతిలో వీలుపెట్టి, "ముందుగా మా యింటికి వెళ్ళి మా పెద్ద అబ్బాయి వుంటాడు. దగ్గరవుండి పెట్టిలో దాచేటట్లు చూడండి. త్రోవలో యెందరు డాక్టర్లు లేరు!"

వెంకట్రావు "సరే" నని వెళ్ళాడు. సుందరమ్మ తిరిగి గదిలోనికి వచ్చి కూర్చుంది.

రెండుగంటలైంది. డాక్టరు వచ్చాడు. పరిస్థితిచూచి వెంకట్రావుని బయటకు పిల్చాడు. "మీ ప్రయత్నం మానకండి. మీ పని మీరు చేసుకుపోవాలని" వెంకట్రావు హితోపదేశం చేశాడు. ఇంజక్షన్ యివ్వాలన్న ప్రయత్నం వ్యర్థమైంది. ముసలాయన కింకా ఒంటిమీద తెలివి వుండటం చేత మూలుగుతూ, యిటు అటు కదులుతూ ఆ ప్రయత్నాన్ని కాకండా చేశారు. డాక్టరు మళ్ళీ బయటకువచ్చి వెంకట్రావుతో మాట్లాడి వెళ్ళిపోయాడు.

డాక్టరు వెళ్ళిపోతూంటే నరసమ్మ, పార్వతి ఒక్కసారి ఘొల్లుమన్నారు. అక్కడ వుండలేక నరసమ్మ ఆచివరగదిలోనికి వెళ్ళిపోయి పెళ్ళుబుకే దుఃఖంతో చుట్టుకపోతూంది. రంగయ్యగారిని చూడటానికి యెందరో వచ్చిపోతున్నారు. వెంకట్రావు, సుందరమ్మ వచ్చేపొయ్యేవారికి అసలు పరిస్థితిని కొంతవరకూ చెప్తూ అడిగిన ప్రశ్నలకు జవాబు లిస్తున్నారు. కిష్టయ్య గదిలో కూర్చున్నా నరసమ్మ యేడుపుతో తనకళ్లలోను నీరుతిరిగింది. పార్వతి కళ్లు ఒత్తుకుంటూ మామయ్యగారి తల దగ్గర కూర్చుంది.

సాయంత్రం నాలుగు గంటలయింది. సుందరమ్మ రంగయ్యగారి పరుపు మీద దుప్పటిమార్చింది. ముసలాయన తెలివి తెచ్చుకున్నట్లుగా కళ్ళువిప్పి తేరి చూశారు. ఏదో అంటున్నారు. కాని యెవరికీ అర్థం కావటంలేదు. అతికష్టం మీద తల యిటుఅటు త్రిప్పుతున్నారు.

రాను రాను మూలుగు తగ్గిపోతోంది. తెరచిన కన్నులు కొంతసేపటికి కాని మూతలు పడటంలేదు. పార్వతి కంటికీ, మంటికీ యేకధారగా కన్నీరు కారుస్తోంది. సుందరమ్మ పూజగదిలోనికి వెళ్ళి చిన్న పాత్రలో వున్న కాశీగంగను తెచ్చింది. పార్వతిపాత్రను అందుకుని తులసి ఆకులతో నోటిలో నీరు కొంచెంగా పోస్తోంది. ముస

లాయన గుటకలు వెయ్యలేక కోడలివైపు అలానే చూస్తున్నారు. ఆ కళ్లలో యింకా నీరు యింకిపోలేదు. పార్వతి ఆముఖాన్ని చూచి వచ్చే దుఃఖాన్ని పెదవులను నొక్కుకుంటూ ఆపుకుంటోంది.

చేతిలోని పాత్రను పార్వతి తీసికోవటంతోనే సుందరమ్మకు అసహ్యం, కోపం ఆవరించాయి. వెంకట్రావుదగ్గరగా జరిగి వచ్చే పొయ్యేవారితో వ్యాఖ్యానాలు చేయమొదలుపెట్టింది. కిష్టయ్య రెండు వేపులా బాధపడుతున్నాడు. ఆ నిమిషంలో రంగయ్యగారి మీద కోపం, భక్తి రెండూ మనస్సులో కొట్లాడుకుంటున్నాయి.

సూర్యుడు క్రుంగిపోయేముందు కిటికీగుండా తొంగిమాస్తున్నాడు. ఇదే చివర దర్శనం స్వామీ! అన్నట్లు రంగయ్యగారు పరుపుమీద పడ్డ సూర్యరశ్మిని చూస్తున్నారు. ఒక క్షణంలోనే ముఖమంతా నల్లబడిపోయింది. చివరగదిలో ఏకధారగా ఏడుస్తున్న నరసమ్మ నుదుటికుంకుమ రేఖ కళాహీనమై మాడిపోతోంది.

దీపాలు వెలిగాయి. కాలం మొరకు చేస్తున్న విశాలవటవృక్షంలావున్న మనిషి వేపు అప్పుడేవచ్చిన సీతాలక్ష్మి చూసి పొయ్యేత్తి అమూల నిల్చునే నమస్కరించింది. తరువాత ఆచీకట్లో కుమిలిపోతున్న యిల్లాలి దుఃఖాన్ని పంచుకుంది. ఆమెతో వచ్చిన మల్లిగాడు బువ్వకావాలని ఏడుపు ప్రారంభించటంతోనే మరి అక్కడ వుండుటకు సిగ్గుపడి యింటికి వెళ్ళిపోయింది.

ఏడుగంటలు దగ్గరపడింది. ముసలాయన వున్న వొక్కప్రాణంతోనే కళ్ళు విప్పి తేరిచూశారు. మళ్ళీకోడలే కనిపించింది. ఆశేవి నిరీక్షిస్తున్న మనిషి యింకా రాలేదు. యీసారి కళ్ళు మూతలు పడలేదు.

అదేసమయంలో భద్రం బొంబాయి నుండి వచ్చాడు. భర్తనుచూడగానే పార్వతికి పోయిన ప్రాణం తిరిగివచ్చినట్లయింది. భద్రం వెంటనే గదిలోనికి వచ్చి, మౌనంగానే నిల్చున్నాడు. ముసలాయనకళ్ళు మూతలుపడివున్నాయి. భద్రం ప్రయాణపు బడలికలో అసహ్యంగా వున్నాడు. మాసిన బట్టలు విప్పడానికి, చేతిలోని సంచీతో తనగదిలోకి వెళ్లాడు. అంతసమయంలో కిష్టయ్య భద్రాన్ని చూసి గదిబయటకు వచ్చాడు. కిష్టయ్య అడుగులజాడలు వెంకట్రావు చాలసేపటినుండి గమనిస్తూనే వున్నాడు.

ఒక్కసారి సింహగర్జనలా భద్రంమాటలు వినిపించినయ్. వరండాలోనికి వురికి, వురిమినట్లు అరిచాడు. "నా ఆస్తి వంచడానికి వీడెవడు ?"

వెంకట్రావు దగ్గర చేరి, "శాంతించవోయ్!" అన్నాడు.

భద్రం వుగ్రమైన సింహమై ఆయనమీద వురికినట్లు గొంతి హుంకరించాడు. "శాంతిస్తాను! శాంతిస్తాను! వీడా నన్ను కన్నాడు? ఇలాంటివాడినా నేను స్వర్గానికి పంపిస్తాను? చావనీ!" అంటూ మెట్లు మీదనుండి కళోరుడై గెంతుతూ పోయే వాడిని ఆపుదామని అక్కడవున్నవారందరు ప్రయత్నించారు. వాళ్ళను విసరి కొట్టి రొప్పుకొంటూ బయటికి వెళ్ళిపోయాడు.

కిష్టయ్య తలవంచి వరండాలోనే నిల్చున్నాడు. వెంకట్రావుకు యింతకోపం యెప్పుడూ రాలేదు. పళ్ళు పటపట కొరుకుతూ బిగపట్టి కళ్ళు యెర్రగించి చూస్తూ కిష్టయ్య దగ్గరగా వెళ్లి బుగ్గలొకసారి పొంగించి అరచాడు. "శిఖండిలావచ్చావురా! పాపీ!"

కిష్టయ్య కళ్ళొక్కసారి జేవురించాయి.



S. 203-50 TL

మాప్లా వనిత

హిజిరాశక మూడవశతాబ్దంలో - క్రైస్తవ కాలెండరు ప్రకారం తొమ్మిదవ శతాబ్దంలో-మహమ్మదీయ ప్రజలు దక్షిణ ఇండియాలో అడుగు పెట్టారు. వారెలావచ్చారో, ఎక్కడినుండి వచ్చారో తెలియడంలేదు. కాని, వారు ఎవరి మధ్యన నివసించవచ్చినారో వారిలో చాలామందిని ఇస్లాం మతం స్వీకరింపజేసిన మాటమాత్రం తథ్యం. ఈ ప్రజల సంతతి మాప్లాలు, వారిప్పటికీ మాప్లాలుగానే వుండి ఈమె వారి తెగకు చెందినదే - మలబారులో అభివృద్ధి చెందు తెగకుచేరినవారిక్కి వారిలో మతాభిమానానికి తోడు పోరువరితనం, నిరాడంబరత, శరీర పటుత్వము కష్టపడి పనిచేయగల దక్షత కూడా కలదు. ఒకప్పుడు బ్రిటిష్‌వారు మాప్లాల తత్వాన్ని గ్రహించి, వారిని మాప్లారెజిమెంటుగా ఏర్పరుచుకుని, వారిశక్తి సామర్థ్యంను ఉపయోగించు కుందామనుకున్నారు. కాని, స్వాతంత్ర్య ప్రియులగు ఈ తెగవారికి నిర్బంధాంతో కూడుకున్న సైనికజీవనం రుచించ లేదు. కనుక బ్రిటిష్‌వారి యత్నం విఫలమైనది !



ఇండియాలో మారుమూలలలోను నివసించెడి వివిధ వర్గాలతో నిరంతర సన్నిహిత సంబంధాన్ని మేము ఏర్పరుచుకున్నాము. వారు తమకు కావలసిన పెట్రోలియం ప్రొడక్టులకు మాపై ఆధార పడుతున్నారు గనుక, మేముకూడా వారికి సేవ చేయుటయే గొప్పగా భావిస్తున్నాము.

బర్మా-షెల్...

భారత జీవితంలో ముఖ్య భాగమై యున్నది

BSV-615-TEL

★ గోడమీద బొమ్మ ★

ఈ కోపం యెదుట నత్తి ఆగలేకపోయింది. ధూతి బిగబట్టి, "నివ్వా, నివ్వా! ఉ-ఉత్తర కుమారుడివి. ఇదేనోయ్ న్యాయం?" వెంకట్రావు చేతులు సర్దుకుని, వెక్కిరిస్తూ యెగిరిపడ్డాడు. "న్యాయం, న్యాయంరా నీకు? మళ్లీ యిక్కడ సిగ్గులేకుండా నిల్చుంటా వెందుకు? వేగం ఫో, ఫో! యింకా వున్నావంటే చెప్పతీసికొని కొడ్తాను."

అక్కడ వాళ్ళు కలుగజేసికున్నా కిష్టయ్య ముందుకు వురికి, "కొట్తావా? కొ-కొట్టు చూస్తాను. జ్ఞాపకంలేదూ? ఎ-ఎలమంచిల్లో ప-పల్లూడగొట్టేను!"

ఈ నిజాన్ని బయటపెట్టడంతో వెంకట్రావు వుడికిపోయి, కుపితుడై కిష్టయ్య పీకమీద చెయ్యివేసి గెంటబోతూంటే నలుగురూ ఆపారు. కిష్టయ్య నాలుగుమెట్లు దిగి, "నీపనా! చూ-చూస్తాను, చూ-చూస్తాను!"

"ఫోఫో! పందీ బ్రతికింది, కుక్కా బ్రతికింది! అడారి వెధవ!"

కిష్టయ్య అవమానం భరించలేక, చేసేది లేక కోపంతో యింటికి వెళ్ళిపోయాడు. వెంకట్రావు గదిలోనికి వెళ్ళి అన్నాడు. "పానకంలో పుడకలా వెధవ యీ సమయంలోనే యిక్కడ వుండాలా? మన భద్రం వాడింటికే వెళ్ళివుంటాడు. రామం రాడానికి యింకా ఆఖరి బస్సు వుంది. వచ్చాక వెళ్తే వాడే వస్తాడు."

వెంకట్రావు తప్పించి యెంకెవ్వరూ మాట్లాడటంలేదు. పార్వతి కన్నీరు బలవంతాన ఆపుకుంటోంది. సుందరమ్మ వెంకట్రావు కబుర్లకు తల వూపు తూ తాళం వేస్తోంది. నరసమ్మ ఏడవనూలేదు, యిటువైపు రానూలేదు. శిలాప్రతిమలా ఆ మూల గది విడిచిపెట్టలేదు.

సుందరమ్మ వెంకట్రావు యిద్దరూ చప్పున రంగయ్యగారి దగ్గరకు వెళ్ళారు. పార్వతి కెవ్వుమంది. వరండాలో కూర్చున్నవారు లేచిపోయారు. వరండాలోనికి రంగయ్యగారిని మోసుకొని రావటం యెంతో కష్టమైంది యిద్దరికి! నరసమ్మ తలబాదుకుని యేడుస్తోంది. సుందరమ్మ నెమ్మదిగా రాగం తీస్తూ కళ్లనీరు నింపుకుంటూంది.

పార్వతి కూర్చుని కన్నీటితోనే, వచ్చేపోయే ప్రాణంతో వున్న మామయ్యగారి నోటిలో కాశీగంగ పొయ్యటానికి ప్రయత్నిస్తోంది. నోరు బిగపడటంవల్ల ఏమాత్రం సాధ్యంకావటంలేదు.

ఎనిమిదిగంటలైంది. ముసలాయన కొన వూపిరితో వున్నారు. సుందరమ్మ నరసమ్మను దగ్గరగా తీసి కుని ఏడుస్తూనే ఓదార్చుతోంది. ఇంతలో రామంవచ్చాడు. పెల్లిగ్రాం అపల్లెటూరుచేరేసరికి చాల ఆలస్యమయింది. ఆఖరుకు చివర బస్సు దొరికింది.

రామం వరండాలో వున్న మామయ్యగారిపరిస్థితి చూడగానే కొయ్యబారిపోయాడు. పార్వతి అన్నయ్యను చూడగానే వెక్కి వెక్కి ఏడుస్తోంది. రామం అక్కడ కూర్చోలేక మారుమూలకు పోయి చిన్నపిల్లడిలా యేడుస్తున్నాడు, వెంకట్రావు యీ పరిస్థితిచూచి కలకల్లాడాడు. తను ఆప్యాయంగా చూసిన పెద్దకొడుకు పోయేటప్పుడు కూడా కళ్ళు తడిపెట్టలేదాయన. ఆ క్షణంలోనే మామూలుపరిస్థితికి వచ్చి రంగయ్యగారి చెవిదగ్గరగా జరిగి గట్టిగా "రామం వచ్చాడండి!" అన్నాడు.

ఈ మాట మంత్రంలా పనిచేసింది. ముసలాయన కళ్ళు తెరచారు. రామం అటు చూడలేక కళ్ళు రుమాలుతో మూసికొని ఏడుస్తున్నాడు. రామంతో వెంకట్రావు, "నీమీద భ్రాంతే యింతవరకూ ఆ కొన వూపిరిని వుంచింది! ముఖం చూపించు" అని గొణిగాడు.

రామం మామయ్యగారి ముఖం యెదురుగా ముఖంపెట్టాడు. ఆ జీవికి ఒక్క కళ్ళలోనే ప్రాణంవుంది. కళ్ళు చెమ్మగిల్లినట్లున్నాయి. తన కాత్మీయుడైన యిరువురు దగ్గరగా కనిపించటంతోనే ఆ ముఖంలో సంతృప్తికలిగినట్లయింది. అలా చూస్తూనే ప్రాణం విడిచారు.

రామం ఆ భౌతికకాయంమీదపడి తల పట్టుకుని ఏడుస్తున్నాడు. పార్వతి కేకలుపెట్టి ఏడుస్తోంది. నరసమ్మ భర్త పాదాలు పట్టుకుని తల బాదుకుంటోంది. సుందరమ్మ ఏడుస్తూనే, పార్వతిని ప్రక్కకు తీసింది. వెంకట్రావు రామంని ప్రక్కకుతీసి ఆ భౌతిక దేహంపై దుప్పటి కప్పాడు. సుందరమ్మ లేచి దిగువకు వెళ్ళింది. ఆత్మీయులంతా ఘొల్లుమంటున్నారు. సుందరమ్మ ప్రమిదతో దీపం తెచ్చి శవంతలవైపు పెట్టింది.

వచ్చినవాళ్ళు వస్తూనే వున్నారు. భోరున ఏడుస్తున్న రామంను యెవరూ ఆపలేక పోతున్నారు. పార్వతి రెండువిధాల దుఃఖంతో ద్రవించిపోతోంది. ఎల్లవేళలా దివ్యంగా మనసులో పూజించిన ఆ పాదములు చల్లబడినా నరసమ్మ గట్టిగా పట్టుకుని విడువలేక కన్నీరుతో తడుపుతోంది. అక్కడికి వచ్చిన కఠోరహృదయులు కూడ వీళ్ళ దుఃఖాన్ని పంచుకోకుండా వుండలేక పోతున్నారు. జీవితంలో శాంతస్వభావంతో, ఓర్పుతో నేర్పుతో అంతస్తులను యెగబ్రాకిన యీ వ్యక్తి విడిచిపెట్టింది ఆస్థి ఒకటేకాదు - అంతకంటే యెన్నోరెట్లు కలకాలంనిల్చే అభిమానం!

రాత్రి పదకొండుగంటల దగ్గరైంది. ఏడ్చి ఏడ్చి పీనుగుల్లా అయ్యారు పార్వతీ, నరసమ్మ. సుందరమ్మ వారిని ఓదార్చింది. అప్పటికిగాని రామం యీ లోకంలో పడలేదు. చప్పున వెంకట్రావుతో, "భద్రం ఏడీ?" అన్నాడు.

"వచ్చాడు! పొయ్యాడు! ఆ పట్టబ్రువెధవ యింత చేశాడు. మళ్ళీ అలక సాగించాడులే! నడు. ఆ వెధవయింట్లోనే వుంటాడు. బ్రతిమాలి తీసుకరావాలి మరి!" ఇద్దరూ బయలుదేరుతూంటే సుందరమ్మ, "ఈ రాత్రిమీద ఎక్కడికి?" అంది.

రామం, వెంకట్రావు జవాబు చెప్తాడని, మెట్లు దిగుతూంటే, "బావా! కాస్సేపు ఆగి మరీ వెడితే మంచిదని" అక్కడ కూర్చుండిపోయాడు.

★ గోడమీద బొమ్మ ★

19

ప్రొద్దెక్కింది. కాంబు పట్టుకుని మారమ్మ ముందు నడుస్తోంది. వెంట సైకిలు పట్టుకుని రంగయ్యగారి బట్టలకొట్టలో పనివాడు వస్తున్నాడు. దాలమ్మ నట్టిల్లుపేడతో అలుకుతోంది. మారి వంగుని, "ఆ బట్టలకొట్టు బాబు వచ్చాడే దాలీ?" అని ప్రశ్నించింది. దాలెమ్మ లోనుంచే, "నీ కెందుకోలె?"

"ఆబాబు కావాలని ఎవురో వచ్చి నారు?"

"రేతిర రాములని పట్టుకుని ఏవూరో ఎల్లినారు. మూడురోజులు దాక రానని సెప్పినారు!" అలుకుతూనే దాలమ్మ అంది.

సైకిలుతో వచ్చిన మనిషి వెంటనే వెళ్ళిపోయాడు. మారి "బలే బాబులే!"అంది వెటకారంగా.

"నీకా బాబునేం తెలుసునే?"

"రాయే దాలి! సాపని నాది! నీకెందుకు సెప్పాల?" దాలమ్మ తీక్షణంగా చూస్తూ, "నాలిక్కి దుమ్మునేదని—" మారి అర్కిలోఅడ్డి, "ఆఁ—అయినను పెక్కిరే రాత్రుళ్ళు కనిస్టేబుని పంపిస్తాడుగదా! మగాల్లంతా కుక్కలేనే! ఎంగిలాకు మీదనే పడతారు!"

దాలమ్మ కోపం ఆపుకోలేక ఆచేతుల్తోనే గడపలోనికి వచ్చి, "నోరుముయ్యి ముండా! అంతమంచి బాబునే అంటావూ?"

మారి వికటాట్టహాసంచేసింది. "అబ్బబ్బో! ఆ బాబంత మంచోడయితే సెవానికి సచ్చిపోతున్న అయ్యనొదిలిఎల్తాడా?"

దాలమ్మ గబాల్న, "ఏంటే! ఆ బాబుగోరి అయ్యగోర్కి బాగునేదూ?"

"రాతిర సచ్చిపోనాడంట!"

"నీకలా తెలిసిందే?"

"ఆసైకిలుమీద వొచ్చినోడె సెప్పినాడు."

దాలమ్మ విచారంగా, "ఇంతమంచి బాబునికన్న అయ్యముఖంచూసి దండమెడుతునే—అయ్యో!"

"నూడాలంటే ఎల్లకూడదా! ఇక్కడి సారిస్తే ఏం నాబం?"

"అయ్య ఇల్లెక్కడో తెలీదే! మారాములున్నా నూపించేవోడు."

మారి సగర్వంగాచూచి, "నీ కన్నా నాలుగాకు లెక్కువ సదువుకున్నానులే. ఆడిని అన్ని అడక్కుండా నీయింటికి తీసికొచ్చినానా? అందులో మగాడ్ని ఎవుడు నమ్ముతున్నాడు? ఆబాబు యిల్లు గాజులీధిలో వుందట. ఏయింటిదగ్గర జనం మూగి ఏడుస్తున్నారో అక్కడకే ఎల్లు!"

దాలమ్మ చెయ్యి కడుక్కుని అలానే బయలుదేరింది. పల్చని మనిషి, మొక్కజొంచంలావుంది. కేసురు రంగు మాసిన ముడుతలు దిగని బట్ట నడుముకు చుట్టివుంది. ఆపైన నల్లనిగుడ్డ పైటగా వేసుకుంది. చిన్న చప్పిముక్కు, అమాయకమంతా ఆ కళ్ళలో మూర్తీభవించివుంది.

దాలమ్మ వెళ్ళేసరికి బాగానే రొండ రొక్కింది. శవానికి స్నానం చేయిస్తున్నారు. ఘోషలు మిన్నుముడుతున్నాయి. అంతా వీధిగుమ్మం కప్పేశారు. ఆమె చూడటానికి వెళ్ళలేకపోయింది. అడుక్కు



న్న దానికన్న అధ్వాన్నంగా వున్న ఆ వేషంతో ఆ దగ్గరగా కూడ వెళ్ళలేక పోయింది. కొద్దిగా దగ్గరగా వెడుతూంటే చూచినవారందరు తన్ను అసహ్యించుకుంటున్నట్లుగా గమనించింది. ఆ ఏడుపులు వినలేకపోయింది. దాలమ్మ కళ్ళనిండా నీరు నిండాయి. ఆ మాసిన బట్టతోనే కళ్ళు తుడుచుకుని, వెల వెల బారిన ముఖంతో వుక్కిరి బిక్కిరి అవుతోంది.

అలా ఎండలోనే నిలచి అయ్యగారి దర్శనభాగ్యంకోసం ఎదురు చూస్తోంది. చావు బాజా వాగుతోంది. బయటకు ఆ కట్టెను మోసుకువచ్చి, యీకట్టెమీద వేశారు. నరసమ్మ భర్తపాదాలు పట్టుకుని భోరున ఏడుస్తోంది. సుందరమ్మ, రవణమ్మ, బలవంతాన ఆమెను తీసుకపోవడానికి ప్రయత్నిస్తున్నారు. పార్వతి ఏడుస్తూ బయటకు వచ్చింది. రామం అంతవరకూ బయటకు రాలేకపోయాడు. రామంను చూడగానే వెంకట్రావు సుందరమ్మని సౌంజ్ఞచేశాడు. నరసమ్మను బలవంతాన ప్రక్కకు తీశారు. కట్టె లేచింది. కట్టె ముందుగా బాజా నడుస్తోంది. రామం కట్టెముందు నెయ్యేలు, డబ్బుబుట్ట పట్టుకుని ముందునడుస్తున్నాడు. వెంకట్రావు భద్రం వూరువిడచి వెళ్ళిపోయాడని తెలియగానే "కొడుకన్న హెచ్చుగా చూశారు నిన్ను. వాడికా అదృష్టంలేదు. నువ్వే ఆకార్యం జరిపించాల"న్నాడు. అక్కడవున్న పెద్దమనుష్యులంతా అలానే అన్నారు. రామం ముందు నడుస్తూనే యీదుఃఖంతోపాటు దిగులు కూడా చెందుతున్నాడు.

దాలమ్మగోల ఆ గోలలో ఏమూలనో! అయినా ఆమెను చూచేనా రెవరూలేరు. శవానికి చెయ్యెత్తి మొక్కింది. కిష్టయ్య ఒక కొమ్ము కాశాడు. చాలా జనం వెనుక నడుస్తున్నారు. దాలమ్మకూడా కొంత దూరం నడిచి, "అయ్యో! ఇలాంటప్పుడు ఆ బాబు లేడే!" అని విచారించింది. ఇంటి దగ్గర ఎక్కడ కెళ్ళింది చెప్పలేదేమో! చెప్పితే ఆ బాబుని పిలవకండా యీ పెద్ద కొడుకు యీ కార్యం చేసేస్తాడా? రామాన్ని పెద్దకొడుకుగాను, పార్వతిని కూతురిగాను మనసులో వూహించుకుంటూంది. ముసలాయన భౌతిక శరీరాన్ని మరల చూచుటకు మెయిన్ రోడ్డులో ప్రక్కకువచ్చింది. రామం విసరుతున్న నెయ్యిలు, కానులునుండి ఒకకాని ఆమెనె తినపడింది. వెంటనే క్రిందపడిన ఆకానీ తీసి కళ్ళకు అద్దుకుంది. వెనుక పడిన కానులు ఏరుకొనుటకు అడుక్కునే చిన్న పిల్లలు వెళ్తున్నారు. దాలమ్మ రోడ్డు వారను నిల్చుని వెళ్తున్న జనంవేపు చూస్తోంది. కానులకోసం రోడ్డుమీద యుద్ధంచేస్తూ కానులనుయేరుకున్న పిల్లల్లో తన చిన్నకొడుకూ అప్పాడే కలవటం గమనించింది. ఆమె అలానే చూస్తూ నిలబడిపోయింది కాని ముందుకు నడవలేదు.

మళ్ళ వెను వెంటనే గాజులవీధిలోనికి వచ్చి రంగయ్యగారి యింటిదగ్గర నిలబడింది. పైనుంచే లోనగోల, ఓదార్పు మాటలనుకూడ వింటోంది.

"ఎంత అదృష్టవంతులు కాకపోతే మాటాడుతూనే కాలంచేశారు!" ఒక గొంతుక.

"ఆయనకి దేవుడంటే ఎంతభక్తి! పుణ్యాత్ముడు" అని మరోగొంతుక.

ఇంకా ఎన్నో గొంతుకలు, గతించిన వారిని గూర్చి, భార్యను కోడలును వోదారుస్తూ, కలుస్తున్నాయి. ఇంతలో రవణమ్మ వీధిలోనికివచ్చి తన యింటికి వెళ్లిపోతూంటే, దాలమ్మ వెంటబడింది. సవినయంగా "అమ్మా అమ్మా! ఆ భద్రం బాబూ!......"

రవణమ్మ చర్రునలేచి, "అపాపిష్టోడి పేరెత్తక"

దాలమ్మ ఒళ్ళు చచ్చింది. ఈగసురుతో నిశ్చేష్టురాలై రెప్పవెయ్యకండా నిల్చుని, అవిడయింటిలోనికి వెళ్ళి తలుపు వేసికొనేవరకూ చూసింది.

ఇంటికి తిరిగి వచ్చినా మనిషి మనిషిలా లేదు.

ఆవేళ కూలికి ఎక్కడికీ వెళ్లలేదు. తన కోపాన్ని, దుఃఖాన్ని ఇంకొకరితో చెప్పి శాంతించడానికి అదనుదొరకలేదు. రాజన్న తాత చీకటిపడ్డాక కానీ రాలేదు. తాతను చూచినవెంటనే దాలమ్మ బయటకువచ్చి "నూడుతాతా! ఆయమ్మ నాలికుందని నోటికొచ్చినట్లు అనేసింది!"

"ఎవురు. ఎవురమ్మా!" తాత చాల చులకనగా తీసుకున్నాడు.

"అదెవురో! ఎవులైతేనేం? భద్రం బాబుని పాపిష్టోడనటానికి ఆ యమ్మకి నోరెలా గొచ్చిందో!" దాలమ్మ గొంతుక దిగులుతో కప్పబడింది. తాత వుట్టిలో కుండని తీస్తూ, "ఆ అన్న అమ్మ ఎవురే?"

"మన బాబుగారి అయ్యగోరు సచ్చిపోనారు. ఎల్లి నూసొచ్చినాను. ఆ పారుగమ్మ అన్నాది—గట్టిగా అనేసి పోదును మళ్ళా ఆగినాను." ముసలాడు అక్కడే ముక్కు చీదుకొని"

"వద్దమ్మా వద్దు. పేదాళ్ళ కోపంపెదాలకి సేటు. నోరుంటే యీపు కాస్తాది! అవును గానీ ఆ యమ్మ ఏంసేకపోతే వూరికే అంటాదా?"

ముసలాడు ప్రొద్దున్న కాచిన గంజి త్రాగటానికి కూర్చున్నాడు. దాలమ్మ ముఖంచిట్లించుకుని, "ఎల్లు తాతా! అంత మంచిబాబు లోకంలో లేనేలేడు—నీకేం తెలుసు..."దాలమ్మ గొంతుక పట్టేసింది.

తాత వేసికున్న చింకి దలసరి బనీను మీద, "పద్మరాజుగారి ధర్మం" అని పెద్ద నల్ల అక్షరాలతో వుంది. కొద్దిగా చలి వేస్తోంది. క్షోభపడుతున్న దాలితో హితోపదేశం చేస్తున్నట్లు అన్నాడు.

"నూడమ్మా దాలీ! ఏపాపం పున్నెం నేకపోతే ఒకరిమీద ఒకరు వూరికే అనరు. నీకు తెలీదమ్మా - ఎందరు సెప్పినా యినానుకాదు. నా నంటే దానికి మా సెడ్డ ఎర్రిగా వుండేది—" ముసలాడి ధాటి గొంతుక స్వీయచరిత్రతో తగ్గిపోతూ, చివరకు, "అది ఆ రంకు మొగుడితో పారిపోయేదాకా నమ్మినానుకాదు - అదే వుంటే నాకీ గతెందుకు? అంతా రాత కాకపోతే?"

దాలమ్మ మౌనంగా తాత వేపు చూసింది. గంజి త్రాగుతున్న తాత ఆగి, ఆచీపి కళ్లతో శూన్యం వేపు చూస్తున్నట్లుంది. ముసలాడు ఆ నిమిషంలోనే పట్టుబ్రకు చుట్టిన కాషాయరంగు చిన్న గుడ్డపీలికతో మూతి తుడుచుకొని, మనసు మళ్లించటానికి మళ్ళ ఊర్ధ్వకంఠంతో మొదలెపెట్టాడు.

"సింహాద్రి రప్పన్న దేముడా!
నీకు జయము జయము దేముడా!
బక్తులిని పాలించేదేముడా
బలే మంచి తండ్రివయ్యా నీవు దేముడా!"

దాలమ్మ చిన్నపిల్ల గోలపెడుతూంటే ముసలాడు అందుకున్నాడు. "తియ్యమ్మా తియ్యి! ఎడపిల్ల ఏడుపు పిల్లరుపు యింటికి మంచిదికాదని తెలిసి నోరు సెప్తారు!"

దాలమ్మ పిల్లని తీసికొని ఓదార్చుతూనే మనసులో చుట్టుకుంటోంది. తాత మొద్దు ముక్కు నులుపుకుంటూ చేతకర్ర పట్టుకుని యింటి కెదురుగా కాలవఒడ్డున కూర్చుని అన్నాడు.

"ఎల్లి ఆపిల్లలకి గంజో గడుగో పొయ్యి! యీసారించుకు కూకుంటావా?"

దాలమ్మ మాట్లాడలేదు. పిల్లను ప్రక్కనే నేలను వేసింది. ముడుకులమీద తలవాల్చి కూర్చుంది. ముసలాడు మళ్లీ సహజమైన పెద్ద గొంతుకతో, "యిలా యిసారించి కూకుంటే అపాపిష్టోడు మంచోడైపోతాడా? సిన్న పిల్లలాగ ఏంటేదాలీ?"

(43-వ పేజీ చూడండి)

పసివాడు

"సరూ! త్వరలోనే నీ పెళ్ళి అని విన్నాను."

"మా అమ్మ తొందర. వస్తున్నారు. వెళుతున్నారు."

"అన్నిటికీ వంకలు పెడుతున్నావుట. ఏం కోరికలో నాతో అన్నా చెప్పు మరి. ఎలాటివాడు కావాలి?"

"చాల్లే సత్యవతీ; అమ్మ అడగమన్నదా నిన్ను?"

"పోనీ గానీ, నా మనసులో కోరికలు చెప్పనా? ఆస్తి, అందం, అన్నీ అలా ఉంచి, నా సంగతేతప్ప ఇంక ఏ సంగతీ ఆలోచించనివాడు నాకు రావాలని ఉంది. ఏమయిపోతానో మరి. నాకూ సంబంధాలు చూస్తున్నారు మావాళ్ళు."

"నీ కోరికలు బాగున్నాయి. అవన్నీ కలలు, గాలిమేడలు."

"అలాటి వాళ్ళు ఉండరనా?"

"ఎక్కడో నూటికి ఒకరు ఉన్నారో లేదో నాకూ నీలాగే ఉంటుంది. కాని సాధ్యంగాని గాలిమేడలు అంతే. బాధలు పెట్టకండా ఉంటే అంతే చాలు బాబూ."

"అంతేలే కాని ... సరూ ... దేవుడు దయతలిస్తే అనుకున్నట్లు జరగకూడదా అని పిస్తూ ఉంటుంది.

"ఏవిటే అమ్మాయి. యింకా అలానే ఉన్నావు సత్యవతీ! దాన్ని కాస్త ముస్తాబు చెయ్యమ్మా నేచెబితే కస్సుమంటుంది. వస్తున్నారేమో.

"పిన్నీ ఎవరొవస్తున్నదీ పెళ్ళివారా? నేముస్తాబయే వచ్చాగా నన్నే చూపించూ"

"అవునమ్మా" అంటూ ఇద్దరూ విరగబడి నవ్వటం చూసీ.


"సరూ, నవ్వులు చాలించి పైకివెళ్ళు" అన్నాడు కోపంగా వెంకటరావు.

పెళ్ళివారు బండీ దిగటంచూసి తులశమ్మ వెంకటరావు తొందరగా పనివాళ్ళకి పనులు పురమాయించి ఎదురుగా వెళ్ళి పిలుచుకు వచ్చారు.

పెళ్ళికొడుకు కుర్చీమీదా, ఆ వ వాళ్ళంతా తివాసీపైనా కూచున్నారు. తులశమ్మ లేని నవ్వు తెచ్చుకుని ఆ మాటా ఈ మాటా మాట్లాడుతూ ఉండగా" సరూని పిలు అన్నాడు వెంకటరావు, అల్లుడి అర్హత అతనిలో పరీక్షగా చూస్తూ. సత్యవతి సరూని పిలుచుకువచ్చి తులశమ్మ పెన కాల కూచుంది. సరోజ నిలబడటంచూసి పిల్ల ఎవరా అన్నట్లు ఇద్దర్నీ పరీక్షగా చూసింది పెళ్ళికొడుకు తల్లి.

"కూచో అమ్మాయి. ఇదే మా సరోజ, ఆ పిల్ల దీనితోటి చదువుతూ ఉంది. ఈ ఏటితో బి.ఏ. అయిపోవాలి మరి." అంటూ అనవసరంగా నవ్వుతూ పెళ్ళికొడుకుని చూసింది.

"రెండేళ్ళనించీ పిల్లని చూస్తునే ఉన్నాను మావాడికి నచ్చిన పిల్ల కనపడింది కాదు" అన్న మాటలువిని తులశమ్మ నేల చూస్తూ ఆలోచనగా ఉండి పోయింది.



"ఏవండోయి పెళ్ళికొడుకుగారూ! మా సరూ నచ్చకపోతే ఇక్కడే చెప్పేసి వెళ్ళండి." అన్నది సత్యవతి. అంతా నవ్వారు. సరోజమాత్రం కోపగించుకుని ముఖం అదోలాపెట్టి వచ్చిన అబ్బాయిని పరీక్షగాచూసి పైకి వెళ్ళిపోయింది.

* * *

అనుకున్న లగ్నానికి అతివైభవంగా సరూకి పెళ్ళి జరిగింది. పిల్ల, పిల్లవాడు చిలకా గోరింకల్లా ఉన్నారన్నారు అందరూను. సరూమెళ్ళో అత్తవారు పెట్టిన నగలని పరీక్షచేస్తూ "అదృష్టవంతురాలివి సరూ" అన్న సత్యవతి మాటలకి "నేను మాత్రం అదృష్టవంతుణ్ణికాదా సత్యవతీ" అంటూ గదిగుమ్మం లోపలికి వచ్చాడు ప్రసాదరావు.

సరూ అత్తవారింటివచ్చి మూడు నెలలయింది. మరిది రామంకీ మరదలు శారదకీ వదినగారంటే ఎంతో అభిమానం, గౌరవము, ఆఇంట్లో అందరికీ సరూ ప్రేమ పాత్రురాలయి నవ్వుతూ లక్ష్మిలా మసలు తూంది. ప్రసాదరావుకి సరూ అంటే అమిత ప్రేమ. ఆ రోజు ఆఫీసునించి ఇంట్లోకి వస్తూఉండగా తోటలో ఆడు కుంటూన్న శారద పరుగుపరువచ్చి "అన్నయ్యా, ఆ పొట్లం నాకు ఇవ్వవూ" అంటూ చేతిలోని పొట్లంలాక్కుని వెళ్ళి పోయింది. హాల్లో తల్లి ఎదురుపడి "శంకరం మావయ్యకి సుస్తీగా ఉన్నదని కబురు వచ్చింది." అన్నది బెంగపడుతూ.

"ఏం సుస్తీ, మొన్ననే ఉత్తరం వ్రాశాడు"

ఏవిటో పెద్దవాడయాడు. మన్ని రమ్మని కబురుపంపాడు. రాత్రి ప్రయాణానికి అన్నీ ఏర్పాట్లుచేస్తున్నా. వస్తున్నావా?"

"రానూ మరి, రెండు రోజులు ఆఫీసు లేదు కూడాను"

కాస్తముందరగా వెళితే దోవలో పళ్ళు అవీ తీసుకుందాం! అంటూన్న తల్లి మాటలకి తలతిప్పుతూ మేడమెట్లు ఎక్కబోతూ ఉండగా—

"చూడు అన్నయ్యా! భద్రం ఎలా కొట్టాడోను" అంటూ అన్నగారి చేతుల్లో తలదాచుకున్నాడు. కన్నీళ్ళతో వచ్చిన రామూన్ని దగ్గరగా తీసుకుని, "ఏంచేశావు. ఎందుకు కొట్టాడు. చూడు అమ్మా దవడ ఎలా వాచిందో కందిపోయింది"అన్నాడు.

"నా గాలిపటం లాక్కున్నాడు. వద్దంటూ ఉంటే చింపిపారేశాడు. అన్నయ్యతో చెప్తాను అనగానే కొట్టి పారి పోయాడు"

"వాళ్ళతో ఆటలకి వెళ్ళకు. ఇందా? గాలిపటం కొనుక్కుని ఇక్కడే ఆడుకో" అంటూ తమ్ముణ్ని సమాధానపరచి పంపేసి పైకి వెళ్ళాడు. నవ్వుతూ ఎదురుగా వచ్చే సరూ ఆ రోజు కనపడక పోయేసరికి సిగరెట్టు వెలిగించి పత్రిక తీసి కుర్చీలో కూచున్నాడు, కారణం ఏమయిఉంటుందా అనుకుంటూ. ఇంతలో గాజుల చప్పుడుకి తలఎత్తి చూశాడు కాఫీబల్లమీద పెట్టివెళి పోతున్న సరూని ఆపి "ఎందుకు అలా ఉన్నావు? ఒంట్లో బాగాలేదా?" అన్నాడు. సరూ ముఖం ఎర్రబడి ఉంది. కన్నీరు ఆగకుండా ప్రవహిస్తూంది. ప్రసాదరావు ఇదిచూసి ఖంగారుపడుతూ ఎన్ని ప్రశ్నలువేసినా ఆమె జవాబివ్వక పోతే అమ్మని పిలుస్తానని చెప్పేశాడు. కారణం కనపడదు; సరూ కన్నీళ్ళు ఆగడం



ఇంతలో గాజులచప్పుడుకి తలఎత్తి చూశాడు. కాఫీ బల్లమీద పెట్టి వెళిపోతున్న సరూని ఆపి "ఎందుకు అలా ఉన్నావు? ఒంట్లో బాగాలేదా?" అన్నాడు.

లేదు. "చెప్పవా సరూ? నేనే నీకేమయినా కష్టంకలిగించానా?" అంటూ గడ్డంపైకి ఎత్తి కళ్ళల్లోకి చూశాడు.

"ఇంత ఆలస్యంగా పైకివస్తే నేను భరించలేను. వెయ్యి కళ్ళతో మీకోసరం కాచుకునిఉన్న నన్ను మరిచిపోతున్నారు." అన్నదిఏడుస్తూ.

"అరె! ఇంతకీ ఇదాసంగతి శారద, రామం, అమ్మ, ముగ్గురూ ఒక్కసారిగా కనపడ్డారు. కాస్త ఆలస్యం అయింది అంతే పిచ్చిదానా! దీనికి ఇంత ఏడుపా? ఇంక మీద నిన్ను చూసిగాని వెళ్ళను. సరేనా?"

"సరూ! ప్రసాదు బట్టలు తీసిపెట్టు. పెట్టెపైకి పంపుతున్నాను" అంటూ అత్తగారు రావటంచూసి సరూ గోడవైపుకి తిరిగి ముఖం తుడుచుకుంది.

"మావయ్య సంగతి ఇంకా నేచెప్పనే లేదూ. సరూ; 8 గం. రైలుకి అమ్మ నేనూ వెళుతున్నాం" సరూకూడా వస్తే అమ్మ."

"పోనిద్దూ అదెందుకూ; సరూ వస్తే రాజం శారదా వస్తారు. అదీగాక అక్కడ దానికి ఏం బాగుండదు"

"నువ్వు పదమ్మ వస్తున్నాను" ఆమాటల అర్థం తల్లి ఇట్టే గ్రహించి కిందికి వెళ్ళిపోయింది. ఊరుకివెళ్ళి తీరాలన్న మాటవిని సరూ తనుకూడా వచ్చితీరాలన్నది. ఏమయినా సరే కనురెప్ప పాటు కాలం వదిలి ఉండలేనన్నది. ఇంటిల్లు పాదీ బయలుదేరారు.

"మరీ చిత్రం సరూ! రెండు రోజుల పాటువదిలి ఉండలేవా పిచ్చిదానా? అక్కడికి వస్తున్నావుకాని ఇద్దరూ ఇలా కూచోడానికి కూడా వీలుకాదు. బోలెడు బలగం. వాడిని నిమిషం వదలరు" అన్నది నవ్వుతూ అత్తగారు.

ఊరినించి వచ్చారేగాని సరూ మాత్రం మామూలుగా లేకపోయే సరికి అత్తగారు ఆలోచనలో పడ్డది. రామం, శారద వదిన్ని పలకరించటానికి భయపడుతూ దూరంగా ఉండిపోయారు.

ముభావంగా ఉన్న సరూని చూసి

★ పనివాడు ★

నవ్వుతూ "ఎప్పుడూ నీతోనే ఉండలేదని ఇంతకోపం అయితే ఎలాగ సరూ! కథల లోలాగా, సినిమాలలోలా ఇద్దరం ఎదురుగా కూచోటానికి సాధ్యమా చెప్పు? ఏదీ, మీ ఊరికి పోదాంపద; మీవాళ్ళు ఎవ్వరితో పలక్కుండా నాతోనే కూచుంటావేమో చూస్తాను."

"నేను వెళితేకదా మీరు రావటానికి;" అన్నది సరోజ అమిత కోపంతో.

"అందుకేనా మీవాళ్ళెంత పిలిచినా పండక్కికూడా వెళ్ళంది. పద, నేనూ వస్తాను, ఒక్క సత్యవతి కనపడితే చాలు నా సంగతే మరిచిపోతావు. అవునా?"

"మిమ్మల్ని మరిచిపోయి తిరగాలని ఉన్నాదా! అబ్బ; ఏం కోరికలండీ. మీ మనస్సు రాయి."

"ఇంత పిచ్చిదానివయితే ఎలా సరూ? నాకు ఎన్ని పనులు. బోలెడు బంధువులు. ఇవన్నీ వదిలి నీతోనే కూచొని ఉండగలనా చెప్పు సరూ?" అంటూ సరోజని లాలిస్తూ, ఊరిలో తిరిగిన దానికీ సరూతో ఉండని దానికీ బతిమాలుకుని కోపం పోగొట్టేసరికి బ్రహ్మాండమయింది ప్రసాదుకి.

"మీరు నన్ను ఏమన్నా అనండి. ఆఫీసు నించి మీరు వచ్చేవరకూ కాలంగడపగలను అంతే. ఆపైన మీరు నాకళ్ళ ఎదురుగా కనపడక పోతే ఏమయిపోతానో నాకే తెలియదు. మీరే నన్నిలా చేశారు. అదిగో ఆ పత్రిక అలా పారెయ్యండి."

"అయ్యో పిచ్చిదానా? పత్రికవంక చూడకూడదా! పోనీ నువ్వు చదువు, నేవింటాను, ప్రపంచంలోని అన్ని సంగతులూ తెలుసుకోవాలి. ఈ పేజీ చదువు" అంటూ సరోజచేతికి పత్రిక అందించి నవ్వుకున్నాడు.

"అన్నయ్యా! అమ్మపిలుస్తూంది."

"వస్తున్నా" అని లేవబోయేసరికి సరోజ ఆపేసింది.

"ఎందుకో అడుగు శారదా."

"ఎవరో మన ఊరినించి వచ్చారట" అంటూ శారద వెళ్ళిపోయింది.

"ఊహూ... మీ ఊరువాళ్ళే అయితే కొన్ని ఘంటలదాకా రారు. వెళితే ఒప్పుకోను."

"వెళ్ళకండా! వాళ్ళేమనుకుంటారు? కొంచెమైనా జ్ఞానం ఉందా నీకు? ఇంటికొడలివివచ్చి మర్యాదచెయ్యాలి" అంటూ తొందరగాలేచి ప్రసాదు వెళ్ళబోతూ ఉండగా, సరోజ చిన్నబుచ్చుకుని తలుపు మూల నిలబడిపోయింది.

"ఏంరా; ప్రసాదం" అంటూ తల్లి మళ్ళి పిలవగానే సరోజ జడలాగి ప్రసాదు వెళ్ళిపోయాడు.

* * *

"ఏం సరూ; ఇంత పరధ్యాన్నంగా ఉన్నావు. నన్ను కూడా మరిపించిన నీ మనస్సులోని సంగతి చెప్తావా లేదా? అమ్మదొంగా; ఇదంతా నన్ను పరీక్షించటానికి కాదుకదా." అంటూ కూచున్న సరోజని పరుపుమీదికి తోసివేసి పరీక్షగా చూసి నవ్వాడు ప్రసాదు."

"మావాళ్ళని చూడాలని ఉంది ఊరికి వెళుతున్నా." అన్నది పక్కమీద నించి లేస్తూ.

"ఓస్, ఇదొక బెదిరింపు. నేను రాకుండా నే వెళుతున్నావా?"

"ఆ" అన్నది దిండ్లుసరిచేస్తూ తలతిప్పి.

"ఏదీ ఇటుచూడు, నిజం నీకళ్ళల్లో తెలిసిపోతుంది" అంటూ సరోజముఖం తన వైపుకు తిప్పుకున్నాడు. సరూ అతన్ని తిన్నగా చూడలేక భుజంమీద తల ఆనించి "మీరు రాకండా నే వెళ్ళను" అన్నది మెల్లిగా. ప్రసాదు నవ్వుకుంటూ తలలోని పువ్వులు సర్దాడు.

"అబ్బాయి! కాము వచ్చాడురా" అని తల్లి కేక వేసేసరికి.

"ఎప్పుడూ" అంటూ కిందికి పరుగెత్తాడు ప్రసాదు.

"ఏంరా. ఇలా ఊడిపడ్డావు?"

"నా ఉత్తరం అందలేదా! అందీ మరిచినట్టుగా నటిస్తున్నావా?"

"చాల్లేరా: అమ్మా! ఇవ్వటం మరిచిపోయావా?"

"వదినదగ్గరఉంది అన్నయ్యా! నేనే ఒక ఉత్తరం ఇచ్చాను" అంటూ కాము అందిచ్చిన పొట్లాన్ని నవ్వుతూ తీసుకుంది శారద. ప్రసాదు చేతులు నలుపుకుంటూ పైకిచూసి "సరూ! సరూ! శారదా వదిన్ని పిలుచుకురా" అంటూ స్నేహితులిద్దరూ కబుర్లలో పడిపోయారు.

"అన్నయ్యా! వదిన నిన్నే రమ్మంటూంది"

"రారా! పైకి పోదాం"

కామేశంతో గదిలోకి వచ్చి "సరూ! ఇడుగో కామేశం. మేం ఇద్దరం ఒక్కటిగా చదువుకున్నాం. ఒక్కసారి విడిపోయాం. ఆ విడిపోవటంతో తలోమూల. ఇతను డాక్టరుగారు, ఎవరిని అనుకున్నావో మరి. ఈవిడగారు నా ధర్మపత్ని పేరు సరోజ బి. ఏ." అంటూ నవ్వుకుంటూ మళ్ళీ కబుర్లల్లో పడ్డారు.

"కాఫీ చల్లారిపోతూంది"అన్నదిసరోజ. వాళ్ళు వినిపించుకోలేదు. మళ్ళీ చెప్పింది. తిరిగన్నా చూడలేదు. సరోజ కోపంతో పక్కపాడిడబ్బా విసురుగా బల్లమీదపెట్టి వెళ్ళిపోయింది.

* * *

"వదినా? అన్నయ్య సినిమాకి రమ్మంటున్నాడు"

"రానని చెప్పు" అన్నది అమితకోపం సరోజ, జడరిబ్బను బిగిస్తూను. శారద మళ్ళి వచ్చి "అమ్మా! నేను వెళుతున్నానే, వదిన రానంది" అంటూ పట్టుపావడాతో ముస్తాబయి పరుగెత్తి వెళ్ళిపోయింది. తోటలోకి వెళ్ళి ఎండిన మల్లెచెట్టు ఆకులు విదిలిస్తూ

గాలిచప్పుడుకి ఎక్కడవింకదిలినా ప్రసాదు తనకోసం వస్తున్నాడని అటూ ఇటూ కలియ చూసింది సరోజ.

స్నేహితులు సినీమానించివచ్చి భోజనాలు ముగించి లేచారు.

"అమ్మా! సరూ నిద్రపోతూందా?"

"అవునురా. వళ్ళు బాగాలేదని అన్నం కూడా తినకండా పైనే పడుకుంది. ఇందఈపాలు దానికి ఉయ్యి వేడిగా ఉంటేనే గాని తాగదు. తీసుకెళ్ళు!!

"అంటూ తల్లి అందించిన గ్లాసు తీసుకుని "వస్తారా" అంటూ పైకి వెళ్ళాడు.

దీపంకూడా లేని చీకటిగదిలో ముసుగు బిగించి పడుకుని ఉంది సరోజ. నిద్రలో లేదని తెలుసుకుని దీపంవేసి ముసుగులాగి ముఖం తన వైపుకు తిప్పుకుని నవ్వాడు ప్రసాదు.

"అన్నం ఎందుకు మానావు: నామీద కోంవస్తే అన్నం ఏం చేసింది! అబ్బ! ఎంతకోపం. నీ గడ్డం చూస్తేనే తెలుస్తోంది. పూర్వం సత్యభామ ఇలాగే అలిగిందేమో. ఏదీ నీ కృష్ణుణ్ణి శిక్షించు.........సరూ: ఇవిగోపాలు, అమ్మ వెంటనే తాగెయ్యమని చెప్పింది. అయిదేళ్ళకి కనపడ్డాడు కాము. నీకు సత్యవతి ఎంతో నాకు ఇతనూ అంతే"

"చాల్లెండి. నేను ఉన్నానని ఇప్పుడు జ్ఞాపకం వచ్చానా: నాకు ఏ స్నేహితులూ ఎవ్వరూ లేరు, ఆమాట మాత్రం అనవద్దు. మీఇష్టం వచ్చినట్లు తిరగండి, నాజోలికి రావద్దు"

"రమ్మంటే రానన్నావు. అతని భార్య వస్తోంది. చూడు మరి ఎలాకలిసిఉంటుందో. అతనితో అన్నిచోట్లకీ వెళుతుంది. చదువుకొని చాద స్తపుది కూడాను. నువ్వు ఆవిడ దగ్గిర నేర్చుకోవాలి"

"మీమాటలు చాలు. నా బదులుకూడా మీకే నేర్చుకుని వాళ్ళతో తిరగండి. వెళ్లండి"

"ఎక్కడికి వెళ్ళనూ?" అంటూ ఒకటే నవ్వుతూ సరూని సమాధానపరచి నవ్వించి పాలగ్లాసు అందించాడు.

"నిజంగా మాట తప్పరాదు. ఇంక ఒప్పుకోను" అంటూ సరోజ ఆనందంతో అంతా మరిచిపోయింది.

ఆ రోజు ఉదయం బండీ ఆగగానే ప్రసాదు తల్లి ఎదురుగావెళ్ళి పంకజమ్మని పిలుచుకు వచ్చింది. హాల్లో అంతా కూమన్నాక సరూని పిలుచుకువచ్చి స్నేహితుడి భార్యకి పరిచయం చేశాడు. పంకజమ్మ సరూతో చాలా కలిసి మెలిసి తిరిగి రెండు రోజులయాక వాళ్ళబంగళాకి వెళ్లిపోయింది. వాళ్లూ అటు వెళ్ళగానే వాగ్దానాలుజ్ఞాపకం చేసి ఈసారి చాల కఠినంగా శాసించింది సరోజభర్తని. ఆఫీసునించి తిన్నగా ఇంటికి రావటం ముఖ్యం. ఎక్కడికే వెళ్ళనని మాట ఇచ్చి, మాటప్రకారం నడుస్తూ వచ్చాడు ప్రసాదు.

ఒకరోజు రాత్రి 10 అయినా ప్రసాదు రాలేదు. సరోజ గాభరాతో అత్తగారిని లేపిఅడిగింది. ఆవిడ బద్ధకంగా "ఆ. కామూకి రాత్రిడ్యూటీఅయితే వెళ్లాడేమో" అన్నది నెమ్మదిగా. పైకి వెళ్ళి సరూ తెల్లవార్లూ కళ్లు అప్పగించి అటూఇటూచూస్తూ కాలం గడిపింది. తెల్లవారి ప్రసాదు రావటంచూసి ముడుచుకుని పడుకుంది.

"సరూ! ఆఫీసు మేనేజరుకి చాల జబ్బు చేసి ఆస్పత్రీలో చేరాడు. రాత్రంతా నేనూ, కాము అలా కూచుండి పోయాము" అంటూ కోటు కుర్చీమీద విసిరి, "కాస్త వేడి కాఫీ తెద్దూ! మళ్ళీ వెళ్ళిపోవాలి"

ఆమాటలు విని సరూ మంచంమీద కాళ్లు జాపుకుని కూచుని "ఊళ్ళో ఎవరికి ఏం వచ్చినా మీ నెత్తినే వేసుకుని తిరుగు

(42–వ పేజీ చూడండి)

★ # భిన్న స్వరాలు ★

(గే య నా టి క)

★

శ్రీ సి. నారాయణరెడ్డి

లో కం

జీవన సంధ్యాగీతం
భిన్న స్వర సంకేతం.
కాటుకక్రమ్మింగిన కారుమబ్బులో
వెలుగు నురుగుపారాడూ
పాలవన్నె కెంపా పథాలలో
నీలినీడ నడయాడూ
కామినీదృగంతాలు స్వర్గలో
కాలమాట మరపించు
పేదవాని కన్నీటిమంటలో
రాతిగుండె ద్రవియించు.
జీవనసంధ్యాగీతం
భిన్న స్వర సంకేతం.

క ళా జీ వి

ఇన్నాళ్ళు పొంగి నా యీ కళాపాత్ర
ఏనాడు క్రుంగునో యేమొ;
ఇన్నాళ్ళుసాగినా యీ జీవయాత్ర
ఏనాడు ముగియునో యేమొ;
వలపుటందెల మంద్రరావం
హృదయగీతులలో నదించీ
తలపు సందెల సాంద్రరాగం
బ్రదుకు లోతులలో నటించీ
నిద్రితానందా నిలమ్ముల నూచునో
అమృతమయ మందారకరముల సాచునో;

ప్ర ణ యి ని

ఓ-ఓహో—(కావ్యరాగాలాపన)

క ళా జీ వి

(తన్మయత్వంలో వినిపించుకోకుండా)
ప్రాగ్దిశారోచిస్ తటమ్మున
ప్రాకలేని తమస్సులెన్నో
ప్రళయరాత్రి ప్రాంగణమ్మున
పలుకలేని ఉషస్సులెన్నో...
పలుకలేని ఉషస్సులెన్నో—

ప్ర ణ యి ని

ఓ-ఓహో—
మధువు పొంగేవయో
మాధురుల విడనాడి
నవకళా స్వప్న సుం
దర జగమ్ముల వీడి
వెర్రిగా తిరుగాడు
ఓకళా జీవీ!
ఏకాకివై ఏమి
సాధింతువోయీ!

క ళా జీ వి

నా ఊహా తంత్రికా
నాదాలలో మ్రోసి;
నామధుర భావనా
నాట్యాలగం తేసి;
నాతన్మయ సమాధి
కేతెంచి రెవరో?
నాదృగంచల వీధి
లో దరిసి రెవరో?

ప్ర ణ యి ని

ఎవరో అను సందేహం
చవుకళింప నేలా?
ఏతెంచెను నిన్ను వలచి
శీతాంశుకపోల—
రావోయీ-రావోయీ!
రావోయి కళాజీవీ!
వేచియుండె నీకొరకై
వేయికనులతో భావి

క ళా జీ వి

నాకళా తపోడోలిక
లేకాంతములో సాగును
నాకళారవళో ఘంటిక
లేకాంతములో మ్రోగును

ప్ర ణ యి ని

ఏకాంతములోన కళా
రేఖ విరియదోయీ!
ఏకాంతములో జీవన
నౌక నడవదోయీ!
తాను వలచు భామినితో
తరుణకళా రూపిణితో
తలపుల పలికించేవె
న్నెల తీవియలూగి
వలపుల మొలిపించే పూ
వులదారుల సాగి
చేయిచేయి కలుపుకొని
మనసు మనసు తెలుపుకొని
తీరని స్వప్నాల జూచి
తీయని స్వర్గాల తూచి
సుఖపడుమో కళాధునీ;
చూడుమిదో ప్రేమరాణి

క ళా జీ వి

ఔనా—
ప్రేయసియే నాదు కళా
ధ్యేయమాట నిజమౌనా
వలపు పాదులోన బ్రతుకు
ఫలియించుట నిజమేనా

ప్ర ణ యి ని

ఔనోయీ...
నిజమేనోయీ...
బ్రతికిన రెన్నాళ్ళు వ్యథా
భారమ్ముల దించీ
గాఢ పరిష్వంగ మృదుసు
ఖాల మేనుమరచీ
జీవితం వసంతముగా
భావించుము రసికా?
నా ప్రేమ మరందంలో
నడుపు హృదయనౌకా

క ళా జీ వి

నాభావి జీవనా
నందాల మొలకా!
నాకనుల వెలేటి
నవదీపకళికా!
నీ విలోకనవాహి
నీతరంగాలలో
కనులార గాంతుమో
మానజీవ లాస్యాల!
నీ దరస్మిత వల్ల
కీ నిక్వణాలలో
ఆలింతు నానా క
ళాలలిత భాష్యాల.
చేర్చుకోవే నీదు
చిన్నారి యెదలోన
మలచుకోవే నీదు
వలపు కౌగిటలోన

అనాథ

ఓ కళామయా!
ఓకళామయా!
ప్రేయసి వెంబడి
వెళుతున్నావా!
మమ్మ రీతిగ
మను మన్నావా!
పవలురేలూ
పరిశ్రమించీ
పచ్చని బంగరు
పైరుల పెంచీ
ప్రపంచవాసుల
పొట్టలు నింపే
అనాథజీవుల
మాటే మరచీ
వినోదాలలో
విలాసాలలో
విహరిస్తానని
వెళుతున్నావా
మమ్మ రీతిగ
మనుమన్నావా

కళాజీవి

గుండియలో సం
క్షోభం రేపే
నిండు మనసు నే
నిలువున ఆపే
కానని వేదన
కనుపించె నదో!
దీనాలాపన
వినిపించెనదో!

ప్రణయిని

కూటికోసమై
'గోడు'న అరచే
కూళలతో మన
కేమి పని—
చీకూ చింతలు
చేరగ జాలని
నాకమ్మే మన
ప్రేమవని—

అనాథ

ఎవరి నెత్తురులను మ్రింగి
జవ పెంచితి రయ్యా
ఎవరివల్ల మీలో యీ
వయసు పొరలెనయ్యా
మారెక్కలు ఆడువరకె
యీ రమ్య విహారం
మా ప్రాణా లుండువరకె
మీ ప్రేమ కలాపం
పీడిత ప్రజామూర్తుల
విస్మరించినారా
చివికిపోవు అన్నార్తుల
చేరదీయ లేరా

ప్రణయిని

వెర్రికేకలను వింటూ
విస్తు పోతివేల ప్రియా?
ప్రణయ విలాసాలమాట
మరిచావ? కళానిలయా!

అనాథ

ప్రణయమ్మే నీ జీవిత
పరమావధి కాదుసుమా!
క్షణిక సుఖం నీకళా
సర్వస్వం కాదుసుమా?
శ్రమజీవుల మోడు బ్రతుకు
లను చిత్రించిన్నావే
నిరుపేదల కన్నీటికి
విలువల తెలిపిన్నావే
నీకళ కేర్పడు సౌమ్యత
నిల్పును నీ ప్రత్యేకత

ప్రణయిని

ప్రణయ విలాసాలమాట
మరిచావ? కళానిలయా!

అనాథ

ప్రణయమ్మే నీ జీవిత
పరమావధి కాదుసుమా!

కళాజీవి

ఆలింపగలేను నీ మ
హార్తినో అనాథ!
అవగాహనమయ్యెను నీ
గాయపడిన గాథ—
'ప్రేయసి' యువభావాలకు
'హాయి'ని కల్పించూ
'శ్రామికు'డో జగజగాల
క్షామాలనణంచూ
అల్పకామినీ సుఖాల
ఆశించగలేను
నీ స్మృతిలో కళాశ్రీల
నివేదింతు నేను—

లోకం

జీవన సంధ్యాగీతం
భిన్నస్వర సంకేతం
కాటుక మ్రింగిన కారుమబ్బులో
వెలుగునురుగు పారాడూ
పాలవెన్నె కంపాపథాలలో
నీలినీడ కడయాడూ
కామినీ నృగంతాలు స్వర్గలో
కాలమాట మరపించూ
పేదవాని కన్నీటి మంటలో
రాతిగుండె స్రవియించు

★



విజ్ఞాన వీధులు

"డాక్టర్"




102. సిమ్మెంటు బలహీనత

పదుల ఆనకట్టలూ, న్యూయార్కులాంటి పట్టణాలలోని నూరంతస్థుల సౌధాలూ, ఫ్యాక్టరీగొట్టాలూ, శత్రునౌకలమీద గుండ్ల వర్షము కురిపించడానికని కట్టుకునే శతఘ్ని కుటీరాలూ (*Pill - boxes*) సిమెంటు కాంక్రీటుతో కట్టారు. ఒత్తిడి శక్తిని ఎంత శక్తినేనా తట్టుకోగలదు గట్టిపడిన సిమెంటు. కనక బ్రహ్మాండమైన నదీ ప్రవాహపు టొత్తిడీ, పై అంతస్థులు మొదటి అంతస్థు మీద నొక్కే ఒత్తిడీ, ఫిరంగుండు తాకిడీ, వీటన్నిటికీ తట్టుకుంటుంది సిమెంటు.

అయితే, సిమెంటు సాగదీతకి తట్టుకో లేదు. ఫక్కుమని విరిగిపోతుంది. ఇళ్ళల్లో డాబాల్ని నిలపడానికి అడ్డదూలాలుగా కేవలము సిమెంటు కాంక్రీటు దూలాన్నే వేస్తే అపాయము నిశ్చయము. ఒక చీపురు కట్టని రెండు చేతులతోనూ పట్టుకుని



బొమ్మలోలాగ వంచామనుకోండి. అప్పుడు 'టత' వైపున్న చీపురుపుల్లలు సాగుతాయీ, 'కచ' దగ్గరవి పొడూగునా నొక్కబడి పొడుగు తగ్గుతాయి. 'కచటత' అన్నది సిమెంటు పలక అనుకోండి. అప్పుడూ ఇంతే జరుగుతుంది. 'కచ' వంట నొక్కే ఒత్తిడిమాత్రమే వుంటుంది కనక సిమెంటు చెక్కుచెదరదు. కాని 'టత' వైపు సాగుడు ఉంటుంది. సిమెంటు సాగదీతని ఓర్చ లేదు. విరిగిపోతుంది. కనక సిమెంటు పలకలకీ దూలాలకీ అడుగువైపున ఇనప కడ్డీలు ఇముడ్చుతారు. పటములో 'రజడద' అన్నది సిమెంటు పలకముఖము. దానిలో 'సరిగమపధ' ఆకారములో వంచిన ఇనప కడ్డీలుకట్టి తయారుచేసిన చట్రము ఇముడుస్తారు. ముందు చట్రము కట్టి, చిన్న సిమెంటు బిళ్ళలమీద నిలబెట్టి, చుట్టూ కర్రపలకలతో పెట్టెలాగ కట్టి ఆ పెట్టెలో సిమెంటూ ఇసకా పిక్కా నీరూ కలిపి చేసినముద్దని దట్టిస్తారు. ఇనపగజాల చట్రము సిమెంటు పలకలో ఇమిడిపోయి అస్థిపంజరంలాగ పని చేస్తుంది.




ఇప్పుడిలాంటి పలకని ఆరిపోయిన తర్వాత కిటికీ గూడుకిపైన అడ్డంగా పెట్టి దానిమీద గోడ కట్టేరనుకోండి. తనమీది గోడబరువుకి పలక వంగబోయినప్పుడు కింది వైపు సాగదీతని ఇనపగజాలు భరిస్తాయి. పైపైపు నొక్కుడు ఒత్తిడిని సిమెంటు భరిస్తుంది. కనక "రీ ఇన్ఫోర్స్డు కాంక్రీటు పని" సిమెంటు బలహీనతని పోగొట్టుతుంది.

103. స్పెక్ట్రమ్ అనగానేమి? అది ఎట్లేర్పడును?

అని కడపనుంచి సాళిదంపతుల ఘటిశాచలరావుగారు అడుగుతున్నారు.

'స్పెక్ట్రమ్' అనే ఇంగ్లీషు పదానికి వర్ణపటమని తెలుగులో అర్థం. ఇంద్రధనస్సును మనం చూచే ఉంటాం. ఊదా, నీలి, ఆకుపచ్చ... మొదలైన రంగులు ఒకదాని ప్రక్కనొకటి చేరియున్నట్లు అందులో మనకు కనిపిస్తాయి. అనేక రంగుల మిశ్రమైన తెల్లని కాంతి నీటిబొట్టుగుండా ప్రసరించినపుడు, నీటిబొట్టు చే తెల్లని కాంతిలోని వేర్వేరు రంగులు విడదీయబడతాయి. అట్లు వేరుపడి రంగులు ఒకదాని ప్రక్కనొకటి చేరుటవలన ఇంద్రధనుస్సు ఏర్పడుతుంది. ఈ విధంగా మిశ్రమస్థితిలో నున్న యేదైనా కాంతి అది యేయే రంగుల కలయికవల్ల ఏర్పడిందో ఆ రంగులలోనికి విడిపోయినపుడు ఫలించే బింబాన్నే వర్ణపటమంటారు. ఇక అది యెట్లేర్పడుతుందో పరిశీలిద్దాం.


కాంతి కిరణాలు ఒక యానకం (*Medium*) లో నుంచి ఆ యానక సాంద్రతకు భిన్నమైన సాంద్రతగల మరియొక యానకంలోనికి ప్రవేశించినపుడు, వంగుతాయి. ఈ వంగడంలో అన్ని రంగుల కాంతి కిరణాలు సమానంగా ప్రవర్తించవు;



1వ పటం

కొన్ని ఎక్కువగానూ, కొన్ని తక్కువగానూ వంగుతవి. మాటవరుసకు తక్కువ సాంద్రతగల యానకంలో నుంచి ఎక్కువ సాంద్రతగల యానకంలోనికి కాంతి కిరణాలు ప్రవేశించినపుడు, ఊదా రంగు కాంతి కిరణాలు ఎక్కువగాను, ఎర్రరంగు కాంతి కిరణాలు తక్కువగాను వంగుతాయి అందుచేత ఒక యానకంలో నుంచి రెండవ యానకంలోనికి ప్రవేశించే కాంతి కిరణాలు ఏకవర్ణ కిరణాలైతే, రెండవయానకంలోనికి ప్రవేశించుటలో అవి అన్నీ సమానంగానే వంగుతాయి. కాబట్టి ఆ కిరణాలన్నీ ఒకే దిశగా ప్రసరించి, ఏకవర్ణ కిరణాలుగానే కనపడతాయి; వాటి రంగులో ఎట్టి మార్పుకూడ గోచరంకాదు. కాని మొదటి యానకంలో నుంచి రెండవ యానకంలోనికి ప్రసరించే కాంతికిరణాలు ఏకవర్ణ కిరణాలుగాక అనేక రంగుల కాంతి కిరణాల కలయికచే నేర్పడిన, తెల్లని కాంతి వంటి మిశ్రమకాంతి కిరణాలైతే, అవి రెండవ యానంలోనికి ప్రవేశించినపుడు, ఆ మిశ్రమంలోని వేర్వేరు రంగుల కాంతి కిరణాలు వేర్వేరు పరిమాణాలలో వంగుటవలన, ఆ మిశ్రమం ఏఏ రంగుల కాంతులచే ఏర్పడిందో ఆ రంగులు విడిపోయి, ఒకదాని ప్రక్క నొకటిగా చేరి వర్ణపటంగా ఏర్పడతాయి. అదే స్పెక్ట్రమ్.

మిశ్రమ కాంతిలోని వర్ణాలు బాగా విడిపడాలంటే మొదటి యానకం కంటె రెండవ యానకం-దీనినే వక్రీభవనయానకం అంటారు - ఎక్కువ సాంద్రమైనదై యుండాలి. పైగా అది ఎంత మందంగా ఉంటే అంత ఎక్కువ ఉపయోగం ఉంటుంది. 1 వ పటాన్నిబట్టి ఆ విషయం బాగా వ్యక్తమౌను. కాని మిశ్రమ కాంతి ప్రసరించే మార్గంలో ఒకే ఒక వక్రీభవన యానకం కంటె రెండు వక్రీభవన యానకాలను ప్రవేశపెట్టితే ఆ కాంతిలోని వేర్వేరు రంగుల కిరణాలు బాగా విడిపోవడానికి ఎక్కువగా సాధ్యమౌతుంది. రెండవ వక్రీవభన యానకంయొక్క తలం లంబదిశగా నుండక ఏటవాలుగా ఉంటే, ఆ కాంతి కిరణాలు విడిపోవడం మరింత ఎక్కువగా ఉంటుంది. అందుచేతనే మంచి వర్ణపటాలను ఏర్పరచడానికి ఎక్కువ సాంద్రత



2వ పటం

గల గాజుపట్టకం (*Glass Prism*) కూడా కాంతి కిరణాలను పంపిస్తారు. 2వ పటంలో ఆ సంవిధానాన్ని చూడవచ్చు, చిన్నరంధ్రం గుండా వచ్చిన సన్నని తెల్లరంగు కాంతి కిరణ పుంజ మార్గంలో 'తె' అనే తెరను పెట్టితే, ఆ రంధ్రంయొక్క తెల్లని ప్రతిబింబం తెరమీద పడుతుంది. ఇప్పుడు 'ప' అనే పట్టకాన్ని తెరకు రంధ్రానికి మధ్యగా కాంతి కిరణ మార్గంలో పెడితే, ఆ పట్టకంయొక్క యానకంలో ఒకసారి, పట్టకానికి తెరకు మధ్యనున్న యానకంలో ఇంకొకసారి తెల్లని కాంతికిరణ పుంజంలో నున్న వేర్వేరు రంగుల కాంతి కిరణాలు వేర్వేరుగా వంగుటవలన, రంధ్రంయొక్క తెల్లని ప్రతిబింబానికి బదులు అనేక రంగుల ప్రతిబింబాలు ఒకదానిప్రక్క నొకటి యేర్పడుతవి. ఇదేవర్ణపటము.

—అనంత్.

చిట్టిప్రశ్నలు - జవాబులు

—గబ్బిలము జంతువే, పిట్టకాదు. అది పక్షులవలె గుడ్లు పెట్టదు. జంతువులవలె పిల్లలను ఈనుతుందీ, పాలు కుడుపుతుంది. దానికున్న 'రెక్కలు' పక్షుల రెక్కలవలె ఈకలతో ఏర్పడవు. చర్మముతో ఏర్పడతాయి. 'ఎగిరేనక్క' అనబడే ఋషిపక్షితల నక్కని జ్ఞాపకము చెయ్యడంవల్ల దానిని 'ఎగిరేనక్క' అన్నారు ఇంగ్లీషు వారు.


—దేవాలయానికి కాదు హిందువులు ప్రదక్షిణము చేసేది. గుళ్ళోని దేవుడికి. సింహాచలంలో గర్భగుడిలోని 'దేవుడి'కి అక్కడే ప్రదక్షిణము చెయ్యడానికి వీలుందీ, చేస్తారు కూడాను. బౌద్ధులు కూడా వారి "బుద్ధచైత్యాల"కి ప్రదక్షిణము చేస్తారు. ఈ అలవాటు భక్తివల్ల వచ్చింది. ఎప్పుడు వచ్చిందో తెలియదు'

—ఏ వస్తువేనా మనకి కనపడాలంటే దానినుంచి వెల్తురు మన కంటికి అందవలెను. పొగమంచు పట్టినప్పుడు, గాలిలో చిన్న బొగ్గూ-ధూళీ-కణములచుట్టూ నీరు బిందురూపాన్న ఏర్పడుతుంది. వస్తువుల నుంచి మనకు వచ్చే వెల్తురు ఈ నీటి తుంపురులవల్ల చెదిరిపోతుంది. అందువల్ల మంచు పట్టినప్పుడు వస్తువులు సరిగ్గా కనపడవు. వస్తువు మనకు దూరమైనకొద్దీ దానినుంచి మనకు చేరే వెల్తురు తగ్గుతుంది. అది కొస్తా చెదిగిపోతుంది బిందువలవల్ల.

—సూర్యగ్రహణం ఎలా కలుగుతుంది?

—నిమ్మగడ్డ రాఘవరావు

సూర్యుడికీ భూమికీ మధ్యకి చంద్రుడు వచ్చినప్పుడు సూర్యుడిబింబానికి చంద్రుడు అడ్డురావడమువల్ల సూర్యగ్రహణము కలుగుతుంది.



పటములో మొదటిదానిలో X అనే గుర్తు దగ్గరున్న దేశాలవారికి సూర్యుడి వెల్తురు అందనే అందదు కనక వారికి మట్టుకు పూర్తి గ్రహణము కలుగుతుంది. రెండో పటములో X అనే గుర్తుదగ్గరున్న వారికి గీతకు పైన వున్న సూర్యబింబము నుంచి మాత్రమే వెలుతురు అందుతుంది. వారికి అసంపూర్ణగ్రహణము కనబడుతుంది. నక్షత్రాల కాంతి వేగము కూడా అంతే. (186000 మైళ్ళు.) కాంతి వేగములో నక్షత్రానికీ నక్షత్రానికీ భేదము లేదు. భూమి నుంచి వాటికి కలదూరములోనే తేడా.

—గాలిపటపు దారమునకు బరువు ఉండునుకదా; ఆ బరువువల్లనే ఆ దారము వంగిఉండును. టెలిగ్రాపు తీగలు వంగినట్లు రైలు ప్రయాణాల్లో గుర్తించలేదా మీరు? ఆ వంపు కూడా తీగల బరువు వల్లనే.

★



కలువలు కోసే కాంతలు

చిత్రకారుడు :—చిత్రరంజన్ రాయ్.



మహా

చిత్రకార

మద్రాస్ స్కూల్ ఆఫ్ ఆర్ట్స్




వీధి వె



స్

—చిత్రరంజన్ రాయ్.



గ

చిత్రకారుడు :— శాంతిషా.



డూడూ డూడూ బసవన్న

చిత్రకారుడు:— దేవడిగార్.

విద్యార్థుల చిత్రకళా ప్రదర్శనం

(ఈ నెల 7 నుంచి 15 వరకు జరిగింది.)

బొమ్మరిల్లు

★ సీతరామునికేం గావాలి? ★

కె. సభా

గట్టి తనములకు
పెట్టిన పేరు
గొట్టి గల్లుయను
గ్రామంబు !

*   *   *

గొట్టి గల్లునా
గొఱ్ఱెలు మేపే
గొనమయ్యను నొక
గొల్లాడు!

*   *   *

సీతారాముల
కళ్యాణంబను
హరికథ జరిగెను
ఒకనాడు!

*   *

గొంగడి వేసుక
గొనమన్న ప్పుడు
సంగతి తెలిసి
వెళ్లాడు!

*   *

పట్టుగ కథవిని
చిట్ట చివరికి
గట్టిగ దాసును
అడిగాడు!

*   *   *

సీతాదేవికి
శ్రీరాముండు
ఏమి కావలె
నన్నాడు!

*   *   *

గొల్లడి ప్రశ్నకు
ఎల్లరు ప్రజలు
గొల్లు గొల్లుమని
నవ్వారు!

*   *   *

ఏమిప్రశ్నయని
ఏమి తెలివియని
వెక్కిరింతలూ
చేశారు!

*   *   *

గొల్ల గొనమయ
మెల్లగ నవ్వుతు
చల్లగ-యిట్టులు
పలికాడు!

*   *   *

శ్రీదేవికిని
భూదేవికిని
శ్రీవిష్ణుండు
మగడు గదా?

*   *   *

భూదేవమ్మకు
పుట్టిన బిడ్డ
జానకి కూతురు
కానుగదా?

*   *   *

పట్టిరాముడు
చిట్టి సీతకు
ఎట్టుల మగడో
చెప్పెదరా?


*   *   *

అంటూ గొల్లడు
అడిగిన ప్రశ్నకు
అందరు వెలవెల
బోయ్యారు!

*   *   *

గొంగడి ముసుగుల
గొల్లని తెలివికి
ఎల్లరు సైసై
యన్నారు!

జంతుకోటిలో మానవలక్షణాలు



మనకీ, జంతువులకీ వుండే ముఖ్యమైన వ్యత్యాసం ఏమిటంటే, మనం సాంకేతికాలను వుపయోగించుకోగలం. అవి వుపయోగించుకోలేవని మనం అనుకుంటూవుంటాం. సాంకేతికాలు లేకుండా మనకు క్షణమైనా గడవదు. మనం మాట్లాడే ప్రతిమాటా దేనికో ఒక వస్తువుకి గుర్తు. అలాంటి ఏదో కొన్ని గుర్తులు లేకుండా మనం ఆలోచనలు కూడా ఆలోచించలేము. అలాగే మనం నిత్యజీవితంలో వాడే డబ్బుకూడా ఒక రకమైన సాంకేతికమే. పదిరూపాయల నోటు అనేది నిజానికి చిన్న కాగితం ముక్క. దానికి స్వతహాగా అంతకంటే విలువ ఏమీ లేదు. కానీ ఆ కాగితంముక్కనే మనం అందరమూ కొంత విలువగలదిగా ఒప్పుకొని చెలామణీ చేస్తున్నాం కనుకనే, ఆ ఒక్క కాగితం ముక్కతో మనకు జీవనాధారాలైన అనేక పదార్థాలను కొనుక్కోగలగుతున్నాం.

చాలా కాలం పాటు, యిలాటి సాంకేతికాలను వుపయోగించగల ప్రజ్ఞ జీవరాశి అంతటిలోకీ మానవుడికి మాత్రమే వుంటుందని శాస్త్రజ్ఞులు కూడా నమ్మేవారు. కానీ యిటీవల జరిగిన కొన్ని పరిశోధనల ఫలితంగా అలాంటి అంచనాలన్నీ తల్లక్రిందులైనాయి. కొన్ని కొన్ని జంతువులు డబ్బు కాలూకు సాంకేతికాన్ని అర్థం చేసుకోవటమే కాక, లక్షులాది మానవులకి మల్లేనే, అవి కూడా డబ్బుపిచ్చి పెంచుకోగలవని బయట పడింది.

జంతువుల్లో కాస్తంత ఎక్కువగా తెలివితేటలుగల కొన్ని కొన్ని జంతువులైతే, ఘల్లున మోగే రూపాయికోసం ఎంత వచ్చి పెట్టుబడిదారీతత్వమైనా పెంచుకోగలవని కూడా యీ పరిశోధనలవల్ల ఋజువు అయింది.

కొలంబియా విశ్వ విద్యాలయంలో ఎలుకలకి గోలీకాయలు యిచ్చి, వాటితో తినుబండారాలు కొనుక్కొనే పద్ధతి నేర్పి చూశారు. ఆపద్ధతి వాటికి అలవాటైతే అయిందట. అదేదో గోలీకాయయిస్తే తిండిముద్ద దొరుకుతుందన్నంతవరకే వాటికి అర్థమైందట కానీ, యీ గోలీకాయలు తమ చేతిలోని సొత్తుగా అవి గ్రహించలేక పోయాయట.

'డీగో జ్యూ' అనే ఒక జ్యూలో 'ట్రేడర్ '[వ్యాపారి] అనే ఒకకోతి వుండేది. దానికి ఎవరూ నేర్పనక్కరలేకుండానే, జ్యూ చూడవచ్చినవాళ్లకి, రోతపుట్టిన తన తిండిలో ఒకముక్క పడేసి, దానికి బదులు వాళ్లదగ్గరనుంచీ వేరుశనగకాయలూ, కలకండముక్కలూ సంపాదించే తెలివితేటలు పుట్టుకువచ్చాయి. తనను చూడవచ్చినవారు నలుగురూ బోనుచుట్టూ మూగేసరికి, యిది తన 'పిండాకూటి'లో ఒక ముక్క పట్టుకొచ్చి అందరికీ చూపించేది. ఎవరు దీనిచేతిలో వేరుశనగపప్పులు పోస్తే వాళ్లకి యీ 'పిండాకూడు' పడేసేది ఈవార్త చుట్టుపట్ల వూళ్లకి పాకింది. అక్కడ వుండే ప్రజలకు యిది ఎంతో వింతగా తోచి, గుంపులు గుంపులుగా వచ్చి బోనుచుట్టూ మూగేవారు. దానికి వేరుశనగపప్పులు

★ జంతుకోటిలో మానవ లక్షణాలు ★

అందించేవారి సంఖ్య ఎక్కువై పోయింది. అంతమందికీ పెట్టటానికి దీనిదగ్గర ఆ 'పిండాకూడు' చాలింది కాదు. అందుకని యిది, ఏదిపడితే అది-రాయి అయినా సరే, రప్ప అయినా సరే, చింపి కాగితం ముక్క అయినా సరే - అవతల చేరిన ఆమూకకు అందించి, వాళ్లదగ్గర వేరుశనగపప్పులు కొట్టెయ్యటం మొదలుపెట్టింది. చివరికి యీ వేళాకోళం శృతిమించి రాగాన పడుతూండగా, ఒక మానసిక తత్త్వశాస్త్రవేత్త దీన్ని ఆబోనులోనుంచీ తీసేసి, తన లేబరేటరీకి పట్టుకు పోయాడు.

ఆ లేబరేటరీలోదీన్ని చేర్చాక, ప్రతిరోజూ ఆ శాస్త్రవేత్త దాని బోనుదగ్గరకు పోయి తనకేదన్నా యిమ్మనట్లు చెయ్యి జాపేవాడు. ఆకోతి బోనుఅంతా కలయతిరిగి కాగితంముక్క దొరికితే కాగితం, చీపురు పుడక దొరికితే చీపురుపుడక తెచ్చి, యీాయనచేతిలో పెట్టి 'ఏమిస్తావన్నట్లు' ఆయన కేసి చూస్తూ నిలబడేది. ఆయన ఏమీ యివ్వకుండా యింకా ఏదన్నా పట్టుకురమ్మన్నట్లు చాచిన చెయ్యి దించకుండా అలానే వుంచేవాడు. ఈకోతి మళ్లీ మూరు మూలలు వెతికి ఏదో ఒకటి తెచ్చి యీాయన చేతిలో పడేసి ఆశగా చూసేది. ఊహూ! ఆయన ఏమీ యివ్వక పోగా, యింకా ఏదైనా పట్టుకు రమ్మనేవాడు. దానికి వళ్లు మండుకు పోయి, నిలువుదోపిడి అయిన ధనికస్వామిలా చిందులు తొక్కేది.

ఆశాస్త్రవేత్త కొంతకాలానికి మరొక పద్ధతి అమలులో పెట్టాడు. తెలుపు, ఎరుపు, పసుపు, నీలం, ఆకుపచ్చ రంగుల గుండ్రని అట్ట ముక్కలు గల కొయ్యపెట్టె నొక దాన్ని బోనులో పెట్టించాడు. ఆకోతి వాటిలో నుంచి తెల్లరంగు బిళ్లతీసి యీాయనచేతికి యిచ్చి నప్పుడల్లా దానికి తానొక అరటి పండు అందించేవాడు. నీలపు బిళ్ల యిస్తే ఒక్క వేరుశనగపప్పు యిచ్చేవాడు; ఎర్రటి బిళ్లయిస్తే నారింజ తొన యిచ్చేవాడు: ఆకుపచ్చ బిళ్లయిస్తే నానురొట్టె ముక్క యిచ్చేవాడు: పసుపుపచ్చ బిళ్ల యిస్తే ఏమీ యిచ్చేవాడుకాదు.

ఈపద్ధతి కొన్ని రోజులపాటు దానికి అలవాటు చేసి చూస్తే తేలిన సారాంశం ఏమిటి అంటే:-

ఆకోతి అన్నిటికంటె ముందుగా తెల్ల బిళ్లలనే ఖాళీ చేసెయ్యటం నేర్చుకొందంట. ఎందుకంటే— ఆబిళ్ల యిస్తే, తనకెంతో యిష్టమైన అరటిపళ్లు దొరికేవి. తెల్ల బిళ్లలకంటె కొంచెం తక్కువగా నీలిరంగు బిళ్లను వాడిందట. అరటి పళ్లతరువాత, కోతులకి వేరుశనగ పప్పు యిష్టం. ఎప్పుడో కాని ఆ ఆకు పచ్చబిళ్లలు బయటకు తీసేది కాదట. నానురొట్టె అంటే దానికి అట్టేగిట్టదు. ఇలా జరిగింది కాబట్టి, అది ఎందుకూ పనికిరాని ఆ పసుపు పచ్చ బిళ్లలను పైకి తీయనే లేదనుకో కూడదు. అరటిపళ్లు, వేరుశనగ పప్పులూ కడుపునిండా మేశాక, పుబుసుపోక కోసం, వినోదం కోసం ఆకుపచ్చ, పసుపుపచ్చ బిళ్లలను పైకి తీసేది. [వ్యాపారం చేసేవారికి, అలా చెయ్యగా చెయ్యగా ఒకదశకు వచ్చాక, దానివల్ల తమకు లాభం అంటూ ఏమీ వుండకపోయినా, ఏదో ఒక రకంగా వస్తువుల మార్పిడీ చేస్తూ వుండటమే అలవాటై పోతుందని మనం చూస్తున్న విషయమే. అలాంటి గుణవిశేషమే యీకోతి లోనూ కనిపించింది.)

(ఇంకావుంది)

అల్లరి చెల్లాయి

శ్రీ ముళుకుట్ల సుబ్రహ్మణ్యం

మా నాన్నగారు అప్పుడే ఆఫీసునుంచి వచ్చారు. ఇంట్లో అంతా చాలా గోలగా ఉంది. ఎంతసేపని ఓపికపట్టగలరెవరైనా? నేనూ, మా అమ్మ ఎంతగా ప్రయత్నించినా మా చెల్లాయి ఊర్కుంటేనా! అదే పనిగా మారాం చేస్తే, మా అమ్మ రెండు దెబ్బలు వేసింది. కాని-వున్న గోల రెట్టింపవుతుందని నేను గానీ, మా అమ్మగానీ అనుకోలేదు. ఇంటికప్పు విరిగేట్టుగా ఏడుస్తోంది చెల్లాయి. నాన్నగారు వచ్చేప్పటికున్న పరిస్థితి యిదీ!

"ఏమిటమ్మా ఇందూ; అల్లా ఏడుస్తున్నావు?" అంటూ అభిమానాన్ని వలకబోస్తూ నాన్న పలుకరించారు చెల్లాయిని. చెల్లాయి అమ్మమీద కోపంవచ్చివున్న కారణంచేత, తొందరగా నాన్నదగ్గరికి పోయి-

"నా...న్నా...అమ్మ....కొట్టిందీ...ఇ...ఇ...ఇ...!" అంది.

"అమ్మెందుకు కొట్టిందమ్మా నిన్ను?" అని చిన్న చిరునవ్వుతో నాన్న ప్రశ్నించారు.

"ఊ...ఊ..." అంటూ ఏడుపే సాగించింది గాని, ఏమీ మాట్లాడలేదు చెల్లి.

అసలు అప్పుడే ఆఫీసునుంచి తిరిగొచ్చారేమో, నాన్న చాలా అలసిపోయున్నారు. చిన్న విసుగు బయటపడిందా గోల వినలేక. అమ్మ కాఫీ తీసుకొచ్చి నాన్నకిచ్చింది. చందనపు బొమ్మల్లే వళ్లో కూర్చున్న చెల్లిని రమ్మనమని చేతులు జాపింది అమ్మ.

"నీదగ్గరికి రాను పో!" అంది ఇందు.

"అమ్మదగ్గరికి పోవూ?" నాన్న అడిగారు.

"ఊహు..." అని తల అడ్డంగా ఆడించి బిగుసుకు కూర్చుంది నాన్న ఒళ్ళోనే!

"కాఫీ అన్నా తాగకే!" అన్నది అమ్మ.

(52-వ పేజీ చూడండి)



భారతి చదువు

పిల్లల నాటిక

పాత్రలు.

సుబ్బమ్మ-భారతి నాయనమ్మ
వెంకాయమ్మ-భారతి తల్లి
భారతి-వయస్సు 10 సం॥
రాము-భారతి తమ్ముడు

[పెద్దహాలు. ఒకప్రక్క బీరువా. మరొకప్రక్క బేబులు: దానిమీద రేడియో వుంటాయి. క్రింద చాప మీద భారతి బెడ్‌లాంపు ముందు కూర్చొని చదువుకుంటూ వుంటుంది. సుబ్బమ్మ బీరువాకు దగ్గరగా కూర్చొని వుంటుంది]

భారతి ! [పుస్తకం చూడకుండానే] ఒక పన్నెండు పన్నెండు; రెండు పన్నెండ్లు ఇరవైనాలుగు; మూడు పన్నెండ్లు ముప్పైఆరు; నాల్గు పన్నెండ్లు నలభై ఎనిమిది; అయిదు పన్నెండ్లు......అయిదు పన్నెండ్లు యాభైవ [పుస్తకం తీసి చూచి] అరవై!

రాము: [వచ్చి] అక్కా, అక్కా, నాకు బొమ్మల పుస్తకం యివ్వవటే?

భార: పుస్తకంలేదు; గిస్తకం లేదు పోరా...నా చదువుకు అడ్డు రాకు.

రాము: వూ! వూ! ఇస్తే గోల చెయ్యకుండా బొమ్మలు చూచుకొని యిచ్చేస్తానే!

భార: నాదగ్గర బొమ్మల పుస్తకాలు లేవు పోరా ... పొమ్మంటే పోవేరా? [వీపుమీద ఒక్కటి చరుస్తుంది. రాము ఏడుపు లంకించుకుంటాడు]

సుబ్బమ్మ. అబ్బ! ఎందుకే, వాడినట్లా ఏడిపిస్తావ్? ఏదో పుస్తకం యివ్వరాదు; అలా ఏడ్పించకపోతే?

భార: వూఁ ! యివ్వాలి పాపం. మొన్న నా వాచకం చూడు ఎట్లా చించాడో?

రాము: అవ్వ! [నోరు నొక్కుకొని] నేను చించానటే? చూడు నాయనమ్మా; అక్కే గా నా చేతుల్లోనుండి విసురుగా లాక్కుంది?

సుబ్బ: ఎవరో ఒకరు చించారులే! ఒరే, రామూ, నువ్వు అక్కడనుంచి లేచి యిటురా. అక్క చదువుకుంటుంది. (రాము వెళ్ళి సుబ్బమ్మ వడిలో కూర్చుంటాడు)

భార: సి-ఏ-టి-క్యాట్=పిల్లి; యమ్-ఎ-టి - మ్యాట్ = చాప; ఆర్-ఎ-టి-ర్యాట్=ఎలుక; ఎఫ్-ఓ-యక్స్-ఫాక్సు=నక్క (కంఠస్థం చెయ్యాలనే వుద్దేశంతో) సి-ఎ-టి-క్యాట్=పిల్లి; సి-ఏ-టి-క్యాట్=పిల్లి ...సి-ఏ-టి...పిల్లి ...


సుబ్బ: అదేమి చదువే? పిల్లులు, ఎలుకలు, నక్కలు? మా కాలంలో చక్కగా ఏ బాలరామాయణమో, పెద్దబాలశిక్షో చదివే

[52 వ పేజీ చూడండి]

....

శ్రీ పేటేటి
నారాయణ లోకమాన్య

....



క్రాపింగ్



[ఇది నిజానికి మా అన్నయ్య క్రాపింగ్ కథయే లెండి. కథరాసే వోపిక వాడికి లేదు. అందుకని వాడు చెప్పే మాటలనన్నిటినీ కథగా కూర్చి నేనే వ్రాసాను.]

మా అమ్మ చెప్పటాన్ని బట్టి నాకు చిన్నప్పుడు చక్కటి జడ ఉండేదని తెలిసింది. అయిదో సంవత్సరంలో మా మేనమామ వచ్చి, అది కత్తిరించేయడంతో నా తలమీద క్రాపింగుకథ మొదలైంది. అంత చక్కటి జడ వున్నట్టుండి పోయినందుకు మా అమ్మకు చాలా విచారం వేసిందిట. పోనీ వీడుఆడపిల్లయినా అయి ఉండకూడదా అనుకునేదిట!

నాకు ఏడేళ్లు వచ్చినప్పటినుంచీ నా క్రాపింగుకూ నాకు మధ్య జరిగిన యుద్ధం, దానిద్వారా మా తల్లితండ్రులకూ నాకు మధ్య జరిగిన యుద్ధం బాగా గుర్తున్నది. స్వతహాగా నా జుట్టు ఏపుగా త్వరగా పెరిగేది. నెల అవకండానే దట్టంగా పెరిగి పోగయ్యేది. దానితోటి జుట్టు నుదురుమీద పడటం, అది పైకి తీసుకోటానికి తల ఎగరేయటం మామూలైపోయింది. నేను తల ఎగరేసినప్పుడు, మా నాన్నగాని, అమ్మ గానీ చూశారా - చీవాట్లు తగిలాయన్నమాటే!

మాకు నెల నెల క్షవరం చేయటానికి ఒక లావుపాటిమంగలి వస్తుండేవాడు. వాడు ఒక అణాకి [ఆ రోజుల్లో మేమిచ్చే దంతేలెండి] నాతో పడరానిపాట్లుపడి, గట్టిగా బలవంతంగా కూచోపెట్టి మిషను పెట్టి కత్తిరించేసేవాడు. వాడికి వకపట్టాన్ని లొంగేవాణ్ణి కాదు. మా ఇంటిచుట్టూ పదిమాట్లు పరిగెత్తించేవాణ్ణి. ఆఖరికి పెద్దవాడు కాబట్టి నన్ను పట్టుకొని క్షవరంచేసేవాడు.

శ్రీమతి పి. అచ్యుతరామమ్మ

కష్టపడి నెల రోజులు పెంచిన ఆ నల్లటి వెంట్రుకలు గుప్పెడు గుప్పెడు తెగి పడిపోతోంటే నాకు కళ్ళమ్మట నీళ్లు గిర్రున తిరిగేవి. అసలే జుట్టు తగ్గిపోతోందని నేను ఏడుస్తుంటే, మా నాన్నగారు "ఒరే వెంకడూ, ఈ వెధవకి మళ్ళీ మూడు నెలలవరకు జుట్టు పెరక్కుండా శుభ్రంగా పలాచగా చెక్కెయ్యరా నాయనా" అని వాడిని గదమాయించేవాడు. దాంతో నాకు వొళ్లు మండుకుపోయేది.

"ఒరేయ్ నేను చెప్పినట్లు కత్తిరించేవా సరే! లేకపోతే నిన్ను మళ్లా ముప్పతిప్పలూపెట్టి, మూడు చెరువులనీరు త్రాగిస్తా" అనేసరికి, వెంకడు "బాబ్బాబు! మీ ఇష్టం వచ్చినట్లే కత్తిరిస్తా గదూ" అని ప్రాధేయపడేవాడు.

ఆ మిషను ఆడుతున్నంతసేపు వకటే మంట! వాణ్ణి సాచిపెట్టి, ఒక్క లెంపకాయ కొడదా మనిపించేది. కాని, వాడు మళ్లీ కొడతాడేమో అని భయం వేసేది. క్షవరం అంతట్లోకీ, చాలా సరదాగా వుండే ఘట్టం ఆఖరున మంగలాడు కత్తి నూరి, నెమ్మదిగా దవడలమీద చెవుల వెనకా గీకటం. నాకుఅక్కడ కత్తి తగలగానే గిలిగింతలు పెట్టినట్టుండేది. అంతదాక ఏడుపు ముఖంతో ఉన్నవాణ్ణి కూడా, గభుక్కున నవ్వేసేవాడిని.

ఇక క్షవరం పూర్తి అయి, తలంటి పోసుకున్నాక వక గంటసేపు క్రాపుకీ నాకు కుస్తీ జరిగేది. నాయనగారి ఆజ్ఞప్రకారం మంగలాడు అంటకత్తిరి వేసేవాడు. ఎంత కష్టపడి దువ్వినా ఆ వెంట్రుకలు అణిగేవికావు. నాకు కుడిప్రక్కన సుడి వకటుండేది. దానిమూలంగానూ, పాపిడి ఎడంపక్క తీసే అలవాటు వున్నందువల్లనూ సుడిదగ్గర వలయాకారంగా వెంట్రుకలునిక్కపొడుచుకొని నిలుచుండేవి. నీళ్లు పోసి దువ్వేవాడిని. దువ్వెన నీళ్లల్లో ముంచి దువ్వేవాడిని. నూనె రాసే వాణ్ణి. ఏమి చేసినా కుడిప్రక్క

★ నా క్రాపింగ్ ★

సుడిదగ్గరమట్టుకు వెంట్రుకలు ఎంతమాత్రం లొంగేవికావు. ఇంక కాస్సేపటికి చేతులు నొప్పిపెట్టి, దువ్వటం మానివేసేవాడిని. అద్దంలో నా క్రాపు, నా ముఖం చూచుకుంటే నాకే ఏడుపొచ్చేది!

ఒకరోజు మా పిన్ని వచ్చింది. నేను నా క్రాపింగుతో పడే అవస్థ చూచి "ఒరే రామూ, సుడి ఆ ప్రక్కన ఉందికదా? పాపిడి కూడా కుడిప్రక్క సుడిలోకే తీస్తే, వెంట్రుకలు వచ్చినట్లు లొంగుతాయిరా" అంది. భలే ఆలోచన! పెధవది నా కిన్ని నెలలు, సంవత్సరాలు గడిచినా తట్టనేలేదు! మరి యీవిడకి ఎలా తోచిందో? పాపిడి కుడి ప్రక్కకు మార్చాను; ఒకటి రెండు రోజులు కష్టపడ్డాక నెమ్మదిగా దారిలోకి వచ్చింది.

కాని కుడి పాపిడితో క్లాసులో అడుగు పెట్టానో లేదో, మా జతగాళ్ళంతా "ఏరోయ్ హిట్లరు క్రాపింగు తీసేవ్" అన్నారు.

ఆ మర్నాటినుండి కుడిప్రక్క వెంట్రుకలు నుదుటిమీద పడేలా దువ్వి క్లాసుకు వచ్చాను. "నీకు ఫ్రెంచికట్ మీసమే తక్కువయిందిరా" అన్నారు. అప్పటినుంచీ కుడి ప్రక్క పాపిడే అలవాటై మా పిన్నిని ఎంతో పొగిడాను.

చిన్నప్పుడు క్షవరం చేసుకోవడం అంటేవుండే భయం. పెద్దయ్యాక బద్ధకంగా మారింది. ఒకమారు హాస్టల్లో మూడు నెలలు వరుసగా క్షవరం చేసుకోవటం మానేశాను. జుట్టు బాగా చెవులమీదకి పెరిగిపోయింది. ఇక మా హాస్టల్ విద్యార్థులు నా క్రాపింగు చూడలేక, వాళ్లు తలా ఒక కానీ చందా వేసుకొని, మంగల్ని పిలిపించి క్షవరం చేయించారు. 'పోనీ ఆరణాలు మిగిలినా మిగులేలే' అనుకొని ఆరోజు సాయంత్రమే ఆ ఆరు అణాలూ హోటల్లో చెల్లించేశాను.



కానీ ఎప్పుడు అద్దంలో చూసుకొన్నా, నా క్రాపింగు నాకెప్పుడూ సంతృప్తికరంగా కనపడేది కాదు. ఇలా ఉండగా మా గ్రూపులో ఒకమాటు "క్లాసులోకంతావున్న తమయిన క్రాపింగు ఎవరిది?" అని తర్కించుకున్నాం. చెపుతే నమ్ముతారో నమ్మరో లేదో కానీ— "రాముగాడిదే ఫస్టు" అన్నారు అంతా!

నేను మొదట హేళన చేస్తున్నారేమో అనుకున్నాను. తరువాత వాళ్ల సీరియస్ ముఖాలు చూసి, వాళ్లు నాకిచ్చిన గౌరవం స్వీకరించాల్సి వచ్చింది. ఈ నా క్రాపింగు మార్పుకి కారణం ఏమైవుంటుందంటారు?

నా క్రాపింగు బాగా లేదనే ఘట్టి నమ్మకంతో నేను ప్రతిరోజూ దాన్నిగురించి తీసుకున్న ఆ అపరిమితమైన శ్రద్ధే! ● ★

నాటక ప్రదర్శనం

సర్కసు వినోదము

వేము చేసుకున్న పూర్వ జన్మ సుకృతమేమో కానీ, మేము ఐదుగురమూ చిన్నప్పటి నుంచీ ఒకే సెక్షనులో చదువుతున్నాం. రెండో ఫారం రెండో సంవత్సరంలోకూడ ఒకే సెక్షన్‌లో పడ్డాం. ఆ సంవత్సరం జయరామ ప్రభుగారు మా క్లాస్‌టీచరు. క్రిందటేడు మంచి మాష్టరి సెక్షన్‌లో పడ్డాం. ఆయన మంచి మాష్టరని యితరులు చెపితే తెలియాల్సిందే కాని ఆయన మంచి మాకేమీ వుపయోగపడలేదు. అంత మంచి మాష్టర్ వున్నప్పుడే మేము ప్యాసు కాలేదు. అందుకని మా యిప్పటి మాష్టరు ఒకమాదిరిగా చెప్తూ తున్నాకూడా, మేము సెక్షన్ మార్చ తలచుకోలేదు. కేవలం అదృష్టం మీదే భారంవేసి చదువుతున్నాం.

మా జయరామ ప్రభువుగారు జాగ్రఫీపాఠం చెపుతూ "అరేయి! అబ్బాయిలూ! అందరూ వింటు న్నారా. జాగ్రత్తగా వినండి. ఇప్పుడు మన మందరం విమానం ఎక్కాం. అదుగో అటు చూడండి" అంటుంటే ఇంతలోకి మా రాముడు లేచి "మాష్టారూ! ఒంటేలుకండీ!" అన్నాడు.

మాష్టారు "ఛ! వెధవ! కూర్చో. పాఠం చెప్తుంటే మంచి నీళ్లకు, ఒంటేలుకు అడగవద్దని ఎన్నిసార్లు చెప్పాను...ఆ...పాఠం లోకి రండి. మనం యిప్పుడు ఎక్కడున్నాం?" అంటే పాండుగాడు లేచి "విమానంలోనండి" అన్నాడు.

క్లాసంతా గొల్లు మన్నది.

మాష్టారు "వెధవల్లార! ఊరుకోండి. సరే. విమానం జోరుగా పోతున్నది. జాగ్రత్తగా కూర్చోండి. లేకపోతే పడిపోతారు. ఆఁ!-అదుగో కలకత్తా!!...అక్కడ పండే పంట జనుం!" అని చెప్పకుపొయ్యారు.

ఈ విధంగా జరిగేది క్లాసు. దసరా పరీక్షల్లో 'జనుము ఎచ్చట పండును' అనే ప్రశ్న వస్తే దానికి జవాబుగా, పాండు "అబ్బాయిలూ విమానం..."అని మాష్టారు చెప్పింది అక్షరాల పేపర్లో వ్రాసేశాడు, కాని తీరా జనుము ఎక్కడ అగుపడిందో జ్ఞాపకంరాక, వ్రాయలేక అలానే వదిలేశాడు. పర్యవసానం విమాన ప్రయాణం మాత్రమే దానికి జవాబుగా తేలిపోయింది.

పేపర్లిచ్చేటప్పుడు పాండును పిలచి, జయరాం ప్రభు "ఏమిట్రా! ఈ విమాన ప్రయాణం?" అంటే, పాండులేచి "మీరు చెప్పిందే కదండీ" అన్నాడు. దాంతో మాష్టారు లేచివచ్చి పాండువీపు విమానంమోత మోగించ సాగారు. పాండు ఆ దెబ్బలకు ఎలాగో ఓర్చుకుంటూ "మాష్టారు! కొట్టకండీ నొప్పి పుట్తున్నదండీ: నొప్పి పుట్టకుండా కొట్టండీ" అనేశాడు. "అలాగేం? నొప్పిపుట్టకుండా కొట్టాలేం?" అంటూ జయరామ ప్రభుగారు మరీ గట్టిగా నాలుగు తగిలించారు. మావాడు నోరు ఆవులించేశాడు-ఆ దెబ్బలకి. ఆ రోజు సాయంత్రం మేమందరం కలిసి వాడిని ఓదార్చాం.

"అరేయి. గబ్మిలలాల స్కూల్లో డ్రామారా; వెళ్దాంరండి" అన్నాడు రాముడు.

'సరె అంటె సరె' అనుకొని అందరం డ్రామాచూచి వచ్చాం.

ఆ డ్రామా చూచివచ్చి నప్పటి నుంచీ మాకూ డ్రామాలేయాలని



నాటక ప్రదర్శనం - సర్కసు వినోదము

పించింది. 'వేద్దాం అంటె వేద్దాం' అనుకున్నాం. మర్నాడు డ్రామా సామాగ్రి కోసమై బజార్లోకెళ్లి విచారిస్తే, పౌడరుడబ్బా రూపాయ ముప్పావలాట! అంతఖర్చు భరించలేమనుకొన్నాం. మరేమిటి మార్గం!...మావి యమ బుఱ్ఱలు లెండి! వెంటనే ఒక ఆలోచన తట్టింది. చాక్‌పీస్ పౌడరు!! చాలా బాగుందనుకొన్నాం. కానీ ఆచాక్ పీసులు కొంటానికైనా మాదగ్గర ఎర్రని ఏగానీ కూడా లేదు! మా తల్లి తండ్రుల నడిగాం కాని, లాభం లేక పోయింది. కరువు అనేది వస్తే ఏదో ఒక్కదానికే వచ్చి వూరుకోదు - అన్నింటికీ కరువే!

"అరేయ్; మా బామ్మపెట్టెలో నుంచి తీసుకు వస్తా; వుండండి" అంటూ రాధాయి త్వరగా వెళ్లి, బేడ తీసుకు వచ్చాడు. "దొరికిందే చాలు గదా" అనుకొన్నాం.

"ఎక్కడ వేద్దాంరా డ్రామా?" అన్నాను నేను.

"మన ప్రైవేటు మాష్టారింట్లో వేసేద్దాం లేరా!" అన్నాడు రాముడు. సరే. ఆయ నింట్లో డ్రామా అనీ, టిక్కెట్లు - అణా, అర్థణా, కానీ-అనీ, అందరు రావాలని గోడలమీద వ్రాశాం.

సాయంత్రమయేసరికి కొంత మంది పిల్లలు వచ్చారు. వచ్చిన వాళ్లందరూ టిక్కెట్లు కొంటారని ఆశపడ్డాం కానీ, అటువంటిదేమీ జరుగలేదు! ఊరికే అయితే వద్దామనుకొన్నారట వాళ్లందరూ!

ఇంతలోకే మా ప్రైవేటుమాష్టా రొచ్చి "వెధవల్లార! చంపేస్తా! నాటకాలు గీటకాలు వేశారంటే." అన్నాడు. మా గుండెల్లో బండ రాళ్లు పడ్డాయి!!

చేసే. దేమీలేక "ఏమిట్రా" అని పాండు నడిగాను.

పాండు, మేము కలసి వాళ్ల యింటికి వెళ్ళి, వాళ్లమ్మతో ఆ రోజు నాటకం వేయకపోతేమాపరువు దక్కదని (అప్పట్లో మాకు మహా పరువు ఉన్నట్లు!) ఎలాగోలాగు మొరపెట్టుకొని ఎలాగయితేనేం చివరికి వాళ్లింటిమేడమీద డ్రామా వేయటానికి ఆవిడగారి అనుమతి పొందాం.

ఐదుగురు మాత్రం టిక్కెట్లు కొన్నారు. అవయినా, కాని టిక్కెట్లు! మా ఖర్చులు [బేడ] కూడా మాకు రాలేదు. అంత మాత్రంచేత మేము అధైర్య పడలేదు. కాసేపు ఆగాం- ఎవరయినా టిక్కెట్లు కొంటారేమోనని. ఎవరు కొనలేదు. మా ప్రజ్ఞ చూపించుకోవాలిగా మరి? అందుకని తక్కిన వారిని ఊరికనే రానిచ్చేశాం. ఎలాగయితేనేం మానాటకం చూడటానికి కొంతమంది పోగయారు. అప్పుడే మేమేదో గాలిలో విహారిస్తున్నట్లు తారాపథాన్ని అందుకొన్నట్లు 'ఫీల్' అయినాం.

ఇంతలో రాధాయి ఏడుస్తూ వచ్చాడు. 'ఏమిట్రా సంగతం' టే వాళ్ల బామ్మ బేడ కొట్టేసినందుకు వాణ్ణి పట్టుకొని కొట్టిందిట!

"అరేయి: డ్రామాకోసం ఆ మాత్రం త్యాగం చేయకపోతే ఎలాగురా?" అని వాడిని సముదాయించి డ్రామాకు సిద్ధంచేశాం.

ఇంతవరకు మాకు నాటకం వేద్దామనే ఉబలాటం తప్ప ఏనాటకం వేద్దామా అనే ఆలోచనే రాలేదు, చాలా పొరపాటు చేసామని అప్పుడు అనుకొన్నాం. ఏమి వేషాలు వేయాలో తోచలేదు. ఏమి చేయాలో అంతకంటే తోచలేదు. బయట తెరఎత్తమని అంటున్నారు ప్రేక్షక మహాశయులు!

చివరకు ఒకడికి రాముడివేషం, మరొకడికి కృష్ణుడు వేషం వేశాం. రాముడూ, కృష్ణుడు ఎన్నడూ, ఎక్కడా ఏవిధంగానూ ఏపరిస్తితుల లోనూ కలుసుకోలేదని అప్పుడు గ్రహించలేక పోయాం. అనేకమంది సలహాల వలన మానాటకం ఈ క్రింది రీతిగా జరిగింది.

కృష్ణుడు: [ప్రవేశించి] రామా! ఒకసారి ఇటు రమ్మా.

రాముడు: [(ప్రవేశించి) కృష్ణా! నన్నెందులకు పిలిచినావు?

కృ: నీయిష్టము వచ్చిన పద్యమొకటి అప్పచెప్పుము.

రా: అలాగా! సరే. వినుము.

['శ్రీరామునిదయచేతను' పద్యం అప్పచెప్పతాడు]

కృష్ణ: పాట బాగున్నది. మన మిద్దరము కాసేపు యుద్ధము చేద్దామా?

రాము: సరే కాచుకొనుము.

(కృష్ణుడు రాముని ఒక గుద్దు గుద్దుతాడు)

రాము: అరేయి! నెమ్మదిగా కొట్టరా బాబూ! దెబ్బ తగులుతున్నది.

కృష్ణు: దెబ్బ తగిలేటట్లయితే యుద్ధం వద్దు లేరా. మనమూ అలసిపోయినట్లున్నాము. తెరలోకి పోదామా?

రాము: సరే. రారా పోదాం.

ఇదీ మా నాటకం. ఈలోగా కొంతమందిని పూరికే రానిచ్చామని, డబ్బులిచ్చి టిక్కెట్టు కొన్నవాళ్లకు ఎలాగో తెలిసిపోయింది. వాళ్ల డబ్బులు వాళ్ల కిమ్మన్నారు. మా డ్రామా బాగుల్లేదన్నారు. [మీరు చెప్పండి - మా డ్రామా అంత మంచి డ్రామ కూకెన్నడయినా చూచారా!] డబ్బులివ్వకపోతే తంతామన్నారు. తప్పింది కాదు—మాకు వచ్చిన 'కలెక్షను' అణా కానీ, ఎవరిది వారి కిచ్చాం. అంతటితో మా నాటకం ముగిసింది.

ఈలోగా మా ఊరికి సర్కస్ వచ్చింది. దాన్ని చూచినది మొదలు మాకూ సర్కస్ ఆడాలనిపించింది. ఇదివరకు డ్రామా మాస్తరు కాక ఇప్పుడు కొంత ప్రాక్టీసు చేయటం మంచిదనుకొన్నాం. సర్కస్‌కి గుఱ్ఱాలు కావాలి. మాదృష్టి ప్రసరించింది మొదటిగా వాటిమీదనే. కాని మాకు గుఱ్ఱాలు ఎలా దొరకుతాయి? దొరికినా అవి ఎత్తుగా వుంటాయి. అందుకని గుఱ్ఱాలను పోలిన జంతువుల కోసం అన్వేషించాం. సాయంత్రం పూట కచేరిలో గాడిదలువిహారిస్తుంటాయి.

నాటక ప్రదర్శనం - సర్కసు వినోదము

ఒకరోజు సాయంత్రం వెళ్ళి చాం, ఐదుగురు హేమా హేమీ వాటిని పట్టుకోటానికి ప్రయత్నిం లయూ! అవి అంత తేలికగా పట్టు బడలేదు. వాటిని పట్టుకోటానికి అందరం కనీసం ఒక్కొక్క సారయినా బోర్లపడి ఉంటాం.

చివరకు ఒకదాన్ని పట్టుకొని,



దానిమూతికి తాడు కట్టి రంగాయి ఎక్కించాం. రంగాయి స్వతహాగా కాస్త స్థూలకాయుడు. అందుకని గాడిదనడుము ఆబరువుకి కొద్దిగా వంగింది. మా కందరకీ నవ్వు వచ్చింది. మానవ్వుచూసి రంగాయి వుడుక్కొని నన్నొక దెబ్బవేశాడు. నేను "అబ్బ అబ్బ! మమ్మల్ని కాస్త కనిపెట్టి ఉండరా వెధవా" అన్నాను.

ఇంతలోకే గాడిద వెనక కాలితో రాధాయిని తన్నటం, రంగాయిని క్రిందపడేయటం, తాడు వదిలించేసుకొని పరుగెత్తటం జరిగింది. మేము మాత్రం ఊరుకొంటామా? భగీరథ ప్రయత్నంచేసి గాడిదను పట్టుకొని మా దొడ్లో కట్టేశాం.

గాడిద మాయింట్లో ఉన్నదని ఎలా తెలిసిందో ఏమో ఒక చాకలి వాడు మాయింటిమీదకి వచ్చాడు. 'చచ్చానురా' అనుకొన్నాను. గాడిదను ఇవ్వక తప్పింది కాదు. "పనేమో తను చేయించుకోవటం: మేతకేమో దేశంమీద వదిలెయ్యటం" అని మనస్సులో అనుకొన్నాను.

మా బామ్మ వచ్చి "గాడిదల్ని కొంపలోకి ఎందుకు తీసుకు వచ్చావురా, గాడిదా! ఈదఫా తీసుకు వస్తే చంపేస్తా" అన్నది.

గాడిద పోతేపోయింది: ఈసారి కుక్కలమీదకు పోయింది మా దృష్టి. ఒక కుక్కపిల్లను (మామాట వింటుందని) తీసుకొచ్చి ఎవరికీ తెలియకుండా ఒక బల్లకింద కట్టేశాను.

రాత్రి అందరమూ భోంచేస్తుండగా-దాని దుంపతెగ - ఆకుక్కపిల్లకు ఏం వచ్చిందో ఏమో కానీ - అరవటం సాగించింది. "అయ్యో! దైవమా! దానికి తెలియదు కాబోలు, అది అరుస్తే నావీపు విమానం మోత మోగుతుందని" అని మనస్సులో మథన పడుతున్నాను.

అనుకొన్నట్లే ఆ అరుపు మా బామ్మ చెవిలో పడింది. తోక తొక్కిన త్రాచులా లేచిన మా బామ్మ "కుక్కల్నీ, పందుల్నీ కొంపలో పెట్టావురా ఫుండాకోర్" అంటూ నా వీపు శుద్ధిచేసింది. దాంతో కుక్కలకి స్వస్తిచెప్పాం!

ఈవిధంగా మా సర్కస్‌కు ఆదిలోనే ఎన్నో ఆటంకాలు వచ్చాయి. "ఎన్ని విఘ్నాలు వచ్చినా మనం వెనకాడ కూడదు" అని అందరం తీర్మానించు కున్నాం.

ఇవన్నీ అయిపోయాయి. ఇక ఉయ్యాల ఫీట్లమీద పడ్డాం. హైస్కూలులో తడికలకు కట్టిన తీగలుతీసుకొచ్చాం, రాముడూ నేను కలిసి. అవి మెలేసి రెండు ఉయ్యాలలు తయారుచేశాం. మాయింట్లో కోప్పడుతారని, రాముడువాళ్ళింట్లో ఉయ్యాలలు కట్టాం. కాస్త ప్రాక్టీసు చేశాం. ఈమూలనుంచి ఆమూలకు ఊగటం చేతనైంది. ఇంతలోకి రాధాయి ఉయ్యాలమీద నుంచి తృటికాలంలో నేలమీదకు చేరేశాడు. ఉయ్యాల తెగింది. మాకు భయం వేసింది. దేవుని దయవలన వాడికి దెబ్బలు తగలలేదు. ఇంతటితో ఉయ్యాలకు కూడ స్వస్తి చెప్పాం.

తరువాత పల్టీలు, పిల్లి మొగ్గలు ప్రయత్నించాం. నాకొక ఫీటు అప్పచెప్పారు. అదేమి టంటే— దూలం మీద నుంచి తలక్రిందులుగా వ్రేలాడటం. ఈ విషయంలో నాకు విజయంలభించింది. అందరూ నాఫీటును మెచ్చుకొన్నారు. ఈ దెబ్బతో నాకు స్నేహితుల్లో మంచి గౌరవం లభించుతుందనుకొన్నాను.

సర్కస్ పెట్టాం. టిక్కెట్టు కాన్నీ అయితే లాభం రాదని, అర్ధణా పెట్టాం. ఈసారి ఎవ్వరినీ ఊరికే రానీయలేదు. కలెక్షను బేడ అర్ధణా వచ్చింది! ఆమాత్రానికే అందరూ సంతోషించాం. ఎందుకంటే-దీనికి మా పెట్టుబడి ఏమీలేదు.

సర్కస్ మొదలు పెట్టాం. మొదటి ఫీటు నాదే. దూలం పట్టుకొని తలక్రిందుగా వ్రేలాడను. అందరు చప్పట్లు కొట్టారు. "ఉషార్" అన్నారు. 'అబ్బ'-ఏమిటిదీ-? కాలుజారింది. క్రిందపడ్డాను. అంతే. అందరు పారిపోయారు. ఆఖరకు మా సర్కస్ కంపెనీవాళ్ళు కూడా పారిపోయారు. ఏమిటి దారి? పెద్దగా ఏడ్పు వచ్చేసింది. ఏడ్చేశాను.

రోడ్డు మీద పోయే ఆయన ఎవరో వచ్చి నన్ను లేవతీశాడు. నడుం నరిచేశాడు. సోడా యిప్పించాడు. "మరెన్నడూ యిటువంటి పనులు చేయకు" అనిచెప్పి, ఆయన దారిన ఆయన పోయాడు. నేను నెమ్మదిగాలేచి కుంటుకొంటూ యింటికి వెళ్లాను. నావాలకం చూసి యింటిల్లపాదీ దేహశుద్ధి చేశారు.

★

★ పసివాడు ★

(23-వ పేజీ తరువాయి)

నాకా కబురన్నా లేదే! నేను ఏమయి పోతానని?"

"ఏమయిపోతావు? అడవిలో ఉన్నావా, విసున్నా అనటానికి? సరూ! నిన్ను బతిమలాడే ఓపికకూడా లేదు. రాత్రంతా నిద్రన్నమాటలేదు"

"రాత్రంతా నాకూ నిద్రలేదు. ఒకటే జ్వరం" అంటూ ముసుగు బిగించిన సరోజని చూసి విసుక్కుంటూ కిందికివెళ్ళి కాఫీతాగి పైకివచ్చి సరూని పలకరించకుండానే వెళ్ళిపోయాడు. ముసుగులోంచి అంతాచూస్తున్న సరూకి, అభిమానంఆవేశం, రోషం ఎక్కువ అయి ఎక్కిళ్ళతో ఏడుస్తూ పైనించి దిగనేలేదు.

సాయంత్రం కామేశం, పంకజమ్మ, ప్రసాదు, గదిలోకి రావటంచూసి మంచం దిగి మూలగా నిలబడింది.

"కామూ! సరూకి జ్వరంగా ఉంది. చూడరా" అన్నాడు ప్రసాదు. ఆమాటలు విని సరూ వెళ్ళిపోబోతూ ఉండగా పంకజమ్మ ఆపింది. కామేశం సరూనిపరీక్షించేసి "నా చేతికి అందని జబ్బు ఏదో నీకే తెలియాలి" అన్నాడు. పంకజమ్మ పక్కన నవ్వి "మనం పోదాం రండీ" అంటూ కామేశాన్ని పిలుచుకుని వెళ్లిపోయింది.

"కొంప మునిగిపోయినట్లు అలాగ అయిపోయావేం? మామూలు గొడవకేనా నీమాతి బిగింపు?" అంటూ సరూ చెయ్యి పట్టుకు లాగి కుర్చీలో కూలేసి కోపంగా అడిగాడు. సరూ తల వంచుకుని గాజులు సరిచేసుకుంటూ "నావల్లో..." అంటూ ఉండగానే ఆమె మాటల్ని ఆపేసి.

"నీతోటిదేనా ఆవిడ. సిగ్గు సిగ్గు. ఎవరన్నా ఏమనుకుంటారు. పద కిందికి" అన్నాడు.

"నన్ను చంపకండి. నేను రాను"

"నువ్విలా మూలకూచోటం ముభావంగా ఉండటం జబ్బు అన్నాడు కాము తెలుసా?"

"నా బదులు మీరు తిరుగుతున్నారుగా, ఇన్ని ఊళ్లు ఉండగా అతనికి ఇక్కడికే బదిలీ కావాలా, ఇంతకీ నా ఖర్మగాని"

"ఛీ నోరుమూసుకో. మూగదా అంటున్నారు అంతా. బయటికి పోదాంరా"

"మూగదాన్ననే చెప్పండీ, ఒక్కమాటు చెప్పిందే మళ్ళీ మళ్ళీ చెబుతున్నా. మీరు తప్ప నా కంటికి ఇంకెవ్వరూ మనుష్యుల్లాగానే కనపడరు; ఎవరితో మాట్లాడలేను. అంతే. ఇంక నన్ను వాగించకండి" అంటూ చేతులు ముఖానికి కప్పుకుంది, కన్నీళ్ళు కనిపించకుండా.

"ఎంతపిచ్చి నీకు సరూ! నిన్నేం చెయ్యను చెప్పు? కొప్పడనా? విసుక్కోనా, వెళ్ళిపోనా; ఏదీ చెయ్యలేను. ఉత్తపిచ్చి పిల్లవి సరూ నువ్వు. నిన్ను ఏమాత్రం కష్టపెట్టకూడదని అనుకుంటాను గాని...ఉండలేను." అంటూ సరూని పక్కమీద పడుకోబెట్టి దుప్పటి కప్పాడు. "సరూ! ఏదీ ముసుగు బిగించూ, నీ కోపంకూడా ఎంతో ముద్దుగా ఉంటుంది ఇంక నిన్ను కష్టపెట్టను సరేనా; ఏదీ ఇలాచూడు." అంటూ వాగ్దానాలుచేసి ఒప్పించి సరూని నవ్వించాడు. కామేశం ప్రసాదు బాధ తెలుసుకుని రావటం తగ్గించి వేశాడు. సరూ చాల సంతోషంగా ఉంది. సరూ ఆనందం, తన ఆనందంగా ప్రసాదు అందర్నీ మరిచిపోయాడు.

* * *

"సరూ! పిల్లవాడు నీ పోలికా? నా పోలికా?"

"అంతా నీ పోలికేరా" అంటూ అత్తగారు సరూ చేతుల్లోని పిల్లవాణ్ణి తీసుకోగానే.

"అమ్మా! వీణ్ణి నువ్వు పెంచమ్మా. మా ఇద్దరికీ మధ్య తగాదాలు తెస్తున్నాడు"

"పెంచుకోమరా నాకన్న తండ్రిని.ఏం తగూలు తెస్తున్నావే నాన్నా" అంటూ తల్లి పిల్లవాణ్ణి ఉయ్యాలలో పడుకోపెట్టి ముద్దులాడుతూ ఉండగా శారద పిలిచిన కేకలకి కిందికి వెళ్లింది.

"ఏమండీ! కాఫీ తేనా!"

"నీ ఇష్టం, నీ చిత్తం. ఉయ్యాల్లో వాణ్ణి అడుగు వాడు ఆజ్ఞఇస్తేనే కదూ నువ్వ కదిలేదీ"

"అదేమి టండీ అలా అంటారు"

"ఏంఅన్నాను.నువ్వన్న మాటికంటేనా! నేను అసలు ఉన్నానో లేదో నీకు తెలియకుండా ఉంది. నా సంగతే నీకు పట్టలేదు, నావైపు తిరిగన్నా చూడవు."

"పోదురూ మరీని. వాడిని నేను చూడక ఎవరు చూస్తారు?"

"అదే నేనూ అనేదీని, వెధవ ఇంత ఉన్నాడు. నీ మనస్సునీ, నిన్నూ, అంతా తనవైపు లాక్కున్నాడు, నేను ఏకాకిని"

"అవేం మాటలు, ఊరుకోండీ"

"ఆహా...ఊరుకోను నవ్వులుకాదు తెలిసిందా; నా సంగతీ నన్ను తప్ప ఇంకెవ్వరినీ చూడనని నువ్వే అన్నావా? చూడకూడదు అంతే." అంటూ ప్రసాదు లేచి కోపంతో పచార్లు చేస్తూంటే సరూ భయపడిపోయి, పసివాణ్ణి ఉయ్యాలలో పడుకోపెట్టి ప్రసాదుని కుర్చీలో బలవంతంగా కూచోపెట్టి తల నిమురుతూ కన్నీళ్ళతో "వాడు మీవాడు కాదా? వాడిని వదిలి ఉండగలరా మీరుమాత్రం......" అంటూ ఉండగా పసివాడు గుక్కపట్టాడు. ఉయ్యాలలోని పిల్లవాణ్ణి ఎత్తుకుని సమాధానపరచడం చాతగాక ప్రసాదుకి అందించింది.

"తీసుకోండి అబ్బ! ఇంత కోపంఅయితే ఏం చెయ్యను"

"అమ్మకి ఇచ్చేసిరా, నానించి నిన్ను దూరం చేశాడు వాడు. నన్ను ఎవరుచూసుకుంటారు"

"ఎవరినిరా" అంటూ తల్లి రాగానే ఇద్దరూ సిగ్గుపడుతూ, పసివాణ్ణి ఆవిడచేతికి అందించారు. ★

★ గోడమీద బొమ్మ ★

(19-వ పేజీ తరువాయి)

దాలమ్మ అలావుండే చిరాకు వ్యక్తం చేసే గొంతుకతో, "నవ్వూ అంతే తాతా? నీకేం తెలుసు—ఆబాబు ఎంతమంచోడో! అంతపెద్ద మాటాడిందాయమ్మ! ఆయమ్మకేం బాగున్నాది?"

ముసలాడు హఠాత్తుగా, "ఎవురి బాగు ఆలదగ్గరే వుంటాది." ఈ సారి దాలమ్మ తలయెత్తింది. దుఃఖపు జీరలు గొంతుకలో మిళితమైనాయి. "ఆడు సచ్చిపోనాక ల్లిల్లు బిచ్చమెత్తుకున్నాను. పిల్లలతో మాడిపోనాను. ఎవురూ నాపిల్లలకి బుక్కెడు గంజి, బటపాత ఎయ్యలేదు. ఈబు,' దర్మతండ్రి అడక్కుండానే నా కొడుక్కి జీతంలో ఏసినాడు. నా పిల్లలకి, నాకు ఒళ్ళు కప్పినాడు! ఆబాబుని......" దాలమ్మ చివర కన్నీరు తెచ్చుకుని వెక్కుతుంటే ముసలాడన్నాడు. "ఆరాముడికే కట్టాలు తప్పినాయి కావు. ఎవురి కట్టాలు వారికున్నాయి. ఒకరి నసేం నాథం?" ముసలాడు సవాలుచేసినట్లు * అన్నాడు. "సేతనైతే అక్కడికెల్లి ఆ యింటోలనీ మంచీసెడ్డా అడిగి రాకూడదూ?"

దాలమ్మ చప్పున లేచి వంగొని బయటకువచ్చి, "సూస్తుండు" అంటూ వెళ్ళిపోయింది. ముసలాడు దైవచింతనలో పడ్డాడు.

దాలమ్మ తిరిగివచ్చేసరికి ముసలాడు పది కీర్తనలు పాడేశాడు. ఏవమ్మా అంటే దాలమ్మ మాట్లాడలేదు. ముసలాడు నగర్వంగా, "నూ కావా! కాకిని నా వి వాంసంటూరా? శోకం గుడ్డిది కాదమ్మ దాలీ!"

దాలమ్మ చిరాకుగా అంది, "ఎళ్లిన తోవనే వచ్చినాను."

"ఎవురేం సెప్పనేదూ?"

"ఆ జవురో బారి బుగ్గలబాబూ! తలుపు తీసి పోముండా యిక్కడ బిచ్చమెయ్యరని తలుపేసుకున్నాడు!"

"అందుకేలుపొచ్చినావు?"

"మరేం సేస్తును, ఆ పొరుగుయింటి తలుపులూ ఏసేవుంటే!"

ముసలాడు పకపక నవ్వాడు, "అయ్యో! దాలీ! ఎదుకంమీద ఎల్లాలిగాని, రేపు సూద్దాంనే."

మరుచటిరోజు వుదయం తొమ్మిదిగంటలకు తాత, దాలితో సహా గాజులవీధికి వచ్చాడు. "పాపిష్టోడు అన్న అమ్మ యిల్లు సూపించి యెళ్ళిపోమ"న్నాడు. దాలమ్మ వెంకట్రావు యిల్లు చూపించి వెళ్ళిపోయింది.

తాత ముఖానికి ప్రేళ్ళడు వెడల్పుతో తిన్నగా కుంకుమబొట్టుపెట్టి వున్నాడు. మాసిన తెల్లగుడ్డ పంచెకట్టు కట్టి నడుంకు కషాయరంగు గుడ్డ చుట్టాడు. రాత్రివేసిన చింకి బనియనే వుంది. కుడిచేతిలో కర్ర, ఎడమచేతిలో సిల్వరు గిన్నె వుంది. ఎండలో పట్ట బుర్ర తళక్ మని మెరుస్తోంది. వాతం వల్ల పాదాలు, కాళ్లు కొద్దిగా పొంగి వున్నాయి. ఒకప్పుడు బలిష్టమైన మనిషని చూడగానే చెప్పవచ్చు.

రవణమ్మ యింటి వాకిట నిల్చుని, త్రెంచి త్రెంచి ఆగి ఆగి వచనరూపంలో మొదలుపెట్టాడు.

"తల్లీదండ్రికి దండం మొక్కేవాడే కొడుకు.

ఏలుకోసిన ఏకలవ్యుడే బలేశిష్యుడు
అబద్ధమాడని ఆ దర్మరాజే దేముడు.
నీతికి నిలిసిన సీతమ్మ తల్లే దేవత!

ఈ వేదసారాన్ని పూర్వకంఠంతో అరచినా రవణమ్మ బయటకు రాలేదు. ముసలాడు స్వరం హెచ్చించి,

"దేముడు గుడ్డివాడు కాదమ్మా! మనిషి గుడ్డివాడు బాబయ్యా! ప్రభువు ఆనందానికి యీదీనున్ని రచ్చించండి. అపరాదిని! ఈ మట్టిబొమ్మ పిండయ్యేవరకూ మీరే రచ్చించాలి!"

ఇంతలో రవణమ్మ బయటకు వచ్చింది. సిగ్గెకడు బియ్యం పుచ్చుకుంటూ, దీర్ఘంతో, "లచ్చిందేవిలా వున్నావమ్మా! దర్మమెరిగిన వాళ్ళకి దేముడు మేలెంచుతాడమ్మా! పేదారోదాకి సూసినవోళ్ళే మనుషులమ్మా!" ముసలాడు చటుక్కున ప్రసంగంలోనికి దిగాడు. "అమ్మా! ఈ పొరుగు తలుపేసుంది!"

"ఆయింటి యజమాని పోయాడు! బిచ్చమెయ్యరు! వెళ్లకు తాతా!"

"రామారామ! సాలామంచి బాబని యిన్నాను. మాలాంటోళ్ళకి కాలం వస్తోందా, పోతూందాతల్లీ! ఆ బాబుకేం బంగారం లాంటిపిల్లలు!"

రవణమ్మ మూతి విరచి, "బంగారం! వున్న వొక్కడే, పాపిష్టోడు."

"అకేంటి తల్లీ! నీ నోటే ఆమాటొస్తే నిజమే! అంత పాపిష్టోడమ్మా! తండ్రి కేటి చేసినాడో!"

"తక్కువచేశాడా! పోయేతండ్రిని వదలి కోపంతో పైవూగుపోయాడు."

"అయ్యో! మా యీదిలో ఎవురికీ బాగు లేకపోతే మేం యింకెక్కడికి ఎల్లటం! అంత కోపం ఎందుకమ్మా బాబుకి?" అంటూనే ముసలాడు వరండాలో కూర్చున్నాడు. ముఖస్తుతితో రవణమ్మ రొట్టెలా పొంగి, లోపలకి వెళ్ళి పీఢ గుమ్మంకు ఆనుకుని నిల్చుని అన్నది.

"దొంగని, చేతగానివాడని, ఆస్తి వాడి చేతి కప్పగించలేదు. అదీ కోపం! బాబ మరదిమీద, పెళ్ళాంమీద విరుచుకపడతాడు. తండ్రినిమాత్రం ఏం బాగా చూశాడు?"

ముసలాడు మళ్ళీ అడిగేముందు ముఖస్తుతి చేశాడు.

తరవాత ఒక్కొక్క ప్రశ్నతో ఆయింటి భోగట్టా అంతా మనుషులపేర్లతోసహా తెలిసికొని రవణమ్మను దీవించి మరీ కదిలాడు. (ఇంకావుంది)

★



"గుమాస్తా" చిత్రం దర్శకుడు, కెమేరామాన్ శ్రీ ఆర్. ఎమ్. కృష్ణస్వామి.



దిక్కూ మొక్కూ లేని ముత్తు స్కూలు ఆవరణలో కూర్చుని ఏడుస్తున్నాడు.
"పెంపుడు కొడుకు"లో కంజామోహన్.

★ "గుమాస్తా" సమీక్ష ★

ఈ నెల 14 వ తేదీన విడుదల అయిన అరుణావారి "గుమాస్తా" ఈఏడాది వెలువడిన తెలుగు చిత్రాల్లోకల్లా ఉత్తమమైనదని చెప్పవచ్చు. ఈ చిత్రంతో మన సినిమాకళ మరికొన్ని అంగలు ముందుకు వేసింది. ఈ చిత్రం సాంఘిక చిత్రాలకు ఒక కొత్త ఒరవడి పెట్టగలదు. ఇది ఆర్థికంగా విజయవంతమైతే తెలుగుసినిమాల భవిష్యత్తు తలుచుకొని నిట్టూర్పు విడవవలసిన అగత్యం ఉండదు.

"గుమాస్తా" చిత్రం బాగుండటానికి కథ, సంభాషణలు రచించిన ఆత్రేయ గారినీ, డైరెక్షన్, ఫొటోగ్రఫీ నిర్వహించిన ఆర్. ఎమ్. కృష్ణస్వామిగారినీ, ముఖ్య కారకులుగా పేర్కొనాలి. ఆత్రేయగారు తమ "ఎన్. జి. ఓ." నాటక కథను ఆధారంగా చేసుకొని ఈ చిత్రానికికథ రాశారు. ఒకబీద గుమాస్తా ఉద్యోగం పోగొట్టుకుని, సంసారభారం మోయలేక, భార్యాబిడ్డలతో సహా ఆత్మహత్యకు పాల్పడాలనే ఆలోచనచేస్తాడు. ఈ ప్రయత్నంలో పోలీసులకు పట్టుబడి జైలుకు వెడతాడు. ఇది ఈ చిత్రంలోని ప్రధానేతివృత్తం. ఈ ఇతివృత్తాన్ని ఇలాగే సినిమాగా తీస్తే నూటికినూరుపాళ్లు వాస్తవిక చిత్రం తయారై వుండేది. ఈ రోజుల్లో అమాంతంగా అటువంటి చిత్రం తీయటం సాహసమని భావించి కాబోలు నిర్మాతలు బాక్సాఫీసుతో రాజీపడ్డారు. తత్ఫలితంగా ఆత్రేయగారు గుమాస్తా ఇతివృత్తానికి గుమాస్తా చెల్లెలు ఇతివృత్తంకూడా జోడించారు. 16 వేల అడుగులకు పైబడిన చిత్రం తయారైంది. గుమాస్తా చెల్లెలుకు గుండె జబ్బుతో వున్న ఒక యువకుడితో వివాహమవుతుంది. భార్యాభర్తలు మొదటిరాత్రి రహస్యంగా కలియటం, మర్నాడే భర్త గుండె ఆగి చనిపోవటం, భార్య గర్భవతి కావటం, సంఘం ఆమెను వ్యభిచారిణిగా పరిగణించి వెలివేయటం, చివరికి ఆమె భర్త రాసుకున్న డైరీ మూలంగా ఆమె సచ్ఛీల అనేవిషయం బయటపడటం జరుగుతుంది. ఈ కథ "జీనత్" అనే హిందీ సినిమానుండి గ్రహించబడిందని తెలుస్తోంది. నిజానికి అది మరొక చిత్రంగా తయారు కాగల కథ అయినందువల్ల, అసలు కథకు కొంచెం ఎడంగా వుండిపోయింది. ఇందువల్ల అసలు కథలోని సాంఘిక సమస్య పలచబారింది. గుమాస్తాకు సంబంధించినంత జీవితానికి దర్పణం లాంటిదయితే ఈ రెండో కథ కేవలం కట్టుకథలజాతికి చెందినది. చనిపోయిన



ముసలి జమీందార్ భుజంగరావు సంతానాన్ని అమిత ఆప్యాయంగా లాలిస్తూ కన్నతల్లిలాగే చూసుకుంటోంది పార్వతి. వినోదా వారి "దేవదాసు" లో సి. యస్. ఆర్; సావిత్రి.

★ "గుమాస్తా సమీక్ష" ★

"రవి" (రామశర్మ) తాలూకు డైరీమీద అతనిభార్య సుఖదుఃఖాలు ఆధారపడి వుండటం, పోయిన ఆడైరీని సంపాదించటం తప్ప వేరే ప్రయోజనం లేని "బ్రదర్" (శివరాం) పాత్రను సృష్టించటం, వితంతు సోదరికి అండగా నిలబడిన "గోపీ" ఊరగాయలవ్యాపారం చేసి మిలియనీర్ కావటం, ఇత్యాది అంశాలన్నీ కృత్రిమంగానే కనిపిస్తాయి. అయితే మన సినిమాలు ఇటువంటి కట్టుకథలతోనే నిండి వున్నందువల్ల "గుమాస్తా" చిత్రాన్ని ప్రత్యేకంగా విమర్శించవలసిన అవసరంలేదు. కాగా ఆకట్టుకథనే ఔచిత్యం పాటిస్తూ హృదయంగమంగా చిత్రించినందుకు దర్శకుణ్ణి అభినందించాలి.

ఇకపోతే గుమాస్తాకు సంబంధించిన కథవున్నది. ఈ కథా-చిత్రణం మన సినిమాల్లో అపూర్వమని చెప్పాలి. ఇంతకుముందు దారిద్ర్యాన్ని ఎవరూ చూపించలేదని కాదు. దాదాపు ప్రతి తెలుగు-చిత్రంలోనూ బీద పాత్రలు కనిపిస్తాయి. అయితే ఆ పాత్రల దారిద్ర్యంకంటె, వాటిని సృష్టించిన దర్శకుల, రచయితల మేధా దారిద్ర్యం మన నెక్కువగా బాధపెడుతుంది. ఈచిత్రంలో అలాకాదు. గుమాస్తా, అతని భార్యాబిడ్డలు అనుభవించే దారిద్ర్యం నిజమైనదనే భావం మనను విడనాడకుండా వెన్నాడుతుంది. వేటకుక్కల్లాగ అప్పులవాళ్ళు గుమాస్తాను పట్టుకుని పీడిస్తారు. అప్పులవాళ్ళతో దీనంగా, నిస్సహాయంగా మాట్లాడే గుమాస్తా, ఆక్రోశమంతా ఇంట్లో భార్యమీద, పిల్లలమీద, చెల్లెలుమీద, తమ్ముడిమీద ప్రదర్శిస్తాడు. భవిష్యత్తుపై ఆశలతో గడిపిన బాల్యదినాలు తలుచుకుని కుమిలిపోతాడు. జీవితంలో ఒక్కదినమైనా ఏచింతా లేకుండా సుఖంగా గడపగలనా అని నిట్టూరుస్తాడు. క్షణక్షణానికీ చావే మేలనుకుంటాడు. బొమ్మకోసం వ్యథనివేధించే పిల్లలమీద కసి అణుచుకుని, చిరునవ్వు నవ్వి వారిని బావిలోపడవేసి తనూ, భార్యా విషం పుచ్చుకుని చనిపోదామని భావిస్తాడు. లోకానికి, అపకీర్తికీ, అవినీతికీ జడుస్తూనే లొంగిపోతాడు. ఈ పాత్రీకరణం అద్భుతంగావున్నది. పాత్రల బాహ్యప్రవర్తనకూ, మానసిక ప్రవర్తనకూ గల సంబంధాన్ని ఇంత చక్కగా మనవారెవరూ చిత్రించలేదు. ఇతర చిత్రాల్లో పాత్రలు సినిమాకోసం దారిద్ర్యం నటిస్తాయి. ఎంత బీదపాత్రలైనా సిల్కుబట్టలు ధరిస్తారు; విశాలమైన ఇళ్ళలో నివసిస్తారు; విరహగీతాలు ఆలపిస్తారు ; ఎవరికీ అందని ఆదర్శాలు, నీతి సూత్రాలు వల్లిస్తారు ; తిండినిగూర్చి తప్ప మిగతావిషయాలన్నీ ఆలోచిస్తారు. ప్రేక్షకులకు వారు బీదవారని నమ్మకం ఎలా కలుగుతుంది మరి ?


గుమాస్తాపాత్రను చిత్రించినంత వాస్తవికంగా మిగతా పాత్రలను చిత్రించలేదు. అయినా గుమాస్తా తమ్ముడు "గోపీ" (మనోహర్) చెల్లెలు "సుశీల" (పండరీబాయి) పాత్రలు మన్నిబలంగా ఆకర్షిస్తాయి. గోపీ సంఘాన్ని ద్వేషిస్తాడు; సంఘానికి డబ్బేకాని, నీతి అక్కర్లేదని వాదిస్తాడు. సంఘాన్ని లొంగదీసుకోటానికి ధనం ఆర్జిస్తాడు. అయితే చూస్తూ చూస్తూండగా అతడు లక్షాధికారి ఎలా అయ్యాడు ? ఏ పెట్టుబడీ లేకుండా లక్షలు సంపాదించాడంటే ఎన్నో అవినీతి మార్గాలు తొక్కివుండాలి. సంఘంయొక్క అవినీతిలో పాల్గొనకుండా రూపాయిని లక్షరూపాయిలు చెయ్యటం అసంభవం. ఆవిషయం కూడా చూపిస్తే గోపీపాత్ర మరొక అపూర్వ చిత్రణం అయ్యేది.

నటీనటుల్లో పండరీబాయి అవలీలగా ఫస్టుమార్కు కొట్టేస్తుంది. ఆమెనటనలో నిగ్రహంచూసి ఆశ్చర్యం కలుగుతుంది. ఇంతచక్కటి దుఃఖాభినయం, ఏ ఇతర తారా చెయ్యలేదనిపిస్తుంది. *Undertones* లో వెలువడే ఆమె మాటలు వింటుంటే జీవితపు బండరాయికింద చితికిన వ్యక్తినే చూస్తున్నట్టుంటుంది. కన్నడనటి అయినా పండరీబాయి స్వచ్ఛమైన తెలుగు ఉచ్చరించింది.

తరవాత పేర్కొనవలసింది నాగయ్యగారిని. మధ్య తరగతి కుటుంబీకునిగా చక్కగా నటించారు. తరవాత స్థానం మనోహర్‌ది. కాని అతని నటనను అతని తెలుగు ఉచ్చారణ చెడగొట్టింది.

ఈ చిత్రంలోని ముఖ్య లోపాల్లో ఇదొకటి. తమిళనటీనటుల తెలుగుతో తెలుగు వాతావరణం రాకుండాపోయింది. ఈ విషయంలో మన నిర్మాతలు జాగ్రత్త పడకపోతే చిత్రాలు దెబ్బతినే అవకాశం ఉన్నది. తెలుగు చిత్రాల్లో తెలుగు నటీనటులనే బుక్ చెయ్యాలి.

ఆత్రేయగారి సంభాషణలు ప్రత్యేకించి ప్రశంసార్హంగా వున్నాయి. గుమాస్తా జైలునుండి విడుదల అయి "చిన్న జైలునుండి పెద్ద జైల్లోకి పోతున్నాను," అంటాడు. సుశీల తన కూతురికి పెళ్ళి నిశ్చయం చేయమని అన్నను అడుగుతూ "ఆ అబ్బాయి ఆరోగ్యం సంగతి కనుక్కుంటావుకదూ?" అని అడుగుతుంది. చిత్రంలో ఇలాటి పదునైన, సహజమైన సంభాషణలు ఎన్నోవున్నాయి. పాటలు కూడా మామూలు సినిమాపాటలకంటె ఒక



ఉత్తమ సంగీత విద్వాంసులు: విద్వత్పోషణ పథకం క్రింద రాష్ట్రపతి రాజేంద్రప్రసాదుగారి నుంచి బహుమతిగా తలా 1000 రూ. ల పారితోషికమూ, సనదులూ అందుకొన్న శ్రీ ద్వారం వెంకటస్వామినాయుడు, సెమ్మంగుడి శ్రీనివాసయ్యరు, ఉస్తాద్ హఫీజ్ ఆలీఖాన్, కేసర్బాయ్ కేర్కార్ గార్లు.

మెట్టుపైనే వున్నాయి. సంగీతం చెప్పకో తగ్గది కానందువల్ల పాటలసంఖ్య తగ్గించి వేస్తే బాగుండేది. తండ్రి చనిపోయినప్పుడు సుశీల ఏడుస్తూ పాడినపాట ఔచిత్య హీనంగావుంది. గుమాస్తా తన పిల్లల్ని బావిలో పడవెయ్యటానికి వెడుతూ అంత రాత్రిలో కలిసిపాడిన పాటకూడా అంతే. కథ క్లైమాక్సులో ఉన్నప్పుడు పాటపెట్ట కూడదు; అందులో పాత్రలచేత అసలు పాడించగూడదు. అలాగే బిచ్చగాడు పాడిన పాటకూడా.

కృష్ణస్వామిగారి దర్శకత్వం, ఫొటోగ్రఫీ అంతటా బాగున్నాయి. సన్నివేశాలకు సరిపడిన లైటింగ్ యివ్వటంలో ఆయన ప్రతిభ గోచరిస్తుంది.

సుశీల పెళ్ళిమాటవిని ముసలి తండ్రి సంతోషం పట్టలేక చనిపోయిన సంఘటన అనవసరం. ఒకవేళ అవసరమైతే ఇంతకంటే బాగా తీసివుండవలసింది. చిన్న పిల్ల బావిలో పడిపోగానే గుమాస్తా అరెస్టు కావటం, గోపీ ధనవంతుడు కావటానికి పట్టినకాలం మొదలైనవి కొంత వివరంగా వుండవలసింది.

తెల్గుగు సినిమాలు హిందీ సినిమాలనుండి కొన్ని అవలక్షణాలు ఎరువు తెచ్చుకుంటున్నాయి. వినోదంకోసం అంతర్నాటకాలు ప్రవేశపెట్టడం ఒకటి. ఈ నాటకాలు ఏ స్టేజి మీదా సాధ్యంకానంత సినిమాటిక్ గా వుంటాయి. పైగా అవి కథను నిలబెట్టేస్తాయి. ఈ లక్షణం "గుమాస్తా" లోనూ వున్నది.

మొదట్లోనే చెప్పినట్టు ఈచిత్రం రెండు కథల అతికింపుగా కనిపించిపోతుంది. గుమాస్తా జైల్లో పడటంతో అతని కథ అయిపోయినట్టే. ఆ తరవాత కథ సుశీల పాత్ర చుట్టూ తిరుగుంది.

పైన చెప్పబడిన లోపాలుకాక. వివరాల్లోకిపోతే చిన్న చిన్న లోపాలు కొన్ని వస్తాయి. ఇన్నిటినీ కలిపి చూసినా "గుమాస్తా" చిత్రం బాగున్నది. ఇందుకు అరుణా ఫిలింస్ వారిని అభినందిస్తున్నాము.

★

పంకజమల్లిక్

సంగీతదర్శకుడు పంకజమల్లిక్ గతచినల 17 వ తేదీన మద్రాసు వచ్చాడు. ట్రిప్లికేన్ నేషనల్ గరల్స్ హైస్కూలు ఆవరణలో పాటకచేరీ ఏర్పాటు చేయబడింది. ఆ సందర్భంలో పంకజమల్లిక్ రెండు గంటలసేపుపైగా పాటలుపాడి శ్రోతలను ఆనందంలో ముంచివేశాడు. "మంజిల్", "కపాలకుండల" రోజులనుండీ అఖిల భారతఖ్యాతి ఆర్జించిన పంకజమల్లిక్ ఈరోజుకీ సినిమా సంగీతంలో అగ్రగణ్యుల్లో ఒకడుగానే నిలబడ్డాడు. బెంగాలీ సినిమా సంగీతానికి ఒక ప్రత్యేకత వున్నది. హిందీ, తెలుగు మొదలైన సంగీతాల్లాగకాక అది పాశ్చాత్య సంపర్కం పొందికూడా బెంగాలీ తనం పోగొట్టుకోలేదు. బెంగాలీ కవిత్వంలో వలెనే సంగీతంలోకూడా 'లిరిసిజం' ఎక్కువ.

పాటకచేరీలో పంకజమల్లిక్ ప్రసిద్ధి పొందిన తన రికార్డు పాటలు చాలా పాడాడు. రికార్డుల్లోవలె ముక్తసరిగా కాకుండా, స్వేచ్ఛాలాపనచేసి ఆ పాటలు అదివరకు వినివిని ఉన్నవారికికూడా కొత్త అనిపించేట్టు చేశాడు. ప్రతి పాటకూ హర్షధ్వనులు చెలరేగాయి.

★

ప్రశ్నలు..సమాధానాలు

దేవకిరామ సుబ్బారావు—వినుకొండ.

కమ్యూనిస్టు పార్టీవారు దేముడంటే అసలు లేనేలేడని వాదిస్తారే వారి నాయకుడు జోసఫ్ స్టాలిన్ చరమదశలో వున్నప్పుడు కమ్యూనిస్టు పార్టీ దేముని ప్రార్థించింది. ఎందుచేత?

—దేవుని ప్రార్థించింది కమ్యూనిస్టు పార్టీ కాదు; రష్యాలో ఉన్న క్రైస్తవ మతాను యాయులు.

*　　*　　*

మహారెడ్డి వెంకటేశ్వరరావు—బందరు.

సోవియట్ రష్యాలో ఒక్క పార్టీ మాత్రమే ఉన్నదని 25-2-58 పత్రికలో సమాధాన మిచ్చారు! అయితే రష్యాని యంతృత్వ దేశమా?

—అవును; రష్యాలో శ్రామిక వర్గ నియంతృత్వం ఉన్నది.

*　　*　　*

ఎ. వి. ఎన్. మోహనరావు—గుంటూరు.

మద్రాసులో ముఖ్యముగా చూడదగినవి ఏవో సెలవిస్తారా మహాశయా?

—కూవంనది; బస్సులవద్ద, హోటళ్ళ వద్ద, పేవ్ మెంట్లమీద మూగే బిచ్చగాళ్లు; శుభ్రమైన రోడ్ల పక్కన కనిపించే మురికి సందులు; మేడలవెనకాల దాక్కున్న నరక కూపాలవంటి ఇళ్ళు, మొదలగునవి.

*　　*　　*

మాదిరెడ్డి రంగనాథరావు—బందరు.

కొన్ని దేశాలలో పగలైనపుడు, కొన్ని దేశాలలో రాత్రి అవుతుందంటారు. రాత్రి, పగలు, రెండూ కలిసిన ప్రదేశం ఎచ్చట వుంది?

—రాత్రి పగలుగా, పగలు రాత్రిగా మారబాబోయే సమయాల్లో, అంటే ఉదయ సంధ్యావేళ, సాయం సంధ్యావేళ మీరడిగిన ప్రదేశంఎక్కడపడితే అక్కడే కనిపిస్తుంది.

*　　*　　*

కే. వి. రత్నం—భీమవరం.

"భార్య" - "భర్త" నిర్వచనము లిమ్మనది?

—భరింప బడేది భార్య - భరించేవాడు భర్త - భరించేది స్త్రీ అయితే, "భరా" అంటేచాలు.

స్త్రీకి విద్య అవసరమా? అనవసరమా?

—స్త్రీకి విద్య అవసరమా, అనవసరమా?



ఎ. వి. ఎమ్. వారి "వదినె" లో నాగేశ్వరరావు, సావిత్రి.

వదినను హత్యచేసినట్లు నేరం మోపబడి అరెస్టు అయ్యాడు మరది.

అనే విషయం తెలియని పురుషులకు జ్ఞానం కలుగవలెనంటే ముందుగా స్త్రీలకు విద్య అవసరం.

*   బ   *

రుద్రవరపు వాసుదేవరావు—

చెరుకుపల్లి.

అల్లాడి కృష్ణస్వామి అయ్యరు ప్రముఖ తెలుగు న్యాయవాదా! లేక తమిళ న్యాయవాదా?

—వీరు పుదూరు ద్రావిడ బ్రాహ్మణ శాఖకు చెందినవారు. వీరు ఆంధ్రదేశ స్థిర నివాసులైన ద్రావిడ శాఖలలోనివారు - ఆంధ్రులకు తమిళులు సన్నిహిత సోదరులని ఋజువు చేయగల శాఖకు చెందినవారు. వారి వాడుక భాష తెనుగు. ఈ న్యాయవాదిని గూర్చి ఆరీతిగా సందేహించడం న్యాయముకాదు.

*   *   *

బైరెడ్డి రామరెడ్డి—పెద వాల్తేరు.

భారతదేశం కమ్యూనిస్టు పరిపాలనంక్రిందికి వస్తే భవిష్యత్తు ఎలా ఉంటుంది?

—భారతదేశం కమ్యూనిస్టు పరిపాలన క్రిందకువస్తే, అప్పుడు కమ్యూనిస్టు తత్వం అనేది ఏ ధోరణిలో ఉంటుంది? ఇదికూడా ఆలోచించాలి. వేదమతంగల యీ దేశంలో యీ హిందూ తత్వంలోనే యితర తత్వాలన్నీ, లీనమైపోతాయి. గంగానదిలో ఎన్ని ఉపనదులు కలిసినా, గంగానది గంగానదిగానే ఉంటుంది. ఉపనదులే అప్రధానములై ఉంటాయి. ఈ భారతదేశపు పూర్వచరిత్రనుబట్టి పై రీతిగా భవిష్యత్తును ఊహించి చెప్పవచ్చు.

*   *   *

గోలి కేశవరావు—వట్లమూరు.

జ్వరం తగ్గినతరువాత పథ్యం పుచ్చుకొన్న రోజున వెంటనే నిద్రపోగూడదంటారు, ఎందుచేత?

—పథ్యం పుచ్చుకొన్న రోజున కదలకుండా పగటిపూట నిద్రపోతే, ఆహారం జీర్ణం కాకపోవుటయున్నూ తిరిగి జ్వరం వచ్చుటయున్నూ సంభవించగలదు. కాని, నిద్రపోయి నప్పటికీ జీర్ణం కాగల తేలిక ఆహారమే యివ్వాలి.

*   *   *

ఏ. సుదర్శన ప్రసాద్—భట్ల

ముగుటూరు, (ప. గోదావరి జిల్లా)

మగవారికి వయస్సు వచ్చేసరికి మీసం గడ్డం వస్తాయి. ఆడవాళ్ళకు రావటం లేదు-కారణం ఏమిటి?

—దీనికి పాశ్చాత్యశాస్త్రజ్ఞులు కొందరు ఒకవిధంగా తత్వవిమర్శ చేశారు. కాల్షియం అనబడే సున్నపుపదార్థం విశేషంగా శరీరమునందొక ముఖ్యధాతువుగా ఉండవలెను. వయస్సు వచ్చినతర్వాత ఈ ధాతువు శరీరంలో సమృద్ధిగా ఉత్పత్తియగుట ప్రారంభమగును. అప్పుడిది ఎక్కువగా శరీరంలో ఎముకపుష్టికై వినియోగమగును. ఇంకా హెచ్చుగా ఉన్నధాతువు కొంత శరీరముమీది రోమముల వృద్ధికి వినియోగమగును. స్త్రీలకు వయస్సు వచ్చినతర్వాత పిండాశయములోని పిండబీజములకు కాల్షియం ఎక్కువగా వినియోగమగును. అవి ఋతుకాలమునకు ఉత్పన్నమగుచుండును. కాల్షియం ధాతుపదార్థ వినియోగ వ్యత్యాసమే యిందుకు కారణమన్నారు.

*   *   *

మజుందార్ శేషాచలపతిరావు

ఖరగ్‌పూరు.

శ్రీ పాలగుమ్మి పద్మరాజుగారికి ప్రపంచ కథానికల పోటీలో ప్రథమ బహుమతి వచ్చినదని నా మిత్రుడూ, ద్వితీయ బహుమతి యని నేనూ వాదించాము. ఇందులో ఏది నిజం?

— ద్వితీయ బహుమతి వచ్చిన దను మీవాదన అద్వితీయము.

*   *   *

కృష్ణన్ కందుకూరు.

"లైట్ ఆఫ్ ది వరల్డు" అని బిరుదునందిన వారెవరు?

—"నూర్‌జహాన్" అనే మాటకు "లైట్ ఆఫ్ ది వరల్డు (జగత్కాంతి) అని అర్థం. ఈమె మొగలు చక్రవర్తియైన జహాంగీరు యొక్క భార్య.

*   *   *

గో. సత్యనారాయణ

కాంతాబండి (ఒరిస్సా)

రాత్రిళ్ళు దోమలు ప్రత్యేకంగా కర్ణేంద్రియములవద్దనే తమ సంగీత సారస్యమును చూపించుచుండును ఎందుచేత?

—దోమలు మన శరీరంమీద వ్రాలి మన రక్తమును పీల్చుటకు ప్రయత్నిస్తాయి. బహుశః ముఖభాగంమీది చర్మము పలుచగానుండుటవల్ల ముఖముచుట్టూరుఝంకారం చేస్తూ తిరుగవచ్చును. ఆ దోమల ఆలాపన కర్ణాటకబాణీలో ఉన్నదనిన్నీ ఆ సంగీతంలో సారస్యం ఉన్నదనిన్నీ మీ ప్రశ్నాంతర్గత భావమైనయెడల ఆ కర్నాటక మాధుర్యానికి కర్ణేంద్రియములే నిర్ణీతస్థానం.

*   *   *

ఆర్. స్వర్ణలతా మాలతీ కుమారి,

సికింద్రాబాద్.

కృష్ణదేవరాయలు ఆంధ్రుడని నేను కర్ణాటకుడని నా సోదరుడు వాదించుచున్నాము. మీ అభిప్రాయమేమి?

—కృష్ణదేవరాయలు కన్నడంలో బాగా సంభాషించేవాడు. ఆయన కన్నడంలో కూడా ప్రబంధాలు వ్రాశాడు. ఆయన తెనుగులో పండితుడు. కనుక మీ ఇద్దరి వాదనలను సిద్ధాంతాలను కలిపితే కృష్ణరాయల స్వరూపం వస్తుంది. ఆయన కన్నడాంధ్రుడు.

*   *   *

శ్రీ టి. యస్. నారాయణరావు—

గుంటూరు.

భారతంలో పాండవులు అశ్వమేధ యాగం కొరకు అశ్వమును వదలినప్పుడు ఆ అశ్వము ప్రమీల రాజ్యములో ప్రవేశిస్తుంది. అది అచ్చగా ఆడవాళ్ల రాజ్యమయితే సృష్టి ఎట్లా జరిగిందండీ?

—ఇది జైమినీ భారతంలోని కథ. కందుకూరి వీరేశలింగంగారు ఆడ మళయాళం గురించి వ్రాసినది చదవండి. ★

"ఆనందమఠ్"

తమిళంలోకి డబ్ చేయబడిన "ఆనందమఠ్" చిత్రం మద్రాసు అశోక్, భారత్ టాకీస్‌లలో ప్రదర్శించబడుతున్నది. పృధ్వీరాజ్, భారత్‌భూషణ్, గీతాబాలి మొదలైనవారు నటించారు. "భూలీనై" వంటి ఉత్తమ బెంగాలీ చిత్రాలుతీసిన హేమేన్ గుప్త దర్శకుడు. గాయకుడుగా ప్రసిద్ధికెక్కిన హేమంత కుమార్ ముఖర్జీ సంగీత దర్శకుడు. బంకించంద్ర రాసిన నవల ఆధారంగా ఫిల్మిస్తాన్‌వారు ఈ చిత్రం నిర్మించారు. ఆంగ్లేయుల అధికారం దేశంలో ప్రాకమొదలిడిన కాలంలో దేశవిముక్తికోసం సాగిన విప్లవం ఈ చిత్రములో ఇతివృత్తం.



ముత్తయ్య ఎంత ప్రాధేయపడ్డా, మోహన్ తన చిన్న కొడుకని చెప్పడు మంగమ్మ: గొప్పఇంట్లో వుండి బాధపడటమే ఆమె అభిమతం
ప్రసాద్ ఆర్ట్ పిక్చర్సువారి "పెంపుడు కొడుకులో" శ్రీరామమూర్తి, పుష్పవల్లి, సావిత్రి.

"యాత్రిక్" సమీక్ష

న్యూ థియేటర్సువారి హిందీచిత్రం 'యాత్రిక్' మద్రాసు, కొన్ని చోట్ల ప్రదర్శించ బడుతోంది. తెలుగు కామెంటరీతో ఆంధ్రదేశంలోకూడా విడుదల చేయబడింది. బెంగాలీలో ప్రబోధ్ కుమార్ సన్యాల్ రచించిన "మహాప్రస్థానేర్ పథే" అనే గ్రంథం ఆధారంగా ఈ చిత్రం నిర్మించబడింది. కార్తిక్ ఛటర్జీ దర్శకుడు; పంకజమల్లిక్ సంగీత దర్శకుడు; సంభాషణలు ప్రబోధ్ సన్యాల్; ఛాయ: సుధేందురాయ్; వసంత చౌదరి, అభి భట్టాచార్య, అరుంధతీ ముఖర్జీ, మాస్టర్ ముఖర్జీ మున్నగువారు నటించారు.

న్యూ థియేటర్సువారు భారతీయ ఫిలిం పరిశ్రమకు తలమానికంలాంటి చిత్రాలనేకం తయారుచేశారు. ఈ సంప్రదాయం తప్పకుండా, ఈసారికూడా మరొక ఉత్తమ చిత్రం నిర్మించారు. "యాత్రిక్" చూసిన తరవాత ఇతర ప్రాంతాల చిత్రాలకీ, బెంగాలీ చిత్రాలకీ మధ్యగల అగాధం లాంటి తేడా స్పష్టంగా కనిపిస్తుంది. ముఖ్యంగా బొంబాయి చిత్రాలకు సంబంధించినంతవరకూ, లక్ష్యరహితమైన కథలు, సెక్సు అప్పీలు, అర్థంలేని టెక్నికల్ కుప్పిగంతులు, వృథావ్యయమే ప్రయోజనంగాగల సెట్టింగులు, అటు పాశ్చాత్యమూ ఇటు భారతీయమూ కాని సంకర సంస్కృతీ - ఇవే ప్రధాన లక్షణాలు. జాతీయ సంస్కృతిని గౌరవించే చిత్రాలు చూడాలంటే బెంగాలీ చిత్రాలే చూడాలి. ప్రజలకు సంస్కృతి లేదుగనక సంస్కృతి రహితమైన చిత్రాలే సొమ్ము చేసుకుంటాయని కొందరు నిర్మాతలు వాదిస్తారు. ఈ వాదన ఆ నిర్మాతల సంస్కృతి రాహిత్యాన్నే ప్రతిబింబిస్తుంది.


జీవిత పరమార్థం ఏమిటి? దేవుడున్నాడా లేడా? ఉంటే ఎలా లభ్యమౌతాడు? అనే ప్రశ్నలకు సమాధానాలు వెదికేందుకు జిజ్ఞాసువైన ఒక యువకుడు హిమాలయ పర్వతాలకు యాత్రకై బయల్దేరుతాడు. హరిద్వారం, హృషీకేశం, దేవప్రయాగ, మొదలైన క్షేత్రాలు గడిచి కేదార్ నాథ్ వెళ్ళి, అక్కడినుండి బదరీనాథ్ వరకూ వెడతాడు. ఈ మార్గంలో అనేకమంది సహయాత్రికులను కలుసుకుని, వారి సుఖదుఃఖాల్లో పాల్గొంటూ, వారి విభిన్న మనస్తత్వాలు పరిశీలిస్తాడు. బదరీనాథ్ చేరి దేవాలయ సోపానాలమీద పడిపోతాడు. అతని కొక సాధువు కనిపించి, "నిన్ను నువ్వు తెలుసుకో; ప్రేమించు; ఇదే జీవిత పరమార్థం" అని బోధిస్తాడు. ఆ తరవాత అతనికి రాణి అనే వితంతు యువతి కనిపిస్తుంది. ఇద్దరికీ అవ్యాజమూ, నిష్కల్మషమూ అయిన స్నేహం ఏర్పడుతుంది. వీరి స్నేహాన్ని సహయాత్రికులు నిరసిస్తారు. తిరుగు ప్రయాణంలో ఒక స్టేషనుకు వచ్చే

వరికి ఇద్దరూ ఎవరిదారి వారు విడిపోవలసి వస్తుంది. అక్కడితో యాత్ర అంతమౌతుంది.

ఇంతే కథ. ఇది కథ కాదు. పరతత్త్వం అన్వేషించటానికి బయల్దేరిన ఒక యాత్రికుని జీవిత శకలం. అతని ఆధ్యాత్మిక అనుభూతుల చరిత్ర. భిన్న భిన్న మనస్తత్వాలు కలిగి ఒకే లక్ష్యంకోరకు ప్రయాణించే అనేకమంది మానవుల "స్టడీ."

ఈకథను తెరకెక్కించటం ఎంత సాహసమో, దుస్సాధ్యమో వేరే చెప్పనక్కర్లేదు. స్క్రిన్‌ప్లే, ఫొటోగ్రఫీ, కళాదర్శకత్వం, సంగీతం, నటన అన్నీ అత్యుత్తమంగా ఉండటంవల్ల చిత్రం ఎన్నిసార్లయినా చూడాలనిపించే స్థాయిలో వున్నది. దీన్ని 'సెమీ డాక్యుమెంటరీ' చిత్రం అన్నా అనవచ్చు. న్యూథియేటర్సువారు హిమాలయ పర్వతాలకు వెళ్ళి లొకేషన్ షాట్లు అనేకం తీశారు. హృషీకేశం, లక్ష్మణ ఝూలా దృశ్యాలు, అలకనందా గంగా సంగమ దృశ్యాలు, హిమావృత పర్వతశిఖరాలు, అడుగడుగునా అపాయంతో, సాటిలేని ప్రకృతి సౌందర్యంతో, నిజంగా ఏ స్వర్గలోకానికో దారి తీస్తున్నట్టుంటే "మహాప్రస్థానపథం," ఇంకా ఒక లక్ష అద్భుత దృశ్యాలూ కనిపిస్తాయి. హిమాలయ శిఖరాల మధ్య అటు మానవుడి అల్పత్వమూ, ఇటు మానవత్వంలోని ఔన్నత్యం, ఈ రెంటినీ ఉద్ఘాటిస్తూ కార్తీక్ ఛటర్జీ చూపిన దర్శకత్వ ప్రతిభ నిజంగా ప్రశంసించదగింది. పంకజమల్లిక్ సంగీత రచన పర్వతాల గాంభీర్యానికి సరిపోయినట్టున్నది. "వేదాహమేతం పురుషం మహాంతం..." అనే ఉపనిషత్ శ్లోకం, తదితర గీతాలూ ఎన్నటికీ చెవుల్లో మార్మోగుతూనే వుంటాయి. బదరీనాథ్ మార్గంలో తగిలే చిన్న చిన్న ధర్మసత్రాల సెట్టులు బహుశా స్టూడియోలో నిర్మించబడినవైనప్పటికీ, అచ్చగా లొకేషన్‌లోనే తీసినంత సహజంగా వున్నాయి. ఉండుండి మనుష్యులమీదికి వచ్చే మబ్బులు, తెల్లటి నురుగుతో ప్రవహించే గంగానది, వీటిని షూట్ చెయ్యటంలోను, బదరీలో రాత్రి దృశ్యాలు, సిల్హౌటీ దృశ్యాల్లోనూ, వీటిని కథకు ఉపయోగించుకోవటంలోను ఫొటోగ్రాఫరుయొక్క, దర్శకునియొక్క ప్రతిభ వ్యక్తమవుతుంది.

"వంగీయ ప్రగతి చలచిత్ర నాట్య సంఘం"వారు ఈ చిత్రానికి 1952 సంవత్సరపు ప్రథమబహుమతి ఇచ్చారు. ఉత్తమ దర్శకుడుగా కార్తీక్ చటర్జీకి, ఉత్తమకళా దర్శకుడుగా సుధేందురాయ్‌కి బహుమతులిచ్చారు. ★



ఎ. వి. ఎమ్. వారి "వదినె" లో దృశ్యం. నాగేశ్వరరావు, కన్నాంబ.

వినోదావారి "దేవదాసు"లో వేశ్య చంద్రముఖి పాత్రకు లలితను బుక్ చేశారు. ఇక చంద్రముఖి ఇంటిసెట్టుమీద మాత్రమే పని జరగవలసి వున్నదని తెలుస్తోంది.

* * *

ప్రకాశ్ ప్రొడక్షన్స్‌వారి" "కన్నతల్లి" బహుశా ఏప్రిల్ 2వ తేదీన విడుదల కావచ్చునట.

అజంతావారి "వయ్యారిభామ" ఏప్రిల్ 9న విడుదల కావచ్చును.

ప్రసాద్ ఆర్ట్ ప్రొడక్షన్స్‌వారి చిత్రానికి ఇంతవరకూ వ్యవహరిస్తున్న "కన్నకొడుకు" అనే పేరు మార్చివేసి "సొంతకొడుకు" అని పెట్టారు.

ఈ చిత్రం ఏప్రిల్ నెలాఖరుకు పూర్తి కావాలనీ, పోటీలేని తరుణంలో విడుదల చెయ్యాలనీ నిర్మాతలు భావిస్తున్నారట.

* * *

★ భారతి చదువు ★

(34-వ పేజీ తరువాయి)

వాళ్ళం! యీ పిల్లులూ, నక్కలు ఏమిటే? నీ చదువు నీవూను—

భార : నీకేం తెలియదు పోవే! అది యింగ్లీషు !! మా మాష్టారు యింగ్లీషు అక్షరాలు వ్రాసి యిచ్చి వారం అయిందో లేదో, నాకు అప్పుడే కంఠతా వచ్చేశాయి. అందుకే యీ మాటలు వ్రాసి యిచ్చారు. సీతకు యింత వరకూ అక్షరాలే రాలేదు!

సుబ్బ : చూడు భారతి! ఆ యింగ్లీషు అట్లా అట్టే పెట్టి ఏదన్నా తెలుగులో ఒక పద్యం చదువమ్మా?

భార : ఇంతవరకు యింగ్లీషు మాటలు అయినా కంఠతా రాందే, మధ్యలో ఏంటే నీగోల? సి-ఏ-టి... పిల్లి

సుబ్బ : తర్వాత చదువుకుందువు గానిలేవే! ఒక పద్యమేదన్నా చదవ్వే.

భార : అబ్బ! పోవే! నీ గోల నీది...మరి 'వేమన శతకం'లోవి చదవనా?

సుబ్బ : ఏదో వకటి చదువు తల్లీ.

భార : ఎలుక తోలు తెచ్చి
యేడాది వుతికినా,
నలుపు నలుపే గాని
తెలుపు రాదు,
కొయ్యబొమ్మను తెచ్చి
కొట్టినా పలుకునా
విశ్వదాభిరామ
వినుర వేమా.

సుబ్బ : ఎలుకలూ, పిల్లులూ అయాయి; యిక తోళ్లు బొమ్మలు తెచ్చావా? ఏం పద్యాలే యివి?.. నీ చదువేదో నీవు చదువుకోఅమ్మ; నా కెందుకులే మధ్య!

భార: [పుస్తకాలు ప్రక్కకు నెట్టి] అమ్మా ఆకలి వేస్తుందే. అన్నం పెట్టవే.

వెంకా : (వంట గదిలోనుంచి వస్తూ) అయిందటే నీ చదువు? ఏదో పది నిమిషాలు గోణిగావో, లేదో, అప్పుడే తిండిరంధి పట్టిందా? ఇంకా వంట కాలేదు. నే పిలుస్తా. వెళ్ళి చదువుకో!

భార : అన్నీ చదివా నే... అమ్మా...ఆకలి వేస్తుందే...అన్నం పెట్టవే!

వెంకా : వంట కాందే ఏం పెట్టనే? వెళ్ళి చదువుకో, పో! [కసిరింది]

భార : [ఏడుపు ముఖం పెట్టి] ఆంధ్రభాషకు అక్షరాలు 56. అచ్చులు 16. హల్లులు 37. హ్రస్వాలు 3. అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ

రాము : ఏమిటే అక్కా అ ఆ లు చదువుతున్నావు?

భార : వ్యాకరణంరా!

రాము : దాంట్లో గూడ మళ్ళీ అ, ఆ లు వస్తాయా?

భార : నీ కెందుకు పోరా... హ్రస్వాలు 3 సున్నా; అరసున్నా; విసర్గ; [నిద్రతో తూలుతూంది. బెడ్ లాంపుకు వెంట్రుకలు అంటుకొని కమురువాసన వేస్తుంది.]

సుబ్బ : ఏమిటే? కమురువాసన వస్తుంది!...ఒసే భారతీ-మరీ వంగి చదవకే - వెంట్రుకలు కాల్తున్నట్లున్నాయి. కొంచెం వెనక్కి జరిగి తగలబడవే!

భార : [విసురుగా లేచి దీపం టేబిలుమీద పెట్టి తను వచ్చి చాపమీద పడి నిద్రపోతుంది.]

[తెర] ★

★ అల్లరి చెల్లాయి ★

(33 వ పేజీ తరువాయి)

"నాకు తెలుసులే!" అంది చెల్లి బింకంగా.

"పిట్ట. కొంచెం - కూత ఘనం - గయ్యాళిగంప" అంది నవ్వుతూ అమ్మ.

"నేనేం కాదు-నువ్వే గయ్యాళి గంపవి!" అని నాన్న వంక చూచింది. తనన్న మాటకు నాన్న సంతోషిస్తాడుగదా అని! కాని నాన్న తనవంక తీక్షణంగా చూచేప్పటికి కొద్దిగా భయపడింది. చివరికి నాన్న కూడా అమ్మ పక్షమే అనుకుంది గాబోలును - వెంటనే మళ్ళీ ఆలాపన ప్రారంభించేసింది. నాన్నకేం చేయాలో తోచటంలేదు! విసుగెత్తిపోతోంది.

"నిన్ను కాదు లేవే ఇందూ!" అన్నారు చెల్లాయిని ఎత్తుకొని లేచి నిల్చుంటూ.

ఆసమయంలో వృత్తిసే చూస్తూ కూర్చున్న నాకు, చెల్లాయిమీద చెడ్డకోపం వచ్చేసింది. పాపం! నాన్నగారు పగలంతా ఆఫీసులో పనిచేసి ఇంటికొస్తే, విశ్రాంతి తీసుకోడానికి వీలు లేకుండా చెల్లెలు

"అబ్బబ్బా! మాఆవిడతో పడలేక చస్తున్నానండీ."

"ఏం చేస్తుందేమిటండీ ఆవిడ?"

"అస్తమానం 'డబ్బు డబ్బు'ని వేధించుకు తింటుందండీ"

"అలాగా! ఆవిడ ఆ డబ్బంతా యేం జేస్తున్నట్లు?"

"అదేం చేస్తుందో నండీ; నాకెప్పుడూ చెప్పనూ లేదు, నేనెప్పుడూ దానికి ఇవ్వనూ లేదు"

—గోపీశ్రీ

* * *

డాక్టరు: "ఏం నాయనా! నీకు నొప్పి ఎక్కడ వస్తోంది?"

కుర్రవాడు: బళ్ళో నండి

—శ్రీనారాయణ ప్రసాద్,
మిర్యాలగూడెం.

ఇట్లా గొడవ చేస్తుందేమిటా అనుకున్నా. పోనీ ఏదో ఒకటి, రెండు రోజులా అంటే-రోజూ ఇదేవరస!

"పడుకోబెడతా నుండండీ.... దాఅమ్మ, రా!" అంటూ మా అమ్మ చేతులు జాపింది మళ్ళీ.

"ఫో; నేను నీదగ్గరికి రాను" అంది మళ్ళీ చెల్లి.

"నేనే నిద్రపుచ్చుతా లేవే! రా అమ్మ రా!...తప్పతుందా రోజూ నాకు నీ కొలువు!" అంటూ చెల్లాయిని ఎత్తుకు లోపలికి తీసుకుపోయారు నాన్న.

ఈ భాగవతం రోజూ సాగిపోతోంది. పాపం ఏలాగో అతి కష్టం మీద, ఓపికతో నిద్రపుచ్చివస్తారు నాన్న. ఎన్నిసార్లని ఈరకంగా చెల్లెల్ని బుజ్జగించడం?

రానురాను, గారాబాలకూచిలా తయారవుతోంది. కాకపోయినా అమ్మా నాన్నా మరీను! ఎందుకంత చనువీడం దానికి? నెత్తినెక్కక ఊర్కుంటుందా? వారు చేతులారా చేసుకున్నారో, అనుభవిస్తున్నారు. నాకు మాత్రం మహా చిరాకుగా వుంది.

మొన్నటికి మొన్న - నేను లెక్కలు చేసుకుంటూంటే చెల్లెలు అల్లరి చేసింది. కోప్పడితే ఏడుపు-అమ్మ వచ్చి నన్ను కసరడం! అట్లా చేస్తే దానికిభయభక్తులుంటాయా?

అమ్మ మెల్లిగా కుర్చీలో కూలబడింది. పాపం! అమ్మ గూడా అలసి పోయినట్లుంది. నా చిన్నతనంలో నేనిట్లా చేసుండను.... ఏమో, చేశానేమో...! తెలీదు.

చిన్నచప్పుడు గూడా లేకుండా నిశ్శబ్దంగా ఉందిగది ప్రక్క-అంతా! "అమ్మయ్య! యిప్పటికైనా శాస్త సందడి తగ్గింది. మహాతల్లి నిద్దరోయుంటుంది" అన్నది అమ్మ, నిట్టూరుస్తూ. నాకూ మనస్సు తేటపడుతోంది.

చిన్నచప్పుడయింది ప్రక్కగదిలోంచి. సంతోషంతో ప్రక్కకి తిరిగిన అమ్మా, నేను యిద్దరమూ ఆశ్చర్యపోయాం! అడుగుల్లో అడుగులేసుకుంటూ చెల్లి నవ్వు లొలికిస్తూ ఆడుకుంటూ వచ్చింది మేమున్న గదిలోకి.

మమ్మల్ని చూసి "అమ్మా - నాన్న నిద్దరోయారే" అంది.

ఆ మాటలు వినటానికి ఎంత చక్కగా ఉన్నా, నవ్వాలో ఏడవాలో తేల్చుకోలేకపోయింది అమ్మ. చిన్నగా వికృతపు నవ్వు నవ్వింది అమ్మ - అంతకంటే ఏమీ చేయలేక! నా నవ్వు జతచేశా! ★

★ బ్రతుకుల పతనం ★

(11-వ పేజీ తరువాయి)

"గౌరీ! అమ్మమ్మని, నిన్ను బొంబాయి తీసుకు వెళ్ళాలనివుంది. అక్కడ నాతో వుందురు కాని మీ రిలా ముష్టిఎత్తుకు బ్రతకడం నా కిష్టం లేదు." అన్నాడు శైనులు కాఫీ కప్పు ఖాళీచేసి.

శైనులు మాట వినగానే గౌరికి ఆనందంతో ఒళ్ళు పులకరించింది. అటువంటి ఆదరణకు కృతజ్ఞతా సూచకంగా ఏమనాలో గౌరికి అర్థంకాలేదు.

"అంతకన్నానా? నీ మేలు మరిచిపోలేం శైనులూ." అంది ఆనందాశ్రువులు రాలుస్తూ.

"అయితే అమ్మమ్మతో కూడ చెప్పనా ఉద్దేశ్యం. రేపే బయలుదేరి బొంబాయి వెడదాము." అన్నాడు శైనులు.

"నీ పెళ్ళి..." అంది గౌరి నసుగుతో.

"పెళ్ళి సంగతి మానుకున్నాను గౌరీ!" అన్నాడు శైనులు. గౌరికి ఆశ్చర్యంవేసింది.

"మానుకోడం ఎందుకు?"

"యింకా యీ సంసార తాపత్రయం ఎందుకు?"

శైనులు ఎదురు ప్రశ్నకు గౌరి దగ్గర సమాధానం దొరక లేదు. కాని శైనులు ఎప్పుడో ఒకప్పుడు ఎల్లాగా తిరిగి పెండ్లి చేసుకుంటాడు అని సమాధానపరుచుకుంది. శైనులు ఉద్దేశ్యం తల్లికి తెలిపింది.

గవరమ్మగారి ముఖం కోడం తయింది. శైనులుకు తమ మీద అంత అభిమానం ఉందనుకోలేదు. పెద్దవాళ్లు అవుతున్న కొలదీ అందరికీ అభిమానాలు, బాంధవ్య ప్రేమలు క్షీణించడమే ఆవిడ తన జీవితంలో ఎక్కువగా చూచిన అనుభవం. గబగబా అంగలువేసుకుంటూ శైనులు దగ్గరకు వచ్చి చేతులు పట్టుకుని, "శైనులు! నువ్వెంత మంచి వాడవా నాయనా! నా బ్రతుకు యిలా అధ్వాన్నమవబట్టి మీకందరికీ కష్టంకలిగిస్తున్నాను. పదిమందికి పెట్టడమే ఎరుగుదును కాని, ఒకళ్ళని అడగడం యిలా నా జీవితంలో జరుగుతుందనుకోలేదు. నా బ్రతుకు యీ ఆఖరిరోజుల్లో ఎల్లావెళ్ళినా ఫరవాలేదు కాని, గౌరిని చూస్తుంటే గుండె బ్రద్దలవుతుంది. నాయనా" అంటూ చత్వారం పువ్వులు పూసిన కంట్లోంచి వేడికన్నీళ్ళు కారుస్తూ ఏడ్చింది గవరమ్మగారు.

తల్లిబాధ గౌరికి తగిలి ఆమెకూడ కన్నీరు పెట్టుకుంది. అమ్మమ్మ, తల్లి ఏడుస్తూంటే వేణు దిగాలుపడి పాలిపోయిన ముఖంతో నుంచున్నాడు. శైనులు వేణుని చేరదీసి ఒళ్ళో కూర్చోబెట్టుకున్నాడు.

"ఇంక మీకేమీ ఫరవాలేదు అమ్మమ్మా" అన్నాడు గట్టిగా శైనులు. గవరమ్మగారికి బాగా ఆ మాట వినిపించి ఆనందం పట్టలేక వెర్రినవ్వు నవ్వుతూ అతని చేతులు విడిచి ఒళ్ళు నిమిరింది.

పల్లమ్మగారి మనుమడు శైనులు వచ్చాడని గవరమ్మగారిని, గౌరిని, బొంబాయి తీసుకువెడతాడని ఆ వూరంతా వ్యాపించిపోయింది. పోనీలే! ఆఖరిరోజుల్లో ఆ ముసలమ్మ సుఖపడుతుందనుకున్నారు కొందరు.

గౌరి కాంతమ్మగారికి చెప్పింది, శైనులు వాళ్లని బొంబాయి తీసుకువెడుతున్నట్లు. కాంతమ్మగారికి అసూయతో కళ్ళు పచ్చబడ్డాయి. ఆవిడకు వలభై సంవత్సరాలు వచ్చినా ఆ చుట్టుప్రక్కల గ్రామాలు దాటి బయటికి వెళ్ళిన పాపాన పోలేదు. బొంబాయివంటి మహానగరానికి గౌరి వెడుతూంది అనేటప్పటికి తన స్వంత సంపద ఏదో దోచుకుపోతున్నట్లనిపించింది కాంతమ్మగారికి.

గవరమ్మగారి ఆస్తిలో చాలాభాగం కాంతమ్మ తన వశం చేసుకుంది. గవరమ్మగారింట్లో చిన్నప్పటినుంచి మగ ఆసరా లేని లోపంచూసి, తన భర్తను పురికొల్పి, ఆవిడ ఇంట్లో అన్ని పనులకు అజమాయిషీ చేయించేది. గౌరి పెళ్ళిలోను, కోడలి దావా విషయాలలోను, గవరమ్మగారి అల్లుడి ద్వారా పేకాటలోను, ఆవిడకొడుకు చదువులకు మనియార్డర్లు పంపడంలోను, కాంతమ్మగారి భర్త ఎప్పటికప్పుడు వీలైనంత సొమ్ము చేజిక్కించుకున్నాడు. కాంతమ్మగారు, ఆవిడ భర్త చెప్పే తియ్యటి కబుర్లన్నీ గవరమ్మగారు నమ్మేది. అలా చేజిక్కిన డబ్బుతోనే కాంతమ్మగారు, గవరమ్మగారిల్లు కొన్నదంటే అతిశయోక్తి కాదు.

తన తెలివితేటలు ఉపయోగించి గౌరి బొంబాయి ప్రయాణానికి విఘాతం కలిగించాలని నిశ్చయించుకుంది, కాంతమ్మగారు. ముసలిభర్తను మూల కూర్చోబెట్టి, సవితి కొడుకుతో సరసలాడడం నేర్చిన కాంతమ్మగారికి యిట్టే ఒక ఆలోచన తట్టింది.

శైనులు మర్నాటి బొంబాయి ప్రయాణానికి సన్నాహాలుచేస్తే, సాయంత్రము యథాప్రకారము చెరువుగట్టుకు షికారు వెళ్ళాడు. మీసాలనున్నా నాయుడు "ఏరోయి శైనులు! గౌరిని బొంబాయి తీసుకు వెడుతున్నావుట కదూ! అంటూ వెటకారంగా నవ్వాడు. ఆడంగి నారాయణ "గౌరి చాలా అందమైన మనిషి లే. ఆవిడ మొగుడు లేచిపోయినందుకు చిక్కిసగమై బాధపడుతోంది. నీతో బొంబాయిలో ఉంటే మునుపటి అందం మళ్లీ వస్తుందిలే" అంటూ హేళనచేశాడు.

చెరువుగట్టునీళ్ళకు కొత్త కొత్త అమ్మలక్కలు వచ్చారు.

"పల్లమ్మగారి మనుమడువచ్చాడే. గవరమ్మగారిని గౌరిని బొంబాయి తీసుకువెడుతున్నాడట."

"అల్లాగు టే, ఎంత అదృష్టం!"

"శైనులుకు పెళ్లాం పోయిందిట. పెళ్లాంపోయిన శైనులుకు, మొగుడు లేని గౌరికి సరిపోయిందిలే."

"అదేమిటే అలా అంటున్నావు. శైను

లుకు వీళ్లంటే అభిమానం ఎక్కువటగా. బంధువులు కష్టపడుతున్నారని తీసుకు వెడుతూండవచ్చు."

"అది కాదే. కాంతమ్మ చెప్పిందిలే. రెండురోజులైనా వచ్చాడో లేదో ఆ శైనులు, గౌరితో వెకవెకలు, పకపకలు!" అంటూ ముసిముసి నవ్వులు నవ్వుతూ అమ్మలక్కలు మాటలు చెవుల్లో గింగురు మంటున్నాయి. అతని గుండెల్లో అగ్నిగోళాలు పగిలినంత బాధపడ్డాడు.

రాత్రి భోంచేసి, వ్యాకుల మనసుతో భీమన్నతాత దగ్గరకు వెళ్ళాడు శైనులు సలహాకోసం. భీమన్నతాత అరుగుమీద వేసిన మంచంపై పడుకుని రామనామం జపించుకొంటున్నాడు.

"భీమన్న తాతా" అని పల్కరించాడు శైనులు.

"రావోయి, శైనులు. ఒక పట్టు ముక్కు పొడుం కావాలా?" అన్నాడు తాత హాస్యంగా.

"వద్దు. మీదగ్గరకు ఒక సలహాకోసం వచ్చాను." అన్నాడు శైనులు దిగాలు మొగంతో.

తాత ముఖం గంభీరమయింది "నాకంతా తెలుసు శైనులు" అన్నాడు.

"ఏంచెయ్యను తాతా యీ పరిస్థితుల్లో"

"సత్ప్రవర్తనులపై అపవాదులు మోపి సంతోషించడం సంఘం పరదా. మన బ్రతుకులపై తీర్పు చెప్పేది సంఘంకాదు. మన జీవితంలోని మంచిచెడ్డలు పరీక్షించే పరమాత్మ ఒకడున్నాడు. మానవ జీవిత సాఫల్యం పరమాత్మ సాన్నిధ్యం"అన్నాడు భీమన్న తాత ప్రశాంతవదనంతో.

శైనులుకు ఏదో కొత్తశక్తి ఉద్భవించినట్లయింది ఆమాటలు వింటూంటే.

"నా కూతురు లేచిపోయింది. రంకు ముండ తండ్రికి యీ దొంగజపం ఏమిటి అంటుంది సంఘం నా రామజపం చూసి... దానికి నేనేమన్నా?" అన్నాడు తాత విచారంగా.

శైనులు ఆశ్చర్యపోయాడు, తాత కూతురు దుర్గ లేచిపోయిందనేటప్పటికి.

"ఒకరి లోపాలు సన్నిహితులమీద మోపి, వారి జీవితాలు నాశనం చేయ యెంచడం సంఘం పరిపాటి. కాని ఎవరి పూర్వజన్మకర్మప్రకారం వారి జీవితం నడుస్తుంది. దానికి మనమేం చేయలేము. గుండెధైర్యంతో మనకు మంచిదిగా తోచినపని మనం చేయడం ఉత్తమం" అంటూ భీమన్న తాత తాను చెప్పవలసినది ఆఖరైనట్లుగా ముగించాడు.

"అవును తాతా అపవాదులు ఎదుర్కోడానికి గుండెధైర్యం అవసరం. సత్యం ఎప్పటికైనా బయటపడుతుంది."అన్నాడు శైనులు. అదే నిశ్చయించాడు.

మర్నాడు ప్రొద్దున్న జట్కా బండి పేకేటి వారింటిముందు ఆగింది. గవరమ్మగారు,గౌరి, వేణు బండి ఎక్కారు కాంతమ్మగారివద్ద సెలవుతీసుకుని. శైనులు ఎక్కగానే బండి టకటక నడిచింది. ఇరుగు పొరుగు అమ్మలక్కలు ఇళ్లలోంచి తొంగి చూశారు వాళ్ళు వెడుతూంటే. బండి కదలిపోయాక కాంతమ్మగారు కళ్ళుచిల్లులు పడేటట్లు ఏడ్చింది.

బండి బజారులో ఆగింది. తాను పెళ్ళి మానుకున్నానని, సంబంధాలు చూడడము మానేయమని, గవరమ్మగారి కుటుంబాన్ని పరస్పర సహాయంకోసం బొంబాయి తీసుకు వెడుతున్నానని, వెంకన్నగారికి వ్రాసిన ఉత్తరంబజారుదగ్గర పోస్టులో వేశాడు శైనులు.

బస్సు కదిలింది. గౌరి ఆనందంతో కలకల లాడింది. వేణు బస్సు వేగంలో వచ్చే పిల్లగాలి అనుభవిస్తూ ఉషారుగా యీల వేశాడు. గవరమ్మగారు తృప్తి నవ్వులు నవ్వింది.

చుట్టూ ప్రకృతి పరిసరాలు బస్సు వేగంలో వెనక్కు పరుగెత్తుతున్నాయి. ఆ గ్రామం ప్రకృతిలో నవ్యనూతన సౌదర్యం కనిపించింది శైనులుకు. కాని పదిహేను సంవత్సరాల క్రిందటికి నేటికి ఆ గ్రామంలోని మానవ నైజం మాత్రం అధోగతికి పోతున్నట్టు స్ఫురించింది శైనులుకు.

★

★ శరద్రాత్రులలో యదార్థదృశ్యాలు ★

(12-వ పేజీ తరువాయి)

"అక్కాయ్ పౌడర్ డబ్బా తెమ్మం" దన్నాడు. మా బావమరది.

'దిస్ ఈజ్ బేస్ ఇన్ గ్రాటిట్యూడ్'...అన్న గిరీశంగారి పల్కులు గుర్తుకొచ్చాయ్!

కాపరంపెట్టేశాను.

మా ఆవిడ పేరు నాకు నచ్చలేదు. ఓ అనుకోడానికయితేనేం, నలుగురితో చెప్పుకోడానికయితేనేం......పిలవడానికయితేనేం...'కాంతం' అనే పేరు చూడండి. ఎంతమోజుగా వుందో! అలా గుండాలి.

నా 'మోషన్ మువ్ చేశాను'—

"అదేమిటండీ 'కాంతం' - 'గీతం' నూ. చక్కగా మావాళ్ళు పెట్టిన పేరుండీగా" అంది.

ప్రతీదానికి గొడవతెచ్చుకోవడం నాకిష్టంలేదు. ఏమయితేనేం! నా తీర్మానం వీగిపోయింది.

* * *

ఇరవైరోజా తారీఖురావడంతోనే జీతం డబ్బులు హుళక్కవుతున్నాయ్! ఇంటికి రాక!

ఓ రెండు నెలలు పంపారు కొత్తకాపురమని.....తర్వాత (వాళ్ళకి మాత్రం ఎక్కడినుంచి వస్తాయ్?)...మానేశారు.

బియ్యం, కాఫీపౌడరు, పంచదారా - ల బాధలు నానాటికి అధికమవసాగాయ్! మరి 'యదార్థదృశ్యాల్లో' రావుగారు ఇవేమీ రాయలేదే? బహుశా 'ప్రీవార్' డేస్ (కోరియన్‌వార్) అని సముదాయించుకొన్నా! ఆయన గదిలో ఎల్లప్పుడూ! చంద్రుడు హాజరు!! మాగదిలో చంద్రకిరణాలమాట దేముడెరుగు; సూర్యకిరణాలు కూడా రావాయె? దీనికితోడు దోమల బాధ.

పోనీ ఆయనన్న మల్లెపూలేనా కొనుక్కొని' వాసనలు చూసి మురిసిపోదామా అంటే......మా ఊళ్ళో మల్లెపువ్వులే లేవు! విద్వాన్‌గార్నడిగితే..."ఇప్పుడేం మల్లెపూలోయ్! ఎండాకాలంలో కాని..." అన్నారు.

* * *

ఐనా ప్రతీదానికీ 'రావు' గారి మీదపడి

★ శరద్రాత్రులలో యథార్థదృశ్యాలు ★

విడవడం నాకేం నచ్చినిపించలేదు. ఆయన 'అనుభవించాను మిత్రమా' అని 'యథార్థ దృశ్యాలు' రాశారు. ఆయన చెప్పినవి 'బ్రాడ్ అవుట్‌లుక్' తో తీసుకోవాలి కాని - 'మల్లెపూలు' లేవు! 'శరద్రాత్రుల్లో' మబ్బులేసి కొరువల్లని మేఘాలు కదలుతున్నాయ్ - నింగిలో... అంటూ 'సిలీ'గా 'కంప్లెయిన్' చేయడం నాకేంనచ్చలేదు.

నాలుగయిదుసెల్లు గడిచాయ్!

ఓ నాడు మా మామగారొచ్చి, మా 'శ్రీమతి'ని తీసుకెళ్ళారు. శ్రీమతి దూలాలు!!

*   *   *

మళ్ళీ ఒంటరి జీవితం! ఎక్కడికీ నా తప్పు చదివానా అని మళ్ళీ చదివాను. 'కాంతం కథలు'......అచ్చంగా అవన్నీ నిజమనిపించింది. అయిందేదో అయింది; ఇకమీదటేనా ఆయనచూపిన మార్గాల్లోనా 'దాంపత్య' జీవితాన్ని దిద్దుకోదలిచాను. కొడుకుపుట్టితే 'రాధబాబ'ని ; కూతురు పుట్టితే 'రక్కుతల్లి' అని పేరు పెడదామని దృఢంగా నిశ్చయించుకున్నాను కూడా.

*   *   *

యథార్థదృశ్యాల్లో ఒక దృశ్యంలో రావుగారు చాలాలైన కాంతాన్ని వరిస్తారు. ఆవిడ పుట్టింటిలో ఉండగా వెళ్తారాయన అక్కడికి. అక్కడామెకు 'మహారాణీ' గారిలాగ పరిచర్యలు సాగుతూంటై! కాలుతీసి, కాలుకదపనీరు వాళ్ళు వాళ్ళు. 'ఏందర్జా' అనుకుంటునాయన. 'వెళ్ళివస్తా' నని - రావుగారామెతో చెప్తే 'వద్దని' సూచించే - బరువైన లోతులుగల కళ్ళల తటాకంలాగున్న - ఆమె 'నయనా' లనుండి రెండు నీటి బిందువులు రాల్తాయ్!

నాగుండె గడ్డగట్టుకు పోయింది - ఆ ఘట్టం చదువుతూంటే.

*   *   *

నేను బయల్దేరాను - మా 'శ్రీమతి' ని చూడ్డానికి. రావుగారు దూరాలోచన లేకుండా రెండురోజులే సెలవుపెట్టి, వెళ్ళిపోయేటప్పుడు చాలా విచారించారు. నేనందుకు - పదిరోజులు సెలవుపెట్టా.

*   *   *

గుమ్మంలో దిగగానే మా అత్తగారు స్వాగతమిచ్చింది......"సమయానికే వచ్చావు నాయనా. దానికి రెండు రోజుల నుంచి దగ్గూ, రొంపా! కొత్త ఉష్ణంకూడా తగుల్తోంది. ఆయనకేదో 'ఇన్‌స్పెక్షన్'ట- 24 గంటలూ ఆఫీసే - కుర్రవెధవ వీడికేం తెలుస్తుంది" కొత్తదాన్ని ఆస్పత్రిలో చేర్పిద్దూ...?" అన్నాదావిడ—

నా కాళ్ళు చల్లబడ్డాయ్! డామిట్! కథ అడ్డంగా దిరిగింది, ఐనా ఏంచేయను? తీరావచ్చానా మరి? ఎల్లాగయితేనేం నానా అవస్థలూ పడి ఆస్పత్రిలో చేర్పించాను.

రెండుపూట్లా కారియర్ నాసుకెళ్ళి ...భోజనం అంది చాల్సివచ్చింది.

'సెలవల్లేవని' మూడు రోజుల్లో తిరుగు ముఖంపట్టాను.

రావుగారు తిరిగి ఆయన ఊరెళ్తుంటే... ఆయనకి వెన్నెలలోని మేఘాలు...బృందావనంలో గోపికల్లాగ కనుపించాయట. నేనూ చూశాను! దట్టంగా మబ్బువేసిఉంది. మధ్యగా కదుల్తున్న ఓ పెద్ద మేఘం, రామలక్ష్మణులమీదకి వెళ్తున్న తాటకిలా గనుపించింది.

మళ్ళీ విద్వాన్‌గారొస్తే మాట్లాడితే వొట్టు!! * ★

(5-వ పేజీ తరువాయి)

★ కాలక్షేపం ★

లేదు. అతురుకు బొట్టిగద్దకూడా ఆకాశంలో ఎగురుటలేదు. మధ్యాహ్నం దాటింది. అపరాహ్ణమైంది. మూడుగంటలయ్యేసరికి మూర్ఛవచ్చినట్టుగా భజనచేస్తున్న దాసుగారువెనుక ప్రక్కకువెళ్ళకిలాపడిపోయినారు. పడిపోయేటప్పుడు మాత్రము "హా! కృష్ణా!" అన్నారు. అంతే—ప్రక్కనున్న జనం చూస్తూ ఊరుకోలేక, ఆయన ముఖంమీద చన్నీళ్ళుజల్లి శిశిరోపచారాలు చేశారు. నిర్జలై కొదశిగా ఉపోషవాసం చేయుచున్న దాసుగారికి త్రాగడానికి వేడివేడి పాలు యిచ్చారు. అప్పుడు ఆయన తిరిగి కళ్ళుతెరచి, తన్మయుడై "గోపాలా! యిదె నీపాలా!" అనే కీర్తన ప్రారంభించారు. వెంటనే అక్కడవున్న జనం అంతా "శ్రీమద్రమారమణ గోవిందో హరి! దాస్‌గారికీ జై" అన్నారు.

అప్పుడు దాస్‌గారు యిలా అన్నారు. భగవాన్ కృష్ణపరమాత్మని అనుజ్ఞఅయింది గాని, మీ అనుజ్ఞకాలేదు.

"ఎందుకీ మోహము నాపై? మీకెందుకీ మోహము?" అనే కీర్తన ఒకటి అప్పటికప్పుడు ఆశువుగా చెప్పారు. "ఇంత మంది యీ భూలోక జనులు నిన్ను చేరి నన్ను కోరి భజనచేయుచున్నారు. ఎక్కడ నా భక్తులున్నారో అక్కడికే నేను వస్తాను అన్నాడు ఆపరమాత్ముడు.

"వాసిగ ధరలోనే
వసియించు గోపాల
దాసూడు ఇంపూగ"

అని శ్రీకృష్ణపరమాత్ముడే తిరిగి ..యిచ్చారని వివరి... ఒక చక్కని కీర్తనైరీతిగా పాడి భజనచేశారు. ఆ మాటకు గ్రామస్థులందరూ పరమానందభరితులైనారు. మన దాసుగారు మనకు దక్కినారని సంతోషించినారు. ఆరోజునుంచీ ఆయనకు గోపాలదాసు గారు అనే పేరు స్థిరమై పోయింది. భక్తితో ఆయనకు ఆనాడు అర్పించిన కానుకలన్నీ విలువకట్టితే, వందలుదాటి వేల కిమ్మతుగూడా అయిందన్నారు. అవన్నీ ఆయన యిల్లాలు భక్తి శ్రద్ధలతో భద్రంచేసింది. అటుతర్వాత ఆయన వేరేపెంకుటియిల్లు కట్టుకొని పిల్లకు మంచి సంబంధంచూచి వివాహం చేసి సుఖంగా ఉంటున్నారు.

ఆయనకు సాక్షాత్తుగా భగవంతుడేపుష్పవిమానం పంపించి ఏ విధమైన ఆయాసం లేకుండా ఆయనను, "అలవైకుంఠపురంబు" నకు అవలీలగా తీసికొని వెళ్తాడని విన్నప్పుడు కూడా ప్రజలందరూ ఆయనకేదో పెద్ద ఆపత్తు వస్తున్నదన్నట్లుగా భావించారు. ఆయన భార్యకూడా అదేరీతిగా భావించిందని పైకి కన్పించిన కంటి నెమ్మను బట్టి నమ్మవలసివచ్చింది. అటువంటి సందర్భంలో తలమీద తాటిపండుపడినా, గగన వీధిని గరుడ విమానంవచ్చినా, యీ మానవలోకానికి రెండూ పెద్ద గండము లే అన్నట్టుగా కన్పిస్తాయి. అందుకనే దైవం కూడా తరచు తలక్రిందులుగా కన్పిస్తాడు. దయామయుడైన దైవం దయ్యంలాగున కన్పిస్తాడు. దైవం క్రూరుడు కాడని గ్రహిస్తే, దైవోపహతుడనే వాడు లేడు." ★

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty St., Madras.